ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

ANDHRA PRADESH

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

**బుధవారము, ఆగష్టు 19, 2009**

**13 వ శా. స. II స. వాల్యూం -- III నంబరు -- 6**

**శక సంవత్సరము – 1931, శ్రావణం – 28**

**WEDNESDAY, THE 19th AUGUST, 2009**

13 L.A. II S. VOL-- III No. - 6

*28 - Sravan, 1931 - S.E.*

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – **500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ప్రత్యేక కార్యదర్శి | ః | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి టి. సుశీల |

------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

( పదమూడవ శాసనసభ : )
(రెండవ సమావేశము : పద్దెనిమిదవరోజు)

**బుధవారము, ఆగష్టు 19, 2009**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

విషయ సూచిక

1. సభా కార్యక్రమము

(వాయిదా తీర్మానముల గురించి)

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

**3.** స్వల్ప వ్యవధి ప్రశ్నలు

**4.** జీరో అవర్

**5.** ప్రత్యేక ప్రస్తావన

**6.** అర్జీల సమర్పణ

**7.** 2009 – 2010 సం.పు ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెట్ )

గ్రాంట్ల కొరకు అభ్యర్థన రోజు ఓటింగ్)

అభ్యర్థన నెం. XII (12) – పాఠశాల విద్య

అభ్యర్థన నెం. XIII (13) – ఉన్నల విద్య

అభ్యర్థన నెం. XIIV (14) – సాంకేతిక విద్య

అభ్యర్థన నెం. XV (15) – క్రీడలు, యువజన సేవలు

అభ్యర్థన నెం. XVI (16) – వైద్య, ఆరోగ్యం

**8.** రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితితో పాటు విద్యుచ్ఛక్తి సరఫరా గురించి

(కొనసాగింపు)

....

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER : First, let me read out the Adjournment Motions.

1) An Adjournment Motion given notice of by Sri D Narendra Kumar Garu and others regarding "Abnormal increase in the price of Red Gram and the need to unearth illegal hoardings."
2) An Adjournment Motion given notice of by Sri B Satyananda Rao Garu and others regarding "Payment compensation to the farmers who lost their lives due to short circuit."
3) An adjournment Motion given notice of by Sri E Rajender Garu and others regarding "Inordinate delay in payment of money to the farmers for the paddy procured by the Civil Supplies Department."
4) An Adjournment Motion given notice of by Sri G Kishan Reddy Garu regarding "Need to root out corruption in the State."

**All the above notices have been disallowed.**

శ్రీ ఈటెల రాజేందర్ (హుజూరాబాద్)ః స్పీకర్ సార్, కరీంనగర్ జిల్లాలో వడ్లు కొనుగోలు చేసి ఇప్పటి వరకు రైతులకు డబ్బులు ఇవ్వలేదు.

MR. SPEAKER : Let us first take up the Question Hour. మీరు ఇచ్చిన వాయిదా తీర్మానాలన్నీ కూడా ఏదో ఒక రూపంలో ఆన్సర్ అయినవే . లేకుంటే చర్చ జరుగుతున్నవే . I don't think we have to take them up again. మీరు వాయిదా తీర్మానాలలో ప్రస్తావించిన అంశాలపై ఇప్పటికే చర్చ జరిగింది. మరి కొన్నింటిపై చర్చ జరుగుతోంది. అదే అంశాలపై మీరు మళ్లీ వాయిదా తీర్మానాలు ఇవ్వడమేమిటి? Please, get into the Question Hour.

(ఈ దశలో .. అక్రమ నిల్వదారులపై చర్యలు తీసుకోవాలి, అక్రమ నిల్వదారుల వెనుక మంత్రులు, నల్లబజారులో కంది నిల్వలు, నిద్రపోతున్న నిఘా – పేరుకున్న కందిపప్పు ... అని రాసివున్న ప్లకార్డులను సభలో ప్రదర్శిస్తూ తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేశారు. )

మిస్టర్ స్పీకర్ ః షార్ట్ డిస్కషన్ ఒకటి పూర్తయింది. దగ్గర దగ్గర రెండు, మూడు రోజులు దానిపై చర్చ జరిగింది. Again, you want to get into the same subject. Adjournment Motions should not be taken up like this. Please, go through the Rules. It is not proper to waste the time of the House. Please, resume your seats. It is not proper. Let us get into the Question Hour.

(అక్రమ నిల్వలను వెలికి తీయాలి, ప్రక్క రాష్ట్రాలకు కందిపప్పు అమ్మిన దొంగలను అరెస్ట్ చేయాలి .. అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు నినదించారు. )

MR. SPEAKER : Question No. 151... Minister for Minor Irrigation. (టిడిపి మరియు టిఆర్‌యస్ సభ్యులనుద్దేశించి)దయచేసి అర్థం చేసుకోవాలి. మనం ఇప్పటికే షార్ట్ డిస్కషన్ పెట్టాం, that discussion is also over. అవన్నీ అయిపోయిన తర్వాత మళ్లీ అదే సబ్జెక్ట్ తీసుకుంటే It is not proper in Parliamentary practice. Please, do not waste the valuable time of the House.
ఉ.8.40

శ్రీ డి. నరేంద్ర కుమార్(పొన్నూరు)ః అక్రమ నిల్వలున్నాయి. పెద్దల ప్రోత్సాహంతో జరుగుతున్నాయి.

శ్రీ ఎమ్. నర్సింహులు(తుంగతుర్తి)ః భూములు అమ్ముకున్నారు, చివరకు పప్పులు కూడా అమ్ముకున్నారు.

శ్రీ ఇ. రాజేందర్ః మా తరపు నుండి కోపరేషన్ ఉంటుంది. రైతులకు చెల్లించవలసిన వడ్ల డబ్బులు సర్.

మిస్టర్ స్పీకర్ః రాజేందర్‌గారూ,మీరు వేసిన ప్రశ్న అండీ. ప్లీజ్ టేక్ యువర్ సీట్. Let us go intoQuestion Hour.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## చిన్న తరహా సాగునీటి వ్యవస్థను పటిష్ఠ పరచుట

**ప్రశ్న నెం .151 (161)**

సర్వశ్రీ ఇ. రాజేందర్(ధర్మపురి), కె.ఈశ్వర్, ఇ.రవీందర్ రెడ్డి (ఎల్లారెడ్డి), టి.హరీష్‌రావు(సిద్దిపేట), జి. అరవింద రెడ్డి(మంచిర్యాల), ఎన్.ఒదేలు(చెన్నూరు), కె.తారక రామారావు(సిరిసిల్ల), కె.విద్యాసాగర్‌రావు(కోరుట్ల) – గౌరవనీయులైన చిన్న తరహా సాగునీటి శాఖామంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ. తెలంగాణా ప్రాంతంలో 1956 నుండి ఇప్పటి వరకు వివిధ చెరువుల క్రింద ఆయకట్టు విస్తీర్ణం తగ్గిపోతున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే అందుకు గల కారణాలేమిటి?

ఇ. ఆ ప్రాంతంలో అనుసంధాన చెరువుల వ్యవస్థ దెబ్బతిన్న విషయం కూడా వాస్తవమేనా?

ఈ. సదరు వ్యవస్థను పునరుద్ధరించడానికి, చిన్న తరహా సాగునీటి వ్యవస్థను పటిష్టవంతం చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

చిన్న తరహా సాగునీటి శాఖామంత్రి (శ్రీమతి వి. సునీత లక్ష్మారెడ్డి):

అ. లేదండీ. అనావృష్టి సంవత్సరంలో మాత్రమే పరివాహక ప్రాంతం నుండి అవసరమయినంత నీరు చెరువులలోకి చేరలేదు. అయితే అనుకూలమైన వర్షాకాల సంవత్సరంలో స్థిరీకరించిన ఆయకట్టుకు నీరు అందుతుంది.

ఆ. లేదండీ. అనావృష్టి సంవత్సరాలలో పైన పేర్కొన్న వాస్తవాలు అంటే స్వల్ప వర్షపాతం, రుతుపవనాల ఆలస్యం వల్ల ఆయకట్టు తగ్గిపోయింది.

ఇ. లేదండీ.

ఈ. చిన్నతరహా సాగునీటి వ్యవస్థ మొత్తం సామర్థ్యాన్ని మెరుగుపరచడం కోసం, చిన్నతరహా సాగునీటి వనరులను పునరుద్ధరించడానికి ప్రభుత్వం అనేక పనులను చేపట్టింది.

శ్రీ ఇ. రాజేందర్: అధ్యక్షా, మంత్రిగారిది మెదక్ జిల్లా. ఒకప్పుడు మెదక్ జిల్లా అంటే మెతుకు సీమగా వర్ధిల్లిన జిల్లా. కాని ఇప్పుడు మెతుకులేని జిల్లా అయింది. తెలంగాణా ప్రాంతంలో 1956 నుండి ఇప్పటి వరకు వివిధ చెరువుల క్రింద ఆయకట్టు విస్తీర్ణం తగ్గిపోతున్న విషయం వాస్తవమేనా అంటే కాదండీ అన్నారు. ఇది చాలా బాధాకరము. గౌరవ ముఖ్యమంత్రిగారు స్వయంగా 2006లో సమీక్ష చేశారు. 26.38 లక్షలఎకరాలకు కుంటలు, చెరువుల ద్వారా వ్యవసాయం చేసే వారు. కాని ఇప్పుడది 12 లక్షల ఎకరాలకు పడిపోయిన మాట వాస్తవము. దానిని మనం స్థిరీకరించాలని ముఖ్యమంత్రిగారు స్వయంగా చెప్పారు. ఈ రాష్ట్రంలో 78వేల చెరువులు ఉన్నమాట వాస్తవము. అవన్నీ కూడా తగ్గిపోయాయి, కొన్ని ఆక్రమించబడ్డాయి, కొన్ని దున్నుకుపోతున్నారు . కాబట్టి యుద్ధ ప్రాతిపదికన వరల్డ్ బ్యాంక్ ద్వారా డబ్బులు తీసుకు వచ్చి 40 వేల చెరువులను రిపెయిర్ చేయాలని టార్గెట్ పెట్టిన మాట వాస్తవము. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మేజర్ ఇరిగేషన్ స్టార్ట్ అయింది. స్వాతంత్ర్యం రాకముందు రాయలసీమ, తెలంగాణా ప్రాంతంలో గొలుసుకట్టు చెరువుల ద్వారా మాత్రమే వ్యవసాయం చేయడానికి ఆస్కారం ఉండేది. లక్కవరం చెరువు, రామప్ప చెరువు, గణపవరం చెరువు, శనిగరం చెరువు మొదలైన వాటి ద్వారా కొన్ని వేలాది ఎకరాలకు సాగునీరు అందించిన చరిత్ర ఉంది. కాకతీయుల కాలం నుండి నైజాం కాలం వరకు గొలుసుకట్టు చెరువుల ద్వారా వర్ధిల్లిన ప్రాంతం తెలంగాణా. వాగు మీద 20 నుండి 100 చెరువుల వరకు ఉండేవి. ఈ మధ్యకాలంలో గొలుసుకట్టు చెరువులను మరమ్మత్తు చేసే విషయంలో శాస్త్రీయ పరిజ్ఞానం లేకుండా పోయింది. ఎమ్ఎల్ఏ అనుకూలంగా ఉండి పనిచేస్తేనే ఆ చెరువును రిపెయిర్ చేస్తారు. మిగిలిన వాటిని రిపెయిర్ చేయరు. దీనివల్ల వరదలు వచ్చినప్పుడు రిపెయిర్ చేసిన చెరువులు కూడా పాడయ్యాయి. గొలుసుకట్టు చెరువులను ఐడెంటిఫై చేసి వాటిని బాగుచేయడానికి ఏమైనా ప్రణాళికలున్నాయా? నీరడి కార్ల వ్యవస్థ ఉండేది. తూములు, మత్తళ్లు లేవు. 20 లేక 30 సంవత్సరాల క్రితం చెరువులలో పూడిక వస్తే ఒండ్రుమట్టిని పొలాల్లో వాడుకునే పరిస్థితి ఉండేది. 20 సంవత్సరాలుగా ఫెర్టిలైజర్స్‌పై ఆధారపడడం వల్ల మట్టినిండిన తపాల లెక్క మారిపోయాయి. ఆ చెరువులు వర్షం రాగానే నిండడం, కొంచెం ఎండ రాగానే ఎండిపోతున్నాయి. 25 శాతం నీళ్లు కూడా ఉండే పరిస్థితి లేదు. కాబట్టి ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఎన్ని చెరువులు మరమ్మత్తు చేశారు? ఎన్ని వేల కోట్లు కేటాయించ బడ్డాయి? ఎన్ని వేల కోట్లు ఖర్చు పెట్టారు? ఎన్ని లక్షల ఎకరాలు స్థిరీకరించబడ్డాయి? చెరువులు సాగునీటి రంగానికే కాదు. రజకులు బట్టలు ఉతుకుతారు. పశువులకు కూడా చెరువులే దిక్కు.. రైతాంగం

ఆత్మహత్యలు చేసుకోవడానికి కారణం  బావుల త్రవ్వకము. బోర్లు ఎన్నివేసినా ఎండిపోవడం వల్ల అప్పులపాలై దిక్కుతోచక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

మిస్టర్ స్పీకర్ః సూటిగా ప్రశ్నలు అడిగితే బాగుంటుంది.

శ్రీ ఇ. రాజేందర్ః  వరల్డ్ బ్యాంకు క్రింద 1044 వేల కోట్లు తెచ్చారు.  దానిలో కేంద్రం వాటా రు.208.90 కోట్లు.  మీ డిపార్ట్మెంట్లో స్టాఫ్ లేరు.  మీరు ఆశించిన స్థాయిలో పనులు జరగడం లేదు. అన్నిటికీ  జిందాతిలిస్మాత్లాగా అన్ని పనులకు చెరవుల మరమ్మత్తులకు ఇజీఎస్ ద్వారా   చేస్తారని చెప్పారు. శాస్త్ర బద్ధంగా పూడికలు తీయడం లేదు.  ఇప్పటివరకు ఎన్ని లక్షల ఎకరాలు స్థిరీకరించారు? ఎన్ని లక్షల ఎకరాలు కొత్తగా ఆయకట్టు కల్పించారో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి(వనపర్తి)ః అధ్యక్షా,  కేంద్ర ప్రభుత్వం ఒక కార్యక్రమాన్ని చేపట్టింది. రెస్టోరేషన్, రెన్నోవేషన్, రిపెయిర్స్ క్రింద త్రిపుల్ ఆర్ ప్రోగ్రామ్ చేపట్టింది.  కేంద్ర ప్రభుత్వం ఒక ప్యాకేజి అనౌన్సు చేసింది. మన రాష్ట్రానికి ఈ కార్యక్రమం క్రింద ఎంత డబ్బు వచ్చింది? ఈ కార్యక్రమం మూడు సంవత్సరాల నుండి జరుగుతుంది.  మన రాష్ట్రానికి వచ్చిన డబ్బు ఎంత?  ఏ ఏ జిల్లాలో ఎంత ఖర్చు పెట్టారు?  ఇప్పటి వరకు ఎన్ని ట్యాంక్సు ఆ ప్రోగ్రామ్ క్రింద  బాగుచేశారు ?  దాని వల్ల ఆయకట్టు పెరిగిందా?  తెలంగాణాకు సంబంధించిన ప్రశ్న. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బు దుర్వినియోగం అయిందని, డైవర్ట్ అయిందని ఆరోపణలున్నాయి.  దాని మీద స్పష్టమైన సమాధానం ఇవ్వాలి.

ఉ.8.50

శ్రీ టి. హరీష్రావు :  అధ్యక్షా,  ఇది చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్.  ఫస్ట్ క్వశ్చన్ క్రింద ఇది వచ్చింది. మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలి.  దేశంలోనే అత్యధికంగా ఈ రాష్ట్రంలో 78 వేల చెరువులు ఉన్నాయి.  ఈ చెరువులు కేవలం వ్యవసాయానికే కాదు, గ్రామీణ ప్రజల జీవన వ్యవస్థను ప్రభావితం చేస్తాయి.   ఈ చెరువులలో నీళ్లున్నప్పుడే గ్రామాలలోని బోర్లలో నీళ్లు ఉంటాయి.  ఫిషర్మెన్ కమ్యూనిటీ కూడా పనిచేసుకోడానికి అవకాశం ఉంటుంది.  అన్ని కుల వ్యవస్థలు వీటి మీద ఆధారపడి బ్రతుకుతున్నాయి.  వీటిని నిర్లక్ష్యం చేయడం వల్ల తెలంగాణా  ప్రజల  గ్రామీణ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నది.  విస్తీర్ణం తగ్గిన మాట వాస్తవమేనా అని మేము సూటిగా అడిగితే మంత్రి గారు మాట్లాడుతూ లేదు అని జవాబు చెప్పారు.  మా దగ్గరున్న లెక్కల ప్రకారం 1956వ సంవత్సరం నాటికి తెలంగాణా ప్రాంతంలో 26 లక్షల 38 వేల ఎకరాలలో చెరువులు పారుతున్నాయి.  కాని ఈ రోజు తెలంగాణా ప్రాంతంలో అవి 12 లక్షల ఎకరాలకు తగ్గిపోయాయి. అంటే సగానికి సగం అన్నమాట.  ఇది వాస్తవమా కాదా  మంత్రి గారు చెప్పాలి.  ఈరోజు ఇంత కరవు వస్తుందంటే దానికి కారణం ఏమిటి? గ్రామాలలో ఉన్న చెరువులు మాయమవడం వల్ల పశుగ్రాసం, మంచినీటి కొరత ఏర్పడింది. దీని మీద ప్రభుత్వం దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది.  మేజర్ ఇరిగేషన్ ద్వారా ఎన్నో ప్రాజెక్టులను కడతామని చెబుతున్నారు.  ఎక్కడా ప్రాజెక్టులు కంప్లీట్ అవడం లేదు.  మూడు సంవత్సరాలలో పూర్తి కావలసిన ప్రాజెక్టులు ఆరు సంవత్సరాలైనా పూర్తి కావడం లేదు.  మైనర్ ఇరిగేషన్కు సంబంధించిన చెరువులను ఒక ప్యాకేజ్ కింద తీసుకుని, టెండర్స్ని పిలిచి పూర్తి చేసినట్లయితే ఒక్క సంవత్సరంలోనే ప్రజలకు పూర్తి ఫలితాలు వస్తాయి.  దీని గురించి ప్రభుత్వం ఆలోచిస్తుందా అని అడుగుతున్నాను.  ఉపాధి హామీ పథకం ద్వారా చెరువులను తవ్వుతామని అన్నారు.   ఇందులో సాంకేతిక పరమైన ఇబ్బందులను గురించి ప్రభుత్వం

ఆలోచించడం లేదు. ఉపాధి హామీ పథకానికి సంబంధించిన చెరువులలో కూలీలు మట్టిపోస్తున్నారు కాని స్లూయిస్ రిపేర్లు, కాలువల రిపేర్లు జరగడం లేదు. డబ్బులిస్తున్నా సర్పంచులు చేయమంటున్నారు. అవి వర్క్ అవుట్ కావడం లేదని వారు చేయడం లేదు. పంచాయతీ రాజ్ వంటి విభాగాలు వర్క్ ఎస్టిమేట్ చేసుకొని పనులు చేస్తాయి. కాని ఇ.జి.ఎస్‌కు సంబంధించిన సాఫ్ట్‌వేర్ రాష్ట్రంలో ఒకటే ఉన్నందు వల్ల వర్క్ ఎస్టిమేట్‌కి అవకాశం లేక ..... వేల కోట్ల రూపాయల డబ్బు వృధా అవుతుంది. చెరువులు తవ్వుతున్నారు. కాని చెరువుల రిపేర్లు చేయడం లేదు. మట్టిపోసినంతమాత్రాన చెరువుల రిపేర్లు అయిపోయాయని అనుకుంటున్నారు. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారిని ఆ చెరువు పనులను చెయ్యమంటే, ఇ.జి.ఎస్‌లో ఆల్‌రెడీ ఆ చెరువు పనులను చేశాము, మళ్లీ చేయడానికి లేదని అంటున్నారు. ఇ.జి.ఎస్, మైనర్ ఇరిగేషన్‌ను రెండింటినీ టై అప్ చేసి పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయమనండి లేదంటే ఇ.జి.ఎస్‌లో సాంకేతిక పరమైన ఇబ్బందులను తొలగించమని కోరుతున్నాను. రోడ్ రోలర్ ఉంది. ఒక రోలర్‌కి ఇ.జి.ఎస్‌లో పదమూడు వందల రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. రోలర్ ఎక్కడి నుండో ఆ చెరువుల దగ్గరకు రావాలంటే రెండు వేల రూపాయలు ఖర్చు అవుతుంది. ఎక్కడా కూడా రోలర్ వచ్చే పరిస్థితి కనబడడం లేదు. అందువల్ల ఈ సాంకేతిక పరమైన ఇబ్బందులను అధిగమించాలని కోరుతున్నాను. రెండవది, వరల్డ్ బ్యాంక్ నుండి కొంత డబ్బు వచ్చింది. కొన్ని మండలాలను మాత్రమే సెలక్ట్ చేశారు. మిగతా మండలాలలో ఉన్న చెరువులకు సంబంధించి ఆర్.ఆర్ ప్యాకేజ్ క్రింద ప్రతిపాదనలు తయారు కాలేదు. వరల్డ్ బ్యాంక్ నిధుల క్రింద మిస్ అయిన చెరువులు ఏవైతే ఉన్నాయో, వాటికి సంబంధించి ఆర్.ఆర్ ప్యాకేజ్ కింద ప్రతిపాదనలు తయారు చేసి కేంద్రప్రభుత్వానికి పంపించాలని కోరుతున్నాను. మెదక్ లాంటి జిల్లాలకు ఇప్పటి వరకూ ఒక్క ఎకరానికి కూడా ఈ అయిదేళ్లలో ఈ ప్రభుత్వం ఒక చుక్క నీటిని కూడా ఇవ్వలేకపోయింది. ఇలాంటి వెనుకబడ్డ జిల్లాలకు, కరవు జిల్లాలలో మైనర్ ఇరిగేషన్‌కు అధిక ప్రాధాన్యతనిచ్చి ఆ చెరువుల పునరుద్ధరణకు ప్రభుత్వం కృషి చేయాలని ఆ విధమైన ఆలోచన ఉందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి(మిర్యాలగూడ): అధ్యక్షా, ఈ చిన్నతరహా నీటి ప్రాజెక్టులను ప్రభుత్వం చిన్న చూపు చూస్తుంది. చెరువులు, కుంటలు మొదలైన వాటిని రిపేర్స్ చేయకపోవడం వల్ల చాలా మంది వాటిని వ్యవసాయ భూములుగా మార్చుకుని దున్నుకోవడం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాలలో నీటి కొరత లేకుండా ఉండాలంటే ఈ చిన్నతరహా ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యతనివ్వాలి. చెక్‌డ్యామ్స్ గురించి ఈ మధ్యనే నేను మా ప్రిన్సిపల్ సెక్రటరీ గారితో మాట్లాడాను. చెక్ డ్యామ్స్‌ను, చెరువులను రిపేర్స్ చేయడం వల్ల ఇటువంటి కరవు సమస్య వచ్చినప్పుడు తట్టుకోవచ్చు. గ్రామాలలోని పశువుల త్రాగు నీటికి, దోభిలకు ఉపయోగపడుతుంది. చెరువులలో, కుంటలలో నీళ్లు ఉన్నట్లయితే అందరికీ ఉపయోగపడతాయి. గ్రౌండ్ వాటర్ కూడా పెరగడానికి అవకాశం ఉంటుంది. అందుకే చిన్న తరహా ప్రాజెక్టులను చిన్న చూపు చూడకండి. వాటికి తగిన ప్రాధాన్యతనిచ్చి , ఎక్కువ నిధులను కేటాయించి, చెరువులు, కుంటల రిపేర్లు చేయడంతోబాటు , చిన్న చిన్న వాగుల పై చెక్ డ్యామ్స్ కూడా నిర్మిస్తే వాటర్ స్టోరేజ్‌కి అవకాశం ఉంటుంది. దానికి ప్రత్యేకమైన ప్లాన్‌ను తయారుచేయమని కోరుతున్నాను. ఇవన్నీ టేకప్ చేస్తారా లేదా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఎస్. సత్యనారాయణ(రామగుండం): అధ్యక్షా, రాజేందర్ గారు చెప్పినట్లు 26 లక్షల ఎకరాల భూములు మైనర్ ఇరిగేషన్ ద్వారా సాగవుతున్నాయి. ఇది వాస్తవం. ఆది 1983 వరకూ జరిగింది.

అంతవరకూ ఈ మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు చాలా బాగా ఉండేవి. ప్రతి సంవత్సరం వాటికి ఫండ్స్ ఉండేవి. ఎక్కడైనా సరే చెరువులకు చిన్న చిన్న రిపేర్స్ అవసరమొస్తే వాటిని చేసేవారు. 1983వ సంవత్సరం తరువాత ఈ డిపార్ట్‌మెంట్ దాదాపు మూతపడింది. ఆ తరువాత ఎన్నో కుంటలు, చెరువులు తెగిపోయాయి. వ్యవసాయం కుంటుపడింది. పూర్తి అద్వాన దశలోకి వచ్చింది. ఈ డిపార్ట్‌మెంట్ దాదాపుగా కనుమరుగయ్యింది. ఒకప్పుడు ఎస్.ఆర్.ఎస్.పి కంటే మైనర్ ఇరిగేషన్‌కి ఎక్కువ విలువ ఉండేది. ఆ తరువాత ఎస్.ఆర్.ఎస్.పికి విలువ వచ్చింది. మైనర్ ఇరిగేషన్ పూర్తిగా కనుమరుగయ్యింది. అప్పుడున్న ప్రభుత్వం దానిని పట్టించుకోకపోవడం వల్ల చాలా మందికి నష్టం జరిగింది. ఈ నష్టాన్ని భర్తీ చేయడానికి ప్రభుత్వం మేజర్ ఇరిగేషన్ ద్వారా భారీ ఎత్తున ప్రాజెక్టులను నిర్మిస్తోంది. అనేక ఎకరాలకు నీళ్లు అందించడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. దీనితోబాటు మైనర్ ఇరిగేషన్‌పై కూడా శ్రద్ధ వహించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: ప్రశ్నలు అడగండి.

శ్రీ ఎస్. సత్యనారాయణ: అధ్యక్షా, నెగ్లిజెన్స్ వల్లే ఈ కుంటలు తెగిపోవడం జరిగింది. నా నియోజకవర్గంలో ఇ.జి.ఎస్ స్కీమ్ ద్వారా చెరువులని ఫస్ట్ ప్రయారిటీగా తీసుకుంటున్నాము. కాకపోతే అక్కడ మెటీరియల్ కాంపోనెంట్ లేదు. ఈ మధ్యనే ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. మండలానికి నలభై లక్షల రూపాయలు మెటీరియల్ కాంపోనెంట్‌కి ఇస్తున్నారు. చెడిపోయిన వ్యవస్థను మళ్లీ సరిదిద్దాలంటే తప్పకుండా కష్టపడవలసిన అవసరం ఉంది. ఇ.జి.ఎస్ ద్వారా కొన్ని పనులు, మిగతా పనులు మెటీరియల్ కాంపోనెంట్ ద్వారా చేస్తే ఇది సక్సెస్‌ఫుల్ ప్రోగ్రామ్ అవుతుందని కోరుతున్నాను. మైనర్ ఇరిగేషన్‌కి ఒకప్పుడు మంచి పేరు ఉండేది. మళ్లీ ఆ రోజులు వస్తాయని భావిస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఒక సబ్మిషన్. ఒక క్వశ్చన్ మీద చాలా మంది సభ్యులు వివిధ కోణాలలో ప్రశ్నల రూపంలో, సలహాల రూపంలో మాట్లాడుతుంటారు. ఆ విధంగా మాట్లాడినప్పుడు ఏ మంత్రి దగ్గరా సమాధానాలు రెడీగా ఉండవు. క్వశ్చన్ అవర్‌లో నార్మల్‌గా రెండో, మూడో సప్లిమెంటరీస్‌ని ఎలవ్ చేస్తే పరవాలేదు. ఎక్కువ అయితే అల్టిమేట్‌గా ఇది డిస్కషన్ కింద కన్వర్ట్ అవుతుంది. రిప్లై చెప్పడం కష్టం అవుతుంది. దయచేసి అర్థం చేసుకోమనండి. ఆన్సర్ చెప్పక పోతే సరైన ఆన్సర్ ఇవ్వలేదని మళ్లీ వారే మాట్లాడుతారు. ఒకరు మాట్లాడితే గుర్తుపెట్టుకొని జవాబు చెప్పొచ్చు. ఇద్దరు, ముగ్గురు, ఇరవై మంది మాట్లాడితే కష్టం.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, చోళుల, కాకతీయుల, శ్రీకృష్ణదేవరాయుల కాలంలో నిర్మించిన చెరువులివి. ఇవి పూర్తిగా కనుమరుగైపోయాయి. నా చిన్నప్పుడు, ఆ చెరువుల వద్దకు వెళ్లి విద్యార్థులంతా స్నానాలు చేసే వాళ్లము. ఇప్పుడు ఎక్కడా ఆ చెరువులు లేవు. చెరువులు, కాలువలు ఆక్రమణకు గురై ఆ కాలువల, వంకల ద్వారా వస్తున్న నీళ్లు చెరువులోకి రాకుండా పోతున్నాయి. ఈ ప్రభుత్వం రూరల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ స్కీమ్ కింద ఎన్ని చెరువులను నిర్మించారని అడుగుతున్నాను. నెట్టెంపాడు, కల్వకుర్తి వంటి ప్రాజెక్టుల ద్వారా చెరువులను నింపే కార్యక్రమం ఈ ప్రభుత్వం చేస్తుందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఇ. రవీందర్ రెడ్డి: అధ్యక్షా, మాది నిజామాబాద్ జిల్లా. ఎల్లారెడ్డి నియోజకవర్గం నాది. నా నియోజకవర్గం చాలా ఎత్తైన ప్రాంతం. 620 మీటర్ల ఎత్తులో ఉంది. G4, G5, G6 .. గోదావరి బేసిన్ నుండి వాటర్ నా ప్రాంతం నుండి వెళ్తుంది. బయటి నీళ్లు మా నియోజకవర్గానికి రావు. నా ప్రాంతంలో ఇప్పటికీ ట్యాంకర్ల ద్వారా నీటిని సప్లై చేస్తున్నారు. ఈ చెరువులను లిఫ్ట్ ద్వారా మనం నింపుకునేటట్లు చేయాలి. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ఎప్పటికి పూర్తి అవుతుందో తెలియదు. గుత్పా అలీసాగర్‌కు ఏ విధంగా చేస్తున్నారో ఆ విధంగా చేసి చెరువులను నింపినట్లయితే డ్రింకింగ్ వాటర్‌కు ఇబ్బంది ఉండదు. మాకు వేరే సోర్స్ లేదు. ఉన్న చెరువులకు మరమ్మతులు చేయాలి. కాబట్టి ప్రత్యేక ప్యాకేజ్‌ని ఇచ్చి, మా నియోజకవర్గానికి నిధులు వెచ్చించాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**ఉ 9.00**

శ్రీ ఎ. ప్రవీణ్ రెడ్డి (హుస్నాబాద్)ః అధ్యక్షా, ఈ చెరువులు, కుంటలు ఒక్కొక్క గ్రామానికి 4,5,10 దాకా వున్నాయి. దానిలో ఇప్పుడు ల్యాండ్ విలువ పెరిగింది కాబట్టి చాలామంది ఆక్యుపై చేస్తున్నారు. అందు వల్ల దీనిని డీమార్కేషన్ చేసి ఒక్కొక్క చెరువు మీద గానీ, ఒక్కొక్క కుంట మీద గానీ ఎంత ల్యాండ్ దానిలో వుంది? అది మార్కింగ్ చేస్తే ఎవరు ఎంత ఆక్యుపై చేసిందీ తెలిసిపోతుంది. అది సర్వే చేసి మార్కింగ్ చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఇ. దయాకర రావు (పాలకుర్తి)ః సర్, ఇది చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్. ఎందుకంటే తెలంగాణా జిల్లాలలో గొలుసు చెరువులు చాలా వున్నాయి. ఆ గొలుసు చెరువులు మరమ్మత్తు చేసేందుకు ఏమైనా కొత్త ప్యాకేజీని ప్రకటిస్తారా? రెండవది ఈ చెరువులన్నీ కూడా గ్రామాలలో పూర్తిగా అధ్వాన్న పరిస్థితిలో ఎందుకున్నాయంటే రేట్లు పెరిగాయి, భూముల రేట్లు పెరిగినందున ఎవరి భూమి దగ్గర వాళ్లు కట్ట కట్టుకొని నీళ్లు రాకుండా ఆపడం వలన చెరువులకు నీళ్లు వచ్చే పరిస్థితి లేదు. ఆ కాలువకు మనం పేమెంట్ చేస్తే, చెరువులకు వచ్చే కాలువకు పేమెంట్ చేస్తే ఇమ్మెడియట్‌గా చెరువులకు నీళ్లు వచ్చే అవకాశం వుంటుంది. దయచేసి అది ఆలోచించండి. ఈ చెరువుల క్రింద యాదవులు బాగుపడతారు. ఎందుకంటే తుమ్మచెట్లు వున్నాయి కాబట్టి యాదవులకు వస్తుంది. మత్స్యకారులు బాగుపడతారు, రజకులు బాగుపడతారు, కుల వృత్తుల వాళ్లు బాగుపడతారు, రైతులు బాగుపడతారు, రైతు కూలీలు బాగుపడతారు. దయచేసి ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేసేదేమంటే ప్రవీణ్ రెడ్డి గారు చెప్పినట్లు అసలు చెరువు శిఖం ఎంత వుంది, చెరువు ఎంత వుంది అనేది ఒక సర్వే చేసి, బౌండరీస్ పాతి, చెరువులకు వచ్చే కాలువలను కూడా మరమ్మత్తు చేసి ఆ ల్యాండ్ ఓనర్స్‌కు ఇంత అని పేమెంట్ చేస్తే ఆ కాలువ నీళ్లు వచ్చేదానికి ప్రయత్నం చేస్తారు. దయచేసి దీనిని ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

డా. జయప్రకాష్ నారాయణ్ః అధ్యక్షా, సభాపతిగా మీకు, లెజిస్లేటివ్ వ్యవహారాల మంత్రిగా రోశయ్య గారి ఆందోళనను అర్థం చేసుకోగలను సమయం పోతుందని. కానీ కొన్ని కీలకమైన అంశాలలో అర్థవంతమైన చర్చ క్వశ్చన్ అవర్‌లోనే జరుగుతుంది. మిగతా చర్చ అర్థవంతంగా లేదు. అందుచేత అంశం ప్రాధాన్యతను బట్టి కొంచెం ఓపికను మీరు చూపెట్టండి.

MR. SPEAKER: Our problem is relevant to the question...క్వశ్చన్‌కు సంబంధించి రెలవెంట్ అయితే క్వశ్చన్‌కు Minister will have to answer the question.

DR. N. JAYAPRAKASH NARAYAN : I fully understood it sir.

మిస్టర్ స్పీకర్ ః దానికి లేకుండా పైడ్ స్కోప్ అయినప్పుడు, మినిస్టర్ దగ్గర ఆన్సర్ లేనప్పుడు Member should be ready to accept it. మా దగ్గర ఆన్సర్ రాలేదు, మళ్లీ వాకౌట్, ప్రొటెస్ట్ అనేది రాకూడదు. That is the request.

DR. N. JAYAPRAKASH NARAYAN : I fully agree with you. నేను మీద్వారా ప్రభుత్వాన్ని, మంత్రిగారిని కోరేదేమంటే దయచేసి అంశం ప్రాధాన్యతను గుర్తించండి. తెలంగాణా ప్రాంతములో 900 మిల్లీ మీటర్ల వర్షపాతం కురుస్తుంది. చాలామంది అర్థం చేసుకోంది ఏమంటే మన వర్షపాతం తక్కువ కాదు, నిజానికి ఆ వర్షపాతం సమంగా పడితే ఇరిగేషన్ లేకుండా వరి పండించవచ్చు, అంత వర్షపాతం పడుతుంది. ఏమౌ తుంది ఇదంతా? ఇదంతా గోదావరిలోకి పోయాక అక్కడి నుండి 38,500 కోట్ల రూపాయలతో ఒక ప్రాజెక్టు 3,500 మెగావాట్స్ విద్యుత్తును ఉపయోగించి, మరో 20 వేల కోట్ల రూపాయలతో మరో ప్రాజెక్టు రెండు వేల మెగావాట్స్ విద్యుత్‌ను ఉపయోగించి దానికి సిద్ధపడుతున్నాము గానీ ఇవాళ కేవలం కొద్ది వేల కోట్ల రూపాయ లతో ఈ నీటి వినియోగం చేసుకోవాలనే ఆలోచన లేకుండా పోయింది. నిజాం ప్రభువుకో, అంతకు ముందున్న కాకతీయ రాజులకో, అంతకు ముందు వున్నటువంటి రాజులకో, నవాబులకో వున్నటువంటి విజ్ఞత ఈవేళ ప్రజా స్వామ్య ప్రభుత్వాలకు లేకుండా పోయింది. కొంచెం సూటిగా చెబుతున్నా కూడా, కొంచెం బాధాకరమైనది అయి వున్నా కూడా అంగీకరించాలి. హైదరాబాదు నగరంలో మొన్న వర్షం పడింది. ఒక్క హైదరాబాదు నగ రంలో పడ్డ వర్షం రెండు టియంసిలకు సమానం. ఆ నీటిని సద్వినియోగం చేసుకొనే అవకాశం వున్నట్లయితే గ్రేటర్ హైదరాబాదులోని 80 లక్షల జనాభాకు వంద రోజులపాటు మంచినీటికి కరువు లేదు. కానీ ఏమైంది ఆ నీరంతా? మూసీ నదిలోకి వెళ్లిపోతుంది. ఆ మూసీ నది నాగార్జున సాగర్ దిగువన కృష్ణా నదిలో కలిసిపో తుంది. అక్కడి నుండి వెళితే ప్రకాశం బ్యారేజీలో కొద్దిగా ఉపయోగం వుంటుంది. అక్కడేమీ పెద్ద స్టోరేజీ కెపా సిటీ లేదు. సముద్రంలో కలసిపోతుంది. నీరు లేక విల విలలాడుతున్న రాష్ట్రంలో ఇంతకంటే సిగ్గుచేటు మరొ కటి లేదు. కాబట్టి ప్రభుత్వాన్ని నేను కోరుతుంది ఇవాళ వెంటనే సమాధానం చెబుతారని కాదు, చాలా మౌలి కాంశం కాబట్టి కోరుతున్నాను. 1,76 వేల కోట్ల రూపాయలను మీరు మేజర్ ఇరిగేషన్ పథకాల్లో కొన్ని వృథా పథకాలకు, నిరుపయోగమైన పథకాలకు, జాతి మొత్తాన్ని అప్పుల పాలు చేసే పథకాలకు ఖర్చు పెట్టడానికి మీరు సిద్ధపడుతున్నారు. దానిలో కనీసం పదవ వంతు అయినా ప్రతి నీటి చుక్క సద్వినియోగం కావడం కోసం వర్షపాతం వున్నచోట్ల మైనర్ ఇరిగేషన్ కోసం, సమగ్రమైన ప్రణాళికలను రాష్ట్రం అంతటా మీరు ఏర్పాటుచేసి అమలు చేయండి. పరిశీలిద్దాం అని కనీసం ఈవేళ హామీ ఇవ్వండి. మొక్కుబడి కోసం కాదు, చాలా సీరియ స్‌గా పరిశీలించమని కోరుతున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి ః అధ్యక్షా, ఇంతకు ముందు రాజేందర్ గారు మాట్లాడుతూ మెదక్ జిల్లాకు సంబంధించినటువంటి మంత్రిగారని చెప్పడం జరిగింది. నిజంగా గర్వకారణంగా వుంది. తెలంగాణా ప్రాంతానికి మైనర్ ఇరిగేషన్ పైన వున్నటువంటి శ్రద్ధ ముఖ్యమంత్రి గారు గమనించి ఒక మహిళగా మెదక్ జిల్లాకు సంబంధించినటువంటి నాకు ఈ మైనర్ ఇరిగేషన్ శాఖను కేటాయించినందుకు వారికి ఈ సభ ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మరీ ముఖ్యంగా మెదక్ జిల్లాకు సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి గారు వంద కోట్ల రూపాయల ప్యాకేజీని ప్రకటించి, దానిలో పనులు కూడా చేపట్టడం జరుగుతా వుందనే విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. మాకు ఇంకా వంద కోట్ల రూపాయల డిమాండ్ కూడా వుంది. ఆ విధంగా కూడా ప్రయత్నం చేస్తున్నానని కూడా తెలియజేస్తున్నాను. వాస్తవంగా 56 సంవత్సరాల నుండి తెలంగాణా

ప్రాంతములో ఈయొక్క మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించినటువంటి ఆయకట్టు తగ్గిన మాట వాస్తవం. ఇది కూడా సమాధానంలో చెప్పడం జరిగింది. అంటే వర్షాలు బాగా వున్నప్పుడు ఆయకట్టు తెలంగాణా ప్రాంతములో అభివృద్ధి అవుతూ వస్తుంది. వర్షాలు బాగా లేనప్పుడు మాత్రం ఆయకట్టు పడిపోతూ వస్తుంది. అదే విధంగా ఇన్‌డైరెక్ట్ ఆయకట్టు గురించి, గ్రౌండ్ వాటర్ ఇంప్రూవ్‌మెంట్ కోసం ఈ ప్రభుత్వం చాలా కార్యక్రమాలు చేపడుతూ వుంది. కాబట్టి ఈయొక్క ఆయకట్టు డైరెక్ట్‌గా కాకుండా ఇన్‌డైరెక్ట్‌గా మారిపోవడం జరుగుతావుంది. దాంతో కొంత తగ్గిపోయిందనే విషయాన్ని కూడా మీద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. కొన్ని మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను కూడా కన్‌స్ట్రక్షన్ చేయడం జరుగుతుంది. దాని ద్వారా కూడా కొంత ఆయకట్టు మేజర్ ఇరిగేషన్, మీడియం ఇరిగేషన్ ఆనకట్టలన్నీ డెవలప్ చేస్తున్నాము కాబట్టి దాని క్రింద కూడా కొంత కన్‌వర్ట్ అవుతున్న విషయాన్ని కూడా మీద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అయితే గొలుసు చెరువులు అనేవి వాస్తవంగా తెలంగాణా ప్రాంతములో చాలా వున్న విషయం మాకు తెలుసు. దాని కోసం ఈ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసే కార్యక్రమం చేస్తుందన్న విషయాన్ని కూడా మీద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. డీసిల్టి కోసం కూడా అడగడం జరిగింది. దీని కోసం ఇంతకు ముందున్న ప్రభుత్వాలు పట్టించుకోకపోయినా ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ కార్యక్రమం పైన శ్రద్ధ వహించడం జరుగుతావుంది. ఉపాధి హామీ పథకానికి సంబంధించి ఈ కార్యక్రమం ద్వారా కూడా దాదాపు తెలంగాణా ప్రాంతములోని కొన్ని చెరువులను కూడా తీసుకొని డీసిల్ట్ కార్యక్రమాలు కూడా చేపట్టడం జరుగుతున్న విషయాన్ని కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. దాదాపు 13,955 చెరువులను దీని క్రింద తీసుకొని డీసిల్ట్ చేయడం జరుగుతా వుంది. దీని కోసం 1452 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందనే విషయాన్ని కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అదే విధంగా స్థిరీకరణ గురించి కూడా వారు చెప్పడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్ని ఎకరాలు స్థిరీకరించడం జరిగిందని చెప్పడం జరుగుతా వుంది? ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 2004 నుండి 2009 వరకు 8 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడం జరిగింది. దానిలో భాగంగా నాలుగున్నర లక్షల ఎకరాలు కేవలం తెలంగాణా ప్రాంతములో స్థిరీకరించడం జరిగిందని చెప్పి కూడా నేను సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ 5 సంవత్సరాల కాలంలో దాదాపు 24 లక్షలా 50 వేల ఎకరాలు స్థిరీకరించడానికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని నేను తెలియజేస్తున్నాను. దాని కోసం దాదాపు మూడు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. దయాకరరావు గారు గొలుసు చెరువుల గురించి మాట్లాడడం జరిగింది. ఆల్‌రెడీ దాని గురించి నేను సమాధానం చెప్పడం జరిగింది. ఫీడర్ ఛానల్స్ రిపేర్స్ అన్నీ కూడా మనం ఇందిరమ్మ చెరువుల ద్వారా, అదే విధంగా రెస్టోరేషన్ రిపేర్స్, ఇంకా ఇతర కార్యక్రమాల ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది. చంద్రశేఖర రెడ్డి గారు ట్రిపుల్ ఆర్ ప్రోగ్రాం గురించి అడగడం జరిగింది. Revival, Restoration and Repairs Programme ఫస్ట్ ఫేజ్ క్రింద మన రాష్ట్రానికి 70 కోట్ల రూపాయలు కేటాయిస్తే అది కేవలం మహబూబ్ నగర్, అనంతపురం జిల్లాలకు మాత్రమే ఇవ్వడం జరిగింది.

ఉ.9.10

ఈ పథకం కింద మహబూబ్‌నగర్ జిల్లాకు 213 పనులు మంజూరు చేస్తే చాలావరకు పూర్తయ్యాయి. రెండో దశ కింద కార్యక్రమాలు కూడా ప్రస్తుతం జరుగుతున్నాయి. ఇందుకోసం 1500 కోట్ల రూపాయలు కేటాయించి ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలో చేపట్టడం జరుగుతున్నదని తెలియజేస్తున్నాను. హరీశ్‌రావుగారు మాట్లాడుతూ దాదాపు 75 వేల చెరువులు ఉన్నాయి కానీ ఆయకట్టు రోజురోజుకూ తగ్గిపోతుందని చెప్పారు. ఆయకట్టును పెంచడానికి అన్ని విధాలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. కేంద్ర

ప్రభుత్వంనుంచి కూడా నిధులు తీసుకొచ్చి మైనర్ ఇరిగేషన్‌పై ప్రత్యేక శ్రద్ధను ముఖ్యమంత్రిగారు చూపుతున్నారు. ప్రతి గ్రామంలో చెరువులు, కుంటలు ఉన్నాయి. రాష్ట్రంలో దాదాపు 66 వేల చెరువులు ఇంతకు ముందు పంచాయతీరాజ్ శాఖ ఆధీనంలో ఉండేవి. ఆ శాఖలో సరిపడినంతగా నిధులు లేకపోవడంతో చెరువులు అన్యాక్రాంతం అవుతున్న విషయాన్ని గమనించి, రైతులకు సాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో 2005లో ముఖ్యమంత్రిగారు ఒక నిర్ణయం తీసుకుని పంచాయతీరాజ్ శాఖ ఆధీనంలోని చెరువులను మైనర్ ఇరిగేషన్ శాఖ కిందకు తీసుకొచ్చారు. మైనర్ ఇరిగేషన్‌కు కావలసిన నిధులను కూడా తగినంతగా కేటాయించడం జరిగింది. గత అయిదు సంవత్సరాలలో మైనర్ ఇరిగేషన్ డిపార్టుమెంటు ఆధీనంలోని ఇందిరమ్మ చెరువులకు అనగా వందల ఎకరాల ఆయకట్టులోపు ఉన్న చెరువులకు దాదాపు 1290 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. ఆ చెరువులకోసం ప్రత్యేకంగా ఖర్చు పెట్టడానికి ప్రణాళికలను కూడా సిద్ధం చేయడం జరిగింది. గౌరవసభ్యులు సత్యనారాయణ గారు మాట్లాడుతూ మెటీరియల్ కాంపొనెంట్ లేదని అడిగారు. దానికింద కూడా దాదాపు నలభై శాతం మెటీరియల్‌ను కాంపొనెంట్ కింద అనగా తూములు, అలుగులు మరమ్మత్తులు చేసుకోవడానికి కేటాయించడం జరిగింది. రంగారెడ్డిగారు మాట్లాడుతూ మైనర్ ఇరిగేషన్‌ను చిన్న చూపు చూస్తున్నారని అన్నారు. చిన్న చూపు కాదు. గౌరవ ముఖ్యమంత్రిగారు మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించినవి ఎక్కువగా తెలంగాణ, రాయలసీమ ప్రాంతంలోనే ఉన్నాయనే ఉద్దేశంతో దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. ఆర్ఆర్ఆర్ కార్యక్రమం కింద డెబ్బై కోట్ల రూపాయలు, ఏపీసీబీటీఎం కార్యక్రమం కింద ప్రపంచ బ్యాంకు నిధులను 1044 కోట్ల రూపాయలు, ఆర్ఆర్ఆర్ రెండవ దశ కింద 1500 కోట్ల రూపాయలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంకింద 1290 కోట్ల రూపాయలు ఆన్‌లైన్ బ్యాలెన్స్ వర్క్స్ కింద 400 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. వచ్చే అయిదు సంవత్సరాలలో 1500 కోట్ల రూపాయలు, ఏఐబిపి కింద 226 కోట్ల రూపాయలు, జెఐసిబి కింద 397 కోట్ల రూపాయలు కేటాయిస్తే మైనర్ ఇరిగేషన్‌మీద ప్రత్యేక శ్రద్ధ వహించి దీనిద్వారా తెలంగాణ, రాయలసీమలాంటి వెనుకబడిన ప్రాంతాలలో అభివృద్ధి సాధించగలుగుతామనే ఆలోచనతో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. ఇంకా ప్రత్యేకమైన శ్రద్ధ వహించి గొలుసు చెరువులను గానీ, ఫీడర్ ఛానళ్ల మెరుగుపరచడానికి కార్యక్రమాలు చేపట్టి మైనర్ ఇరిగేషన్‌కు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, నేను ప్రశ్నలు స్పెసిఫిక్‌గా అడిగాను. అయిదు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం కేటాయించిన నిధులెంత? ఖర్చు చేసింది ఎంత? మంత్రిగారు చెప్పిన సమాధానం చూస్తుంటే బాధ కలుగుతుంది. రాష్ట్రంలో ఎనిమిది లక్షల ఎకరాల ఆయకట్టును మైనర్ ఇరిగేషన్ కింద స్థిరీకరించామని చెప్పారు. ఇంత దౌర్భాగ్యం ఎక్కడా లేదు.

మిస్టర్ స్పీకర్ : ఆ లిస్టు పంపించమని చెబుతున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, ప్రస్తుతం కూడా ఉపాధి హామీ పథకంకింద పనులు జరుగుతున్న విషయం వాస్తవం. ఈ శాఖలో కొన్ని పనులు మాత్రమే జరుగుతున్నాయి. అంతవరకు బాగానే ఉంది కానీ ఎక్కడా కూడా వాస్తవంగా ఏ చెరువులో కూడా పూర్తి స్థాయిలో మరమ్మత్తులు పూర్తి కావడంలేదు. మానకొండూరు శాసనసభ నియోజకవర్గంలోని దేవంపల్లి చెరువులో ఉపాధి హామీ పథకంకింద చేపట్టిన

పనులలో భాగంగా చెరువులో లొందలు లొందలుగా మట్టి తీసి చెరువు కట్టమీద పోశారు. ఆ చెరువు కట్టమీద నడవడానికి కూడా వీలు కావడంలేదు. ఆ పనులను పూర్తి చేయకుండా, చెరువు లోతును సమంగా చేయకపోవడంవల్లన ఆ గుంటలలో నీరు నిలుస్తుంది కానీ ఆ నీరు బయటికి వెళ్లదు. చేపలు పట్టేవారు కూడా చేపలు పట్టడానికి వెళ్లలేకపోతున్నారు. చెరువు మరమ్మత్తు పనులను ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయండి. మైనర్ ఇరిగేషన్ డిపార్టుమెంటులో తగినంత స్థాయిలో సిబ్బంది అధికారులు లేరు. ఆ విషయం ఇప్పటిదాకా మాట్లాడిన సభ్యులందరూ చెప్పారు. ఇరవై ఎనిమిది లక్షల ఎకరాలకు నీరందించే చిన్న నీటి వనరులు ఎక్కడా కూడా ఆచరణలో పని చేయడంలేదు.

మిస్టర్ స్పీకర్ : ఇంత సేపు మాట్లాడినా కూడా మరలా ప్రశ్నలు అడిగితే ఎట్లా? ఇప్పటికే మీరు మూడు ప్రశ్నలు అడిగారు.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, మంత్రిగారిని నేనొకటే అడుగుతున్నాను. సభ్యులతో ఒక మీటింగ్ పెట్టమని చెప్పండి. అప్పుడు సమగ్రమైన చర్చ జరగడానికి అవకాశముంది. నిధులెన్ని ఇచ్చినా ఏమి ప్రయోజనం? గౌరవ ముఖ్యమంత్రిగారు 1044 కోట్ల రూపాయలు మంజూరు చేశారని చెప్పారు. జీవో 207 గురించి చెప్పారు.

మిస్టర్ స్పీకర్ : మంత్రిగారూ, సభ్యులు ఒక సమావేశం పెట్టమని కోరుతున్నారు. దాని గురించి చెప్పండి.

శ్రీమతి వి.సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా, గత అయిదు సంవత్సరాలలో చేసిన కేటాయింపుల గురించి సభ్యులు అడిగారు. గత ప్రభుత్వ హయాంలో అనగా 2003-04లో 229 కోట్ల రూపాయలు మాత్రమే ఉంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 2004-05లో 303 కోట్ల రూపాయలు, 2005-06లో 342 కోట్ల రూపాయలు, 2006-07లో 423 కోట్ల రూపాయలు, 2007-08లో 435 కోట్ల రూపాయలు, 2008-09లో 661 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. అదే విధంగా గౌరవసభ్యులు ఖర్చు చేసిన మొత్తాల గురించి కూడా అడిగారు. 2007-08 ఆర్థిక సంవత్సరంలో 435 కోట్ల రూపాయలు కేటాయిస్తే 437 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. కేటాయించిన మొత్తం కంటె అదనంగా ఖర్చు చేయడం జరిగింది. 2008-09లో 661 కోట్ల రూపాయలు కేటాయిస్తే 450 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు అయింది. పనులు ఇంకా జరుగుతున్నాయి.

MR.SPEAKER: They are requesting for a meeting Minister Garu. Are you agreeing for convening a meeting?

శ్రీమతి వి.సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా, నీరు-మీరు పథకంలో చాలా నిధులు అన్యాక్రాంతమయ్యాయి, దుర్వినియోగమయ్యాయనే ఉద్దేశంతో నిఘా పెట్టడం జరిగింది తప్ప పూర్తిగా తీసివేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు. కొన్ని పథకాలలో దీని కోసం నిధులు కేటాయించడం జరుగుతుంది. ఎక్కడైతే రైతులు సొంతంగా మట్టిని పొలాలకు తీసుకువెళ్లడానికి సిద్ధంగా ఉన్నారో అక్కడ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. అటువంటి కార్యక్రమాలను తప్పకుండా చేపట్టడం జరుగుతుంది. గౌరవసభ్యులు శాఖలో సిబ్బంది కొరత గురించి

అడిగారు. మంజూరైన పోస్టులు 1074 కాగా ప్రస్తుతం 660 మంది పనిచేస్తున్నారు. ఖాళీలు 414 ఉన్నాయి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 2007-08లో 200 మంది రిటైర్డ్ ఇంజనీర్లను నియమించడం జరిగింది. వారిని 2008-09లో కూడా కొనసాగించడం జరుగుతుంది. ఇంకా రెండు వందల మందిని నియమించడానికి కూడా సిద్ధంగా ఉన్నామని సభకు తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యుల సూచనలు, సలహాలను కూడా పరిగణనలోకి తీసుకొని శాఖను అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. గౌరవసభ్యులు కిషన్‌రెడ్డిగారు మాట్లాడుతూ చిన్నప్పుడు చెరువులో స్నానం చేశానని, కానీ ప్రస్తుతం చెరువులు ఎక్కడా లేవని అన్నారు. మా నియోజకవర్గానికి వస్తే మంచి చెరువులను వారికి చూపిస్తానని మీద్వారా వారికి తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Question No.162(168) is postponed at the request of the Member.

(Interruptions from Sri T.Harish Rao and Sri E.Rajender)

మంత్రిగారు మీటింగ్ పెడతానని చెప్పారు. The Minister will decide the time and come back.

SRI T.HARISH RAO: When the Member is in the House, how can you postpone the question Sir?

(Interruptions from Sri T.Harish Rao)

MR.SPEAKER:It is the prerogative of the Member to request for postponement of the question whenever he wants. హరీష్‌రావు రూల్స్ తెలుసుకో. ప్రశ్న ప్రారంభమైన తరువాత కూడా వాయిదా వేసుకోవచ్చు. You are a Senior Member. Please sit down.

## మెదక్, నిజామాబాద్ జిల్లాలకు సింగూరు నీరు

ప్రశ్న నెం.163 (401)

Sri Pocharam Srinivas Reddy(Banswada) and Sri Hanmanth Shinde(Jukkal) - Will the Hon'ble Minister for Major Irrigation and Medium Irrigation be pleased to state:

a) whether it is a fact that ryots are facing lot of problems due to untimely release of water to the Nizam Sagar Project because of construction of Singuru Project;
b) the quantum of water being released from Singuru to Nizam Sagar to meet the irrigation requirements;
c) whether it is a fact that the Hon'ble Chief Minister has assured in public meetings to allocate the total quantum of Singuru Water to meet the needs of ryots in Medak and Nizamabad; and
d) if so, the time by which the total quantum of Singuru Water will be allocated to the Medak and Nizamabad Districts and the details thereof?

**MINISTER FOR MAJOR IRRIGATION AND MEDIUM IRRIGATION (SRI PONNALA LAXMAIAH):**

a) No Sir.
b) 8.35 TMC of water is allocated to Nizamsagar from Singur Project to meet the irrigation requirements.
c) No Sir.
d) Does not arise.

ఉ.9.20

శ్రీ పి.శ్రీనివాసరెడ్డి : అధ్యక్షా, ఇది నిజామాబాద్ జిల్లాకు సంబంధించిన ప్రధానమైన సమస్య. నిజామాబాద్ జిల్లాలోని 9 నియోజక వర్గాలు ఉంటే 7 నియోజక వర్గాలలోని సంబంధించిన సమస్య. సుమారు 30 లక్షల మంది ప్రజానీకానికి, లక్షలాది కుటుంబాలకు, రైతాంగానికి సంబంధించిన సమస్య. మంత్రి గారు చెప్పిన సమాధానం సత్య దూరమైన సమాధానం. ఎందుకంటే నిజాం ప్రభుత్వ హయాంలోనే నిజాంసాగర్ ప్రాజెక్ట్ 1936 వ సంవత్సరంలో కట్టారు. 2 లక్షల 75 వేల ఎకరాలకు ఆయకట్టు ఇచ్చే విధంగా ఆ ప్రాజెక్టు కట్టారు. కాలక్రమేణా ఆయకట్టు శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో కొంత మునిగి పోవడం వల్ల 2 లక్షల 31 వేలకు తగ్గింది. నేను సూటిగా మంత్రి గారిని అడుగుతున్నాను. ఈ 2 లక్షల 31 వేల ఎకరాలకు గత 20 సంవత్సరాలలో ఎప్పుడైనా ఖరీఫ్‌లో గానీ రబీలో గానీ పూర్తి స్థాయిలో నీరు అందించారా? ఎందుకంటే ఇక్కడ గవర్నమెంటు 1977-78 ప్రాంతంలో ఆనాడు ఉన్న ఎక్స్‌పర్ట్స్ హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలకు త్రాగు నీటి అవసరాలు తీర్చడానికి కృష్ణా నదిలో నీరు బాగా ఉంది సర్‌ప్లస్ ఉందని చెప్పినప్పటికీ దాన్ని పట్టించుకోకుండా మంజీరా నది పైన ఉన్నటువంటి నిజాంసాగర్ పైన సింగూరు ప్రాజెక్టు కట్టారు. అప్పటి నుంచి మా కష్టాలు ప్రారంభమయ్యాయి. 1977-78లో పనులు ప్రారంభిస్తే 1992లో పూర్తి స్థాయిలో దానికి గేట్లు పెట్టారు. ఈ 20 సంవత్సరాల కాలంలో మాకు 2 లక్షల 31 వేల ఎకరాలకు ఎప్పుడు కూడా పూర్తి స్థాయిలో ఖరీఫ్‌లో గానీ, రబీలో గానీ నీరు రాలేదు. ఈ రోజు రాష్ట్రంలో అప్పుడప్పుడు కరువు వస్తుంటే మా నిజామాబాద్ జిల్లా రైతాంగానికి గత 20 సంవత్సరాల నుంచి కరువే. ఈనాడు కరువు కాదు, ఎప్పుడు కూడా కరువే. మాకు ఖరీఫ్‌లో కూడా నీళ్లు రావు. నేను గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను, జూన్, జూలై, ఆగస్టు మాసాల్లో ఖరీఫ్ పంట వేసుకొనే సమయం. ఈ మాసాల్లో మీరు గత 20 సంవత్సరాల్లో 1991 నుంచి గానీ, 1992 నుంచి గానీ ఎప్పుడైనా నిజాంసాగర్‌కి రైతాంగం అవసరాల కోసం ఎన్ని నీళ్లు వదలి పెట్టారు. ఏరోజు వదిలి పెట్టారు? ఎన్నడూ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో G.O.Ms.No.93, Dated 24.02.1990 ఇచ్చారు. ఏ నెలలో ఎంత నీరు ఉంటే ఆ పైన నీటిని వదిలి పెట్టాలనే దాని గురించి ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం జీఓ ఇచ్చింది.

(ఆ సందర్భంలో గౌరవ చీఫ్‌విప్ లేచి ప్రశ్న అడుగకుండా ఉపన్యాసమిస్తున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు)
ఇది 35 లక్షల మందికి సంబంధించిన సమస్య. లక్షలాది కుటుంబాలకు సంబంధించిన సమస్య. ఇదొక జిల్లా మొత్తానికి సంబంధించిన సమస్య.

MR.SPEAKER: Srinivasa Reddy garu, confine yourself to questions. Chief Whip garu, please take your seat.

శ్రీ పి.శ్రీనివాసరెడ్డి : అధ్యక్షా, జూన్, జూలై, ఆగస్టు మాసాల్లోనే ఖరీఫ్ పంట వేసుకోవాలి. కానీ ఎన్నడూ వేసుకున్న పరిస్థితి మాకు లేదు. ఈ జీఓలో ఏమి రాసారంటే " World Bank suggested that the working tables may be based on the estimates of the inflows and siltation for a period of 15 years.

మిస్టర్ స్పీకర్ : మీ ప్రశ్న ఏమిటో అడగండి. Ask directly.

SRI P.SRINIVASA REDDY: The sedimentation analysis is done as per the suggestion of the World Bank by the Chief Engineer upto the year 2005. 2005వ సంవత్సరం అయిపోయింది. కాబట్టి ఈ జీఓను రెవ్యూ చేసి మరలా కొత్తగా జీఓను విడుదల చేసి నిజాంసాగర్ ఆయకట్టుదార్లకు న్యాయం చేయాలి.

(ఆ సందర్భంలో శ్రీ పి.కిష్టారెడ్డి గారు మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరసాగారు)

MR.SPEAKER: Let him finish, I will give you.

శ్రీ పి.శ్రీనివాసరెడ్డి : ఇక్కడ ఫిగర్స్ ఉన్నాయి. ఇది ఒక వ్యక్తికో, ఒక ప్రాంతానికో సంబంధించిన సమస్య కాదు.

మిస్టర్ స్పీకర్ : శ్రీనివాసరెడ్డి గారూ మీరు ప్రశ్నలు అడగండి.

శ్రీ పి.శ్రీనివాసరెడ్డి : అధ్యక్షా, ఇక్కడ 1992 నుంచి ఫిగర్లు ఉన్నాయి (డాక్యుమెంటు చూపిస్తూ). ఖరీఫ్‌లో గానీ, రబీలో గానీ ఎన్నడూ కూడా 2 లక్షల 31 వేల ఎకరాలు మేము సాగు చేయలేదు. 70 వేలు, 80 వేలు, ఒక లక్ష ఎకరాలు అది కూడా బోర్‌వెల్స్ ద్వారా చేశాము. కానీ నిజాంసాగర్‌లో కేవలం కొంచెం వాటరు ఉంటే ఆ కొద్ది వాటరుని ఆగష్టులో, సెప్టెంబరులో వదిలి పెడతారు. కానీ సింగూరు నుంచి పంటల కోసం ఏదైతే నీరు మాకు రావలసి ఉందో ఆ వాటరు రాలేదు. ఎందుకంటే ఇక్కడ జీఓ ఇచ్చారు. ఆ జీఓ మాకు గుదిబండగా మారింది. మాకు అన్యాయం జరిగింది.

MR.SPEAKER : Ok, Shindey garu,

శ్రీ పి.శ్రీనివాసరెడ్డి : అధ్యక్షా, ఒక్క నిమిషం.

MR.SPEAKER: So much time you have taken. Ask questions directly. I will allow you. You are going on giving speeches.

శ్రీ పి.శ్రీనివాసరెడ్డి : అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్.

MR.SPEAKER: I know it is important. అందుకనే మీకు అవకాశం ఇస్తున్నాను. Ask questions directly.

శ్రీ పి.శ్రీనివాసరెడ్డి : అధ్యక్షా, ఈ జీఓ ఏదైతే కాంగ్రెస్ హయాంలో విడుదల చేసారో దాన్ని ఎప్పుడు రెవ్యూ చేసి కొత్త జీఓ విడుదల చేస్తున్నారు? గౌరవ ముఖ్యమంత్రి గారు నిజామాబాద్, మెదక్ జిల్లాల

పర్యటనకు వచ్చినప్పుడు సింగూరు వాటర్‌ని మొత్తాన్ని నిజామాబాద్, మెదక్ జిల్లాల అవసరానికే వదిలిపెడతామని హామీ ఇచ్చారు. ఈ పేపరులో వచ్చింది, ఇది ఈనాడు, ఆంధ్రజ్యోతి కాదు, వార్త పేపరు. ముఖ్యమంత్రి గారు ఇచ్చిన ఈ హామీని ఎప్పుడు నిలబెట్టుకుంటున్నారు? అదేవిధంగా నిజాంసాగర్‌లో వేలాది రైతు కుటుంబాలు నీరు లేక, పంటలు పండించే గతి లేక వలస పోయిన మాట వాస్తవమా? కాదా?

మిస్టర్ స్పీకర్ : షిండే గారూ మాట్లాడండి.

శ్రీ పి.శ్రీనివాసరెడ్డి : అధ్యక్షా, ఒక్క మాట.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు ఇరిగేషన్ మంత్రి గారిని వలసలు పోయారని అడిగితే what is that he can answer? How can Minister for Irrigation talk about migration.

శ్రీ పి.శ్రీనివాసరెడ్డి : ఈ సంవత్సరం రు.50 కోట్లు ఇచ్చారు. ఎన్ని సంవత్సరాల్లో కాలువ మరమ్మత్తులు పూర్తి చేస్తారు? చివరగా, ఈ సంవత్సరం సుమారుగా 70 వేల ఎకరాలు సిస్టమ్ టాంక్స్ క్రింద, చెరువుల క్రింద, నిజాంసాగర్ ఆయకట్టు క్రింద పంటలు వేసాం. కొద్దిపాటి వర్షంతో అక్కడ నారుమళ్లు పోసుకున్నారు, నాట్లు వేసుకున్నారు. దయచేసి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం నిజామాబాద్ జిల్లాకు సింగూరు వాటరు ఇస్తామన్న హామీ నిలబెట్టుకొని మాకు 4 టిఎంసీల నీటిని కనీసం వదిలిపెట్టి 70 వేల ఎకరాలకు నీటిని రప్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ హనుమంత్ షిండే : అధ్యక్షా, ఈ సభలో కొన్ని వాస్తవాలు మనం మాట్లాడుకోవాలి. ఎందుకంటే నిజాంసాగర్ ప్రాజెక్టు 1916వ సంవత్సరంలో రూపకల్పన చేసి 1923వ సంవత్సరంలో ప్రారంభం చేసి 1931వ సంవత్సరంలో పూర్తి చేసి....

మిస్టర్ స్పీకర్ : షిండే గారూ, డైరెక్ట్‌గా ప్రశ్న అడగండి.

శ్రీ హనుమంత్ షిండే : క్వశ్చనే అడుగుతాను. 29.75 టిఎంసీల కెపాసిటీ. దానికి సమానమైన కెపాసిటీతో సింగూరు ప్రాజెక్టు నిర్మించడం జరిగింది. ప్రధాన ఉద్దేశాలు రెండు. ఒకటి నిజాంసాగర్‌లో సిల్టింగ్ బాగా అవుతున్నది. దాన్ని అరెస్ట్ చేయటం కోసం, రెండవది జంట నగరాలకు మంచి నీటిని అందించడం కోసం. ఇందులో నేను డీవియేట్ చేయటం లేదు. అయితే తరువాత ప్రభుత్వం ప్రతిపాదన ఏమి చేసిందంటే సింగూరులో 24 టిఎంసీల వాటరుని మనం ఉపయోగించుకోవచ్చు. ఆ 24 టిఎంసీల్లో 4 టిఎంసీలు జంట నగరాలకు, 8 టిఎంసీలు నిజాంసాగరు ఆయకట్టు కోసం. అయితే నేను మీ ద్వారా మంత్రి గారిని అడిగేదేమంటే ఇప్పుడు 9 టిఎంసీల నీరు సింగూరులో ఉంది. మా నిజామాబాద్ జిల్లా వాసులు మంచినీటి కోసం అల్లాడిపోతున్నారు. తీవ్రమైన వర్షాభావ పరిస్థితుల వల్ల మంచి నీటి కోసం 2 టిఎంసీల నీరు అవసరం. ఇప్పుడు ప్రస్తుతం వేసుకున్న పంటలను కాపాడటం కోసం, ఎండిపోకుండా ఉండటం కోసం అదనంగా 2 టిఎంసీల వాటరు అవసరం ఉంది. వీటిని మీరు 2005వ సంవత్సరంలో రెవ్యూ చేసినటువంటి జీఓను సరిచేసి ఈ నీరు మీరు ఇవ్వగలరా?

శ్రీ పి.కిష్టారెడ్డి (నారాయణ్‌ఖేడ్) : అధ్యక్షా, సింగూరు ప్రాజెక్టు మెదక్‌కు సంబంధించినది. ఎప్పుడైతే సింగూరు ప్రాజెక్టు కట్టారో దాంట్లో ప్రాజెక్టు రిపోర్టు ఉంది. Stabilisation of Nizam Sagar ఆయకట్టుకి కొంత వాటరు ఇవ్వాలని. జంట నగరాలకి త్రాగటానికి నీళ్లు ఇవ్వాలని, అదేవిధంగా ఘన్‌పూర్ ఆయకట్టుకి కూడా కావలసిన నీరు ఇవ్వాలని చేశారు. కానీ మన ముఖ్యమంత్రి గారు వచ్చిన తరువాత అవసరమున్నప్పుడల్లా ప్రాజెక్టు రిపోర్టులు.....ఎక్కువ భాగం నిజామాబాద్‌కి నీళ్లు ఇచ్చారు. ఇప్పుడు అక్కడ డెడ్ స్టోరేజి ఉంటే కూడా ఈ మధ్య కూడా నీళ్లు తీసుకు వెళ్లారు. ఈ విధంగా కాదు. కృష్ణా వాటరు వచ్చిన తరువాత, గోదావరి వాటరు వచ్చిన తరువాత సింగూరులో నీరుంటే మెదక్ జిల్లా వాసులకు సాగు నీటికి ఇస్తామని చెప్పారు కానీ నిజామాబాద్‌కు ఇస్తామని చెప్పలేదు. అవాస్తవాలు చెప్పి ఈ సభను తప్పుదోవ పట్టించటం మంచిది కాదు. ముఖ్యమంత్రి గారు మెదక్ జిల్లా వాసులకు సాగునీరు, త్రాగు నీరు ఇస్తామని చెప్పిన మాట వాస్తవం తప్ప నిజామాబాద్‌కు కాదు.

ఉ.9.30

శ్రీ మండవ వెంకటేశ్వరరావు (నిజామాబాద్-రూరల్): అధ్యక్షా, గౌరవ మంత్రి గారి సమాధానంలో (ఎ) ప్రశ్నకు లేదన్నారు. వారికి సమాచారం వచ్చిందో లేకపోతే దీన్ని లైటర్‌గా తీసుకున్నారో నాకు తెలియదు గాని, నిజాంసాగర్ ప్రాజెక్టుకి 54 టిఎంసీలతో సాగయ్యేటువంటి మాట వాస్తవం. అటువంటి దాన్ని ఆ రోజున మంచినీళ్ల పేరు మీద, లేకపోతే నిజామాబాద్‌లో స్టెబిలైజేషన్ కోసం నిజాంసాగర్ పూడింది అనే పేరు మీద మీరు సింగూరు కట్టి 30 టిఎంసీలు, సింగూరు కడుతున్నాము కాబట్టి కరంజాకి 9 టిఎంసీలు, మహారాష్ట్రతో 5 టిఎంసీలతో ప్రాజెక్టులు కట్టినమాట మాట వాస్తవమా, కాదా? మంత్రి గారు చెప్పాలి. అట్లాగే, సరే కట్టేసారు, మంచి నీళ్లు ఇస్తున్నారు. కృష్ణా నుంచి వచ్చిన తరువాత మీకు నిజాంసాగర్‌కి నిజామాబాద్‌ను, మెదక్‌కు అంకితం చేస్తాము అని చెప్పిన మాట వాస్తవం కాదా? కృష్టా రెడ్డి గారు కూడా చెప్పారు. చెబుతూ వుంటే సంతోషపడ్డాను. ఆయన చాలా టెక్నికల్‌గా మా మెదక్ వరకు చెప్పారు, మిగతావి చెప్పలేదు అని తప్పించుకోవడం చూస్తే, మంత్రి గారు సంతోషపడినట్లు వుంది. ఇది కరెక్టు కాదు. హౌస్‌లో గాని, బయట గాని స్పష్టంగా ముఖ్యమంత్రి గారు నిజామాబాద్‌ని నిజాంసాగర్‌కి స్టెబిలైజేషన్ క్రింద ఇస్తున్నాము, కృష్ణా నుంచి వాటర్ వచ్చాయి అని చెప్పిన మాట వాస్తవము. అలాగే సార్ ఇంకొకటి. ఎక్స్‌ట్రా నీళ్లు తీసుకోవడం లేదు గాని, within 6 TMC లో పక్కనున్న మున్సిపాలిటీలకు గాని, మిగతా వాటికి పైప్‌లైన్లు ఎక్స్‌టెన్షన్ చేస్తున్న మాట వాస్తవమా? ఈ మూడు ప్రశ్నలు స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను సార్.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీనివాసరెడ్డి గారు ఏదైనా 20 సంవత్సరాల్లో పూర్తి స్థాయిలో నీళ్లు ఇచ్చారా అనే మాట అడిగారు. 20 సంవత్సరాలు కాదు, నా దగ్గర చాలా డేటా వుంది. 1980 నుంచి 2008 వరకు కూడా ఆయకట్టు వివరాలు.. Highest 1988 లో ఖరీఫ్‌లో 2,13,000 ఎకరాలకు మాత్రమే ఇవ్వడం జరిగింది. Second highest is 2,01,839 ఎకరాలకు ఖరీఫ్‌లో 1986 లో, 1984 లో 2 లక్షల ఎకరాలకు. అది రాను రాను తగ్గుతూ, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 2005 లో రబీలో లక్షా ముప్పై వేల ఎకరాలకు, 2006 లో ఖరీఫ్‌లో లక్షా ముప్పై వేల ఎకరాలకు, 2006 రబీలో లక్షా యాభై వేల ఎకరాలకు, 2007 లో రబీలో లక్షా ముప్పై వేల ఎకరాలకు, 2008 లో ఖరీఫ్‌లో లక్షా ముప్పై వేల ఎకరాలకు, రబీలో లక్షా తొంభై వేల ఎకరాలకు ఈ రకంగా ఇవ్వడం జరిగింది. కానీ, 2 లక్షల 75 వేల ఎకరాలకు మొదటగా అనుకున్న ఆయకట్టు

ఒకవైపు శ్రీరాంసాగర్‌లో ముంపుకు, మరోవైపు శ్రీరాంసాగర్ ఆయకట్టులో చేర్చబడ్డ నేపథ్యంలో ఇది రెండు లక్షల ముప్పై ఒక్క వేలకు కుదించబడ్డప్పటికీ కూడా పూర్తి స్థాయిలో నీరు ఏనాడు కూడా అందచేయబడలేదనేది ఇక్కడ 1980 నుంచి వున్న గణాంకాలు చెబుతున్నాయి. అయితే, రెండవ ప్రశ్న సింగూరు నుంచి సర్‌ప్లస్ వాటర్ గురించి మాట్లాడుతున్నారు. సింగూరు నుంచి వాటర్ రిలీజెస్ మాత్రం ఈ రకంగా వున్నాయి. 8 టిఎంసీలు ఇవ్వాలని నిర్ణయించిన నేపథ్యంలో 1999-2000లో 4.3 టిఎంసీల నీరును విడుదల చేస్తే, 4 టిఎంసీలు నిజాంసాగర్‌కు వచ్చాయి. 2000 లో 5.4 టిఎంసీలు విడుదల చేస్తే, 3.11 టిఎంసీలు వచ్చింది. 2001-2002 లో 4.67 టిఎంసీలకు గాను, 2.6 టిఎంసీలు, 2003-2004 లో 3.6 టిఎంసీలు, 2005-2006 లో మనకు కేటాయించవలసిన నీరు 8 టిఎంసీలు అయితే, 8 టిఎంసీలు రిలీజ్ చేస్తే, 7.20 టిఎంసీలు నిజాంసాగర్‌కు వచ్చాయి. 2006-2007 లో 8 టిఎంసీలకు గాను, 7.3 టిఎంసీలు వచ్చాయి. 2007-2008 లో 5.2 టిఎంసీలు విడుదల చేస్తే, 4.3 టిఎంసీలు వచ్చాయి. 2008-2009 లో 7 టిఎంసీలు విడుదల చేస్తే, 6.2 టిఎంసీలు వచ్చింది. 2009-2010 లో, ఈ రోజు as on today only 1.17 టీఎంసీల నీరు మాత్రమే నిజాంసాగర్‌లో వుంది. అదేవిధంగా ఇక్కడ సింగూరులో మాత్రం 8.5 టిఎంసి వుంది. గతంలో ఉద్దేశించబడిన జి.ఓ. కూడా పరిశీలన చేస్తే, దానికంటే తక్కువగా వున్న విషయాన్ని ఇక్కడ గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం వుంది. Minimum maintaining for dead storage for drinking water purposes, what was given in the GO, what was intended for drinking water purposes, ఆ లెవల్ కంటే ఈ సంవత్సరం ఇంకా తక్కువగా వుంది. ఎందుకంటే, ఇంకా మంచి నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని చేసిన కార్యక్రమం. ఇది మా గౌరవ శ్రీనివాస రెడ్డి గారు అడిగిన ప్రశ్నలకు సమాధానం.

రెండవది, మా గౌరవ సభ్యులు శ్రీ హనుమంత్ షిండే గారు, silting, drinking water మూలంగా సింగూరు ప్రాజెక్టు ప్రారంభం చేసారని. దాంట్లో డ్రింకింగ్ వాటర్ నిజామాబాద్‌కు 2 టిఎంసీలు ప్రస్తుతం కావాలని కోరుతున్నారు. అదేవిధంగా పంటలు నష్టపోకుండా వుండేవిధంగా 2 టిఎంసీలు అడుగుతున్నారు. దయచేసి, ఇక్కడ ఒక్కటి అర్థం చేసుకోవాల్సిన అవసరం వుంది. ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితులుండి, రాష్ట్రమంతా 60 శాతం పైగా వర్షపాతం తక్కువగా వున్న నేపథ్యంలో, ఇప్పుడున్న నీటి నిల్వలను మంచినీటి అవసరాలకు మొదటగా గుర్తించి వాడుకునే విషయంలో ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోంది. దానిలో భాగంగా, ఇక్కడ నిర్దేశింపబడిన నీటి పథకాలు సింగూరు నుంచి జంటనగరాలకు తాగునీటి అవసరాలకు ఎన్నో రోజుల నుంచి చేస్తున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరముంది. అదేవిధంగా డెడ్ స్టోరేజ్ నిల్వను కూడా దృష్టిలో వుంచుకున్నట్లైతే, ప్రస్తుతానికి సింగూరు నుంచి ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ రోజుల్లో నీరు విడుదల చేసే అవకాశం లేదనేది ఒక అంశము, ఈ వచ్చే రోజుల్లో ఏమన్నా ఇన్‌ఫ్లోస్ గనుక వచ్చినట్లైతే, తప్పనిసరిగా నిజాంసాగర్ ఆయకట్టు కాకుండా, త్రాగునీటి అవసరాలకు మొదటగా ప్రాధాన్యం ఇచ్చి చేసే అవకాశం. రెండవ అంశం, మరి పంటలు ఎండిపోకుండా వుండే విధంగా చేసే కార్యక్రమం అంటే ఇప్పటికే ఖరీఫ్‌లో ఈ ప్రాజెక్టు క్రింద, డెడ్ స్టోరేజ్‌లో ఒక టిఎంసీ మాత్రమే వున్న వాస్తవాన్ని గుర్తించమని, పంటలు వేసుకున్న దానికి ప్రభుత్వం మొదటగా వేసుకునే అవకాశం వుందని కూడా చెప్పలేని వాస్తవాన్ని గుర్తించాలని, తద్వారా రైతులకు మరింత నష్టం కలుగకుండా వుండేవిధంగా చేయవలసిన అవసరం వుందని గుర్తించుకోవలసిన అవసరం వుంది. అదేవిధంగా మరి కృష్ణారెడ్డి గారు వాటర్ రిలీజెస్ గురించి అడిగారు. తరువాత మండవ వెంకటేశ్వరరావు గారు, 3 అంశాలు గురించి అడిగారు. ఒకటేమో మహారాష్ట్ర, కర్నాటకపైన అక్రమ ప్రాజెక్టులు కట్టి నీటి...

శ్రీ మండవ వెంకటేశ్వరరావు : అక్రమమని అనలేదు. ఇందాక మీరు సమాధానంలో నష్టం లేదు అనేది చెప్పినప్పుడు, నిజాంసాగర్‌కు వచ్చే నీళ్లన్నీ ఆ రోజు సింగూరులో 30 టిఎంసీలు, కరంజాకి 9 టిఎంసీలు, కృష్ణా పైన మహారాష్ట్రలో 5 టిఎంసీలు upper Krishna పైన, 45 టిఎంసీలు ఆపడం వల్ల, నిజాంసాగర్‌కు వచ్చే ఫ్లోస్ ఆగిపోయినాయా లేదా? దాన్ని కాంపెన్సేట్ చేయడానికి ఏం చేస్తున్నారని మిమ్మల్ని అడిగాను. (మైకు లేకుండా)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఈ సింగూరు ఆయకట్టును రక్షించుకోవడం కోసం, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మూడు కార్యక్రమాలు చేసింది నిజాంసాగర్ ఆయకట్టుకి సంబంధించి. ఒకటి గుత్ప, మరొకటి అలీసాగర్, రెండూ ఎత్తిపోతలు..

(ఈ సందర్భంలో సార్, దానికీ, దీనికీ సంబంధం లేదు – అని తెలుగుదేశం పార్టీ గౌ. సభ్యులు శ్రీ డి. నరేంద్ర కుమార్ గారు అన్నారు )

నిజాంసాగర్ ఆయకట్టు గురించి చెబుతున్నాను. ఇప్పుడు పూర్తయ్యింది.. ఇప్పుడు నీళ్లిస్తున్నాం.. ఎప్పుడు ఇచ్చామంటే 2007 లో ట్రయల్ రన్ అయ్యింది. 2007–2008 లో ముప్పై వేల ఎకరాలకు, తరువాత 2008–2009 లో 22 వేల ఎకరాలకు, 2008–2009 లో 40 వేల ఎకరాలకు అలీసాగర్‌లో, అదేవిధంగా గుత్పాకు ఈ సంవత్సరం 2008–2009 లో చివరి ఆయకట్టుకు చేసే కార్యక్రమం మరో 11 లిఫ్ట్ ఇరిగేషన్‌ల ద్వారా కూడా, ఏపీఐడీసీ ద్వారా కూడా కొత్త ఆయకట్టుకు నీళ్లు ఇచ్చే కార్యక్రమాలు జరుగుతున్నాయి అని చెబుతున్నాను. నేను కొత్తగా ఏం చెప్పడం లేదు. ఇది వచ్చిన తరువాత ఈ రకంగా రెండు లక్షల ముప్పై ఒక్క వేల ఎకరాల ఆయకట్టుకు నీళ్లు అందించలేని పరిస్థితుల్లో, గత 29 సంవత్సరాలు వున్న ఆయకట్టుకు చివరి ఆయకట్టుకు కనీసం లక్షా పదకొండు వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చే కార్యక్రమం పూర్తి చేసి, 8 టిఎంసీల నీటిని ఏదైతే నిర్ధారించబడిందో, ఆ నీటిని గత మూడు సంవత్సరాల నుంచి కూడా అవసరమైన మేరకు నిజాంసాగర్‌కు నిజామాబాద్ ఆయకట్టుకు ఇచ్చే విధంగా కార్యక్రమాలు రూపుదిద్దుకుంటున్నాయి. అదేవిధంగా ఈ అడిషనల్ డ్రింకింగ్ వాటర్, తరువాత కెనాల్స్ గురించి అడిగారు. 1980 లో ఆనాటి ప్రభుత్వం మెదక్ జిల్లాకు ఈ సింగూరు జలాలను వాడాలని రెండు టిఎంసీలు నలభై వేల ఎకరాలకు ఇవ్వాలని జి.ఓ. ఇచ్చినప్పటికీ కూడా, అది కార్యరూపం దాల్చకపోతే మరి ఇన్ని సంవత్సరాల తరువాత, 20 సంవత్సరాల తరువాత ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతనే, ఆ రెండు టిఎంసీలు 1980 లో ఇచ్చిన హామీ మేరకు, ప్రభుత్వం ఇచ్చిన జీ.ఓ. మేరకు ఆ నలభై వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చే విధంగా ప్రణాళికలు తయారు చేసి, ఈ ప్రతిపాదనలు సిద్ధం చేసి, టెండర్లు పిలిచి, భూసేకరణ చేసి కార్యక్రమాలు జరుగుతున్న వాస్తవాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అదేవిధంగా త్రాగునీటి అవసరాల కోసం పాయింట్ 7 టిఎంసీ, దాదాపు మెదక్ జిల్లాలో 4 మేజర్ నియోజకవర్గాలకు.. ఆ నియోజకవర్గాల పేర్లున్నాయి. గజ్వేలు, మిగతా ప్రాంతాలకు కూడా నీళ్లు ఇచ్చేందుకు జీ.ఓ. కూడా ఇష్యూ చేసాము.

ఉ.9.40

ఇప్పుడు ఈ కెనాల్స్ విషయంలో ఈ రెండు టిఎంసీల నీళ్లు 40 వేల ఎకరాలకు నీళ్లిచ్చే కార్యక్రమం వివిధ దశలలో ఉంది. అదేవిధంగా, నిజంసాగర్ ఆయకట్టుకు పూర్తిస్థాయిలో ఇప్పుడున్న ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీళ్లు ఇవ్వడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆధునికీకరణ కార్యక్రమాలు చేపట్టింది. ఇందులో

భాగంగా మరి బడ్జెట్లో కేవలం కొద్దిపాటి డబ్బే కేటాయించారని చెబుతున్నారు. ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఈ ఆధునికీకరణ కార్యక్రమం పూర్తిచేయాలనే తలంపుతో కార్యక్రమాలు జరుగుతున్నాయి.

శ్రీ మండవ వెంకటేశ్వరరావు : రెండవ ప్రశ్న వదిలిపెట్టారు సార్.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : తరువాత ఇంకొక విషయం గౌరవసభ్యులు ప్రస్తావించారు. అది ఈ సింగూరుకు సంబంధించిన maintenance of various levels, జి.ఓ ఏదైతే ఉందో, దీనిని పరిశీలిస్తారా? మోడిఫైచేస్తారా? అనేది.. ఈ అంశం గతంలోనే ఈ ప్రభుత్వం దాని మీద దృష్టిసారించింది. ఇప్పటికే హైదరాబాద్ మెట్రో వాళ్లతో, ఇంజనీరింగ్ అధికారులతో, ఎక్స్‌పర్ట్స్‌తో, హైడ్రాలజిస్ట్‌లతో సమావేశాలు ఏర్పాటు చేశాము. దానికి అనుకూలంగా వెంటనే ఒక నిర్ణయం తీసుకునే అవకాశముందని మాత్రం నేను సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

(ఈ సందర్భంలో " మా ప్రశ్నకు సమాధానం రాలేదని" గౌరవ సభ్యులు శ్రీ మండవ వెంకటేశ్వరరావుగారి నుండి సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : వెంకటేశ్వరరావుగారూ..

శ్రీ మండవ వెంకటేశ్వరరావు :అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారంటే లేదన్నారు సార్.. అది మంత్రిగారు కమిటవుతున్నారా? లేక ఇక్కడ మెదక్ జిల్లాగాని, నిజామాబాద్ జిల్లాకు సంబంధించిన శాసనసభ్యులున్నారు, వాళ్లందరూ.. మరి దానిని ఎండార్స్ చేస్తున్నారా అని నేను అడుగుతున్నాను. ఎందుకంటే, కృష్ణారెడ్డిగారు కూడా చెప్పినారు, ఇక్కడ అందరూ కూడా బయటకు వెళ్లినట్లున్నారు, స్పష్టంగా చెప్పినారు సార్. ఎందుకంటే ఈ ప్రశ్న, ఫేజ్-1, ఫేజ్-2 వచ్చింది కాబట్టి, సింగూరులో నుంచి నీళ్లు నిజాంసాగర్‌కి మెదక్‌కి ఇస్తున్నామని, తరువాత ఎక్స్‌ట్రా పైపులైన్లు వేయకుండా, ఇప్పుడేం చేసారంటే, దానిని అక్కడ ప్రక్కన పెట్టి, వేరే పైపులైన్లతోటి ఈ ఇచ్చిన 6 టిఎంసీలను ప్రక్క మునిసిపాలిటీలకు మీరు సప్లై చేయించడానికి పైపులైన్లుగాని ఆర్డర్ ఇచ్చినటువంటి మాట వాస్తవమా? కనీసం మాకు వచ్చే నీళ్లు రాకుండా మళ్లీ మీరు extend చేస్తున్నారు.

(ఈ సందర్భంలో తమకు అవకాశమివ్వాల్సిందిగా గౌరవ సభ్యులు శ్రీ పి. శ్రీనివాసరెడ్డిగారు గౌరవ సభాపతిగారిని అభ్యర్థించసాగారు)

మిస్టర్ స్పీకర్ : శ్రీనివాసరెడ్డిగారు..

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు వారు చెప్పారు, మేం త్రాగునీటి కోసం ఎప్పుడు కూడా వ్యతిరేకం కాదు. ఎందుకంటే, గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీ ఇక్కడుంది. గౌరవ సభ్యులు కృష్ణారెడ్డిగారు చెప్పారు గాని, ఈ వార్త పేపర్లో నిజామాబాద్, మెదక్ జిల్లాల అవసరాలు పూర్తిగా తీర్చడానికి సింగూరు నీటినే వినియోగిస్తామని చెప్పి చెప్పారు. వారు చెప్పినటువంటి హామీని అడుగుతున్నాం అధ్యక్షా, ఎందుకంటే, కృష్ణానది నుండి రెండు పైపులైన్ల ద్వారా దాదాపు 250 ఎంజిడీల నీరు హైదరాబాద్

జంటనగరాలకు వస్తున్నందున, కనీసం అక్కడున్నటువంటి నీటిని మాకిచ్చినట్లయితే, మేం సాగు చేసుకోవడానికి అవకాశముంటుంది. గౌరవ మంత్రిగారు.. సంతోషం అధ్యక్షా వారు ఒప్పుకున్నారు, ఎప్పుడు కూడా 2 లక్షల 31 వేల ఎకరాలకు నీరు అందించలేమని వాస్తవాన్ని ఒప్పుకున్నారు. వారు నీళ్లు విడుదల చేశామన్నారు అధ్యక్షా, చేశారధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వం హయంలో విడుదల చేశాము, కాని రబీ సీజన్లో వేసుకునేటువంటి లక్షాడెబ్బై వేలు, లక్షాముప్పయి వేలు ఎకరాలకు ఇచ్చాం. నేనడుగుతున్న పూర్తి ప్రశ్న అధ్యక్షా, రైతు హక్కు.సార్ ఖరీఫ్ సీజన్, జూన్, జులై, ఆగస్టు మాసాల్లో మాకు అక్కడ నీళ్లు లేవు సార్, ఎందుకంటే, మంజీర నది నుండి మాకు రావాలి, మంజీరాకు సింగూరు ఉంది కాబట్టి, సింగూరుకు మంజీరాకు మధ్యన క్యాచ్‌మెంట్ వచ్చిన వర్షమే మాకు దిక్కు.. దానితోటే నాట్లేసుకుంటాం. కాని, మేజర్ రివర్ యొక్క ఫ్లో మాకు రాదు. దానికి జూన్, జులై, ఆగస్టు మాసాల్లో వచ్చినటువంటి నీటి ద్వారా నట్లేసుకుంటాం తప్పితే.. నేనడుగుతున్నా.. వివరాలు నా దగ్గర ఉన్నాయి. 1992 నుంచీ.. ఎప్పుడైతే గేట్లు మొత్తం పెట్టారో1992లో, 1992 నుంచి ఎప్పుడు కూడా ఖరీఫ్‌లో జూన్, జులై, ఆగస్టు మాసాల్లో ఎప్పుడు వదిలిపెట్టలేదు, సర్‌ప్లస్ అయితే వదిలిపెట్టారు. సింగూరు నిండిన తరువాత వదిలిపెట్టాలి తప్పితే, నిజాంసాగర్ రైతాంగం యొక్క అవసరాల కోసము ఉన్నటువంటి నీటిలో నుంచి వదిలిపెట్టలేదు. వదిలిపెట్టకపోవడం వల్ల, జూన్, జులై, ఆగస్టు మాసాల్లో మేం తీవ్రంగానష్టపోతున్నాం. అదేవిధంగా, వారిప్పుడు చెప్పారు, సాగు నీటి అవసరాల కోసం నీళ్లు వదలడానికి అనుమానం వ్యక్తపరిచారు. 70 వేల ఎకరాలు, మరొక ప్రక్కన కరువు ఉంది, ఆ 70 వేల ఎకరాలు నిజామాబాద్, బోధన్ పట్టణాల త్రాగునీటి అవసరాలు వీటన్నింటినీ కలుపుకొని దాని కోసమని.. (ఈ సందర్భంలో మైక్ కట్ అయ్యింది)

శ్రీపొన్నాల లక్ష్మయ్య : గౌరవ సభ్యులు శ్రీ మండవ వెంకటేశ్వరరావుగారు, అడిషనల్ పైపులైన్లు వేస్తున్నారా అని అడిగారు, ఇది వాస్తవం కాదు. నేను చెప్పాను, .7 TMC గజ్వేల్, తరువాత మిగతా నాలుగు నియోజక వర్గాలలో సిపిడబ్ల్యుఎస్ స్కీము కోసం కేటాయించడం మాత్రమే జరిగింది. హైదరాబాద్ మెట్రోకు ప్రస్తుతం ఉన్న పైపు లైన్ల ద్వారానే నీటి సరఫరా జరుగుతున్నది, క్రొత్త పైపులైను వేయడం లేదు.

శ్రీ మండవ వెంకటేశ్వరరావు : ప్రక్కన ఉన్న నియోజకవర్గాలు, మున్సిపాలిటీల గురించి చెప్పండి.

మిస్టర్ స్పీకర్ : అదేకదా చెప్పింది, .7 TMC చెప్పారు.

SRI PONNALA LAKSHMAIAH: I will verify and get back to you. They are very specific. I will verify the fact. I will discuss with them if necessary and I will pass on the information.

తరువాత పోచారం శ్రీనివాసరెడ్డిగారు ఖరీఫ్‌లో వాటరు కావాలని, నారుమళ్లు వేసుకుంటున్నారు అనే మాట చెబుతూ ఖరీఫ్‌లో నీళ్లు విడుదల చేస్తారా అన్నారు. నీటి లభ్యత, నీటి రాక, ఈ రెండింటిని చూసి మాత్రమే నీళ్లు విడుదల చేస్తారు గాని, మరి ఖరీఫ్‌లో వేసుకుంటామంటే.. నీళ్లు లేనప్పుడు విడుదల చేసే అవకాశం ఉండదు. అందుకే 8 టింఎంసీల నీళ్లు సింగూరు నుంచి విడుదల చేయడానికి సింగూరులో మినిమమ్ లెవల్స్ కంటే పైన వచ్చిన నీటిని మాత్రమే విడుదల చేసే అవకాశమున్న నేపథ్యంలో, ఆ నీరు ఎప్పుడు

వచ్చేది ఇదమిద్ధంగా నేనిప్పటికిప్పుడే ఖరీఫ్‌లో రావాలి అనిగాని, వస్తుంది అని గాని చెప్పలేను కాబట్టి, వచ్చినప్పుడు తప్పనిసరిగా 8 టిఎంసీల నీటిని విడుదల చేయడానికి తప్పనిసరిగా ప్రభుత్వం ఆలోచన చేస్తుంది.

(ఈ సందర్భంలో గౌరవ ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుండి సభకు అంతరాయం)
(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ హనుమంత్ షిండే మరియు శ్రీ పి.శ్రీనివాసరెడ్డిగార్లు తమ సీట్లను విడచి, గౌరవ సభాపతి పోడియం వద్దకు వచ్చుటకు ప్రయత్నిస్తున్నారు)

MR.SPEAKER: Shinde garu please take your seat.

శ్రీ పీడిక రాజన్న దొర (సాలూరు): అధ్యక్షా, మనకు తెలుసు ఈరోజు ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఎంత ప్రాముఖ్యతినిస్తుందో, అలాగే ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో, గిరిజన ప్రాంతంలో విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారు.

(అంతరాయం కొనసాగింది)

MR.SPEAKER: Question is over, Please take your seat.

(ఈ సందర్భంలో గౌరవ ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుండి సభకు తీవ్ర అంతరాయం కలిగింది, శ్రీ హనుమంత్ షిండే మరియు శ్రీ పి.శ్రీనివాసరెడ్డిగార్లు స్పీకర్ పోడియం వద్దకు దుసుకొనివచ్చారు)

మిస్టర్ స్పీకర్ : మంత్రిగారు స్పెసిఫిక్‌గా చెప్పారు. If required, he will ask for your advice and take it. Please take your seat. You cannot go on wasting the time of the House. It is not correct.

(అంతరాయం కొనసాగింది)

The House is adjourned for 15 minutes.

(Then the House adjourned at 9.48 a.m.)

(The House re-assembled at 10.25 A.M with the Hon'ble Speaker in the Chair)

(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీమతి డి.అనసూయ, శ్రీ మండవ వెంకటేశ్వరరావు, హన్మంత్ షిండే తదితరులు పోడియం వద్దనే బైఠాయించారు)

(శ్రీ టి.హరీష్‌రావు పోడియం వద్దకు వచ్చారు)

శ్రీ టి. హరీష్‌రావుః- అధ్యక్షా, సింగూరు గురించి..........................

MR.SPEAKER:- Please go back to your seats. We cannot run the House like this. Ask your Members to go back. This is not the way to run the House. I cannot run the House like this. I will be adjourning the House if this is the way you want to function. I am sorry I cannot help it. I will have to adjourn the House. Now please go back to your seats.

శ్రీ గంపా గోవర్ధన్ః - మంత్రిగారు అష్యూరెన్స్ ఇస్తే పోడియం దగ్గరున్న టి.డి.పి సభ్యులు వెనక్కు వస్తారు.

మిస్టర్ స్పీకర్ః- అన్ని ప్రశ్నలు ముఖ్యమైనవే. We cannot take the House for ransom.

(టి.డి.పి సభ్యులు మినిస్టర్ గారిని అష్యూరెన్స్ గురించి అడగమని కోరసాగారు)

డా. కె. రోశయ్యః- అధ్యక్షా, సభ్యులు మినిస్టర్ గారిని అష్యూరెన్స్ అడగమని చెబుతున్నారు. ఆ మాట మీలో ఒక్కరు లేచి అడిగితే మినిస్టర్ గార్కి వినబడుతుంది. తద్వారా దాని మీద వారు స్పందించడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా కాకుండా మీరు ఒక్కసారిగా నలుగురు, అయిదుగురు లేచి మినిస్టర్ గారిని అడగమంటే దీనివల్ల సభా సమయం వృథా కావడం, డైవర్షన్ తప్ప ఇంకేమీ ఉండదు.

అధ్యక్షా, నేను తమరి ద్వారా మిత్రులకు మనవి చేసేదేమిటంటే క్వశ్చన్ అవర్‌లో గంట కంటే ఎక్కువ సమయం తీసుకొని దాని మీద అనుబంధ ప్రశ్నలతో మా డిమాండ్లను మీరు అంగీకరించాలి లేని పక్షంలో మేం సభను సజావుగా జరగనివ్వం అంటే ఎలా?

శ్రీ టి. హరీష్ రావుః- ఇది మా డిమాండ్ కాదు సార్. ముఖ్యమంత్రి గారు చెప్పిందే.

డా. కె. రోశయ్యః - హరీష్ రావు గారూ, ముఖ్యమంత్రి గారిని అడుగుదాం, తప్పేం లేదు. ముఖ్యమంత్రి గారు రేపు వస్తారు కనుక వారినే అడగడం బాగుంటుంది. కాని అలా కాకుండా సభా కార్యక్రమాలను మేం జరగనివ్వమని ఈ విధంగా మీరు అడ్డుకోవడం పద్ధతి కాదు.

నేను శాసన సభ మొదటి రోజు సమావేశమైనప్పటి నుంచి సభ్యులను పదే పదే రిక్వెస్ట్ చేసేదేమంటే సభా కార్యక్రమాలను నిబంధనల ప్రకారం నడుపుకుందాం, దయచేసి సహకరించండి, ఫలానా సబ్జెక్ట్ ఫలానా రోజున డిస్కషన్ చేసుకుందామని మీరంటే మేమేదైనా ఇంతవరకు కాదన్నామా ప్రతిపక్ష సభ్యులుగా మీరే

చెప్పండి. మీరు నలుగురూ కూర్చుని మిగతా అపోజిషన్ పార్టీ వాళ్లతో కూడా కో-ఆర్డినేట్ చేయండి. మీరు తెల్ల కాగితం తీసుకొని ఏయే రోజుల్లో ఏ అంశాలను చర్చిద్దామనేది రాసి పెట్టండి. ఒకవేళ ఈ విధానంలో కూడా అవసరాన్ని బట్టి సమస్యలు చర్చించే విషయంలో మార్చుకోవలసి వస్తే మీరు ప్రయారిటీస్‌ను మార్చుకోండి. మాకేం అభ్యంతరం లేదు. కాకపోతే ప్రభుత్వానికి కావలసినదల్లా రేపు ఫలానా సమస్యపైన చర్చ వస్తుందని ఇరవై నాలుగు గంటల ముందు తెలిస్తే వాటికి కావలసిన ప్రిపరేషన్‌తో మేం వస్తాం. ప్రజా సమస్యలను చర్చిద్దాం. ప్రజలందరూ సభవైపు గంపెడు ఆశలతో చూస్తున్నారు. ప్రజా సమస్యల మీద చర్చలు లేకుండా మనం వాద ప్రతివాదనలు చేసుకుని లక్షల రూపాయల ప్రజా ధనాన్ని ప్రతి రోజు సభను నడిపేందుకు వెచ్చించడం మాకు, మీకు ఇంకా ఏ ఒక్క సభ్యుడికి కూడా గౌరవ ప్రదం కాదు.

శ్రీ యం . నర్సింహులుః - ఏంటండీ ఈ ఉపన్యాసం, ఎట్లా డైవర్ట్ చేస్తున్నారు?

ఉ. 10.30

(ప్రతిపక్షపార్టీ సభ్యులైన సర్వశ్రీ మోత్కుపల్లి నరసింహులు, గాలి ముద్దుకృష్ణమనాయుడు, మండవ వెంకటేశ్వరరావు, దూళిపాల నరేంద్రకుమార్, ఎర్రబెల్లి దయాకర్ రావు తదితరులు నిజామాబాద్ జిల్లా త్రాగు నీటి సమస్యపై మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని నినాదాలు చేయగా)

(అంతరాయం)

శ్రీ కె.రోశయ్య: సార్, ఇలాంటి ఒక్క మెంబర్ సభలో వుంటేచాలు, సభ భ్రష్టు పట్టడానికి. ఒక్కరుంటే చాలు.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు(నగరి): మీరు మాట్లాడుతున్నారు కదా!

శ్రీ కె.రోశయ్య: నేను పర్మిషన్ తీసుకుని మాట్లాడుతున్నాను. వారు పర్మిషన్ తీసుకోకుండా ఏంటండి ఉపన్యాసం? నేను కూర్చొని నీలాగ అరవడం నేర్చుకోలేదు. ప్రతిదానికి అరవడం నేర్చుకోలేదు.

(అంతరాయం)

తెల్లవారి లేచిన దగ్గర నుంచి అరవడం తప్ప రెండవది నేర్చుకోలేదు. మీరు

(అంతరాయం)

అధ్యక్షా, సభను నిబంధనల ప్రకారంగా నడవనీయండి. నడిపించండి అని కోరుతున్నాను.

(అంతరాయం)

MR.SPEAKER: Please go back to your seats. If you don't go back to your seats, then I will not give the mike. You are not interested in running this House, it is nothing I can do. మీరు ఈ విధంగా సభను డిస్టర్బ్ చేసి నడుపుకోవాలంటే, It is left to you.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు: జిల్లాలో త్రాగునీటి సమస్యపై మాట్లాడాలని అడుగుతున్నారు సార్, సభ్యులకు మైక్ ఇవ్వండి.

MR.SPEAKER: Please take your seats. I will not give the mike, if your Members are in the well. I will not give the mike, if you disturb the House like this. Mike will not be given to them who disturb the House. Go and sit down, I will not give an opportunity. A Is this the way you want to run the House? నేను ఏమి చేయడానికి లేదండి.్క you don't want this House to function, నేను చేసేది ఏమి లేదు. ఈ విధంగా ప్రతిరోజు ఏదో ఒక అంశంపైన హౌజ్‌ను స్టాల్ చేసేది మంచి పద్ధతి కాదు. If you cannot control your Members, it is very difficult to run the House. I am appealing once more. I will be adjourning the House. I am telling you. I will be adjourning the House. I cannot run the House like this. If you are not interested in running the House, we cannot run the House like this.

(అంతరాయం)

ఈ విధంగా అయితే హౌస్ సజావుగా జరగదండి. We cannot run the House like this. Please take your seat first. ఏ విధంగా మనం హౌస్ నడుపుకోవాలనేటటువంటి ఆలోచనను చేసుకో వాలి. ప్రతి ఒక్కరికి ఇంపార్టెన్స్ వుంటుంది. సబ్జెక్టు పైన ఇంపార్టెన్స్ మీకు, మీ క్వశ్చన్‌కు ప్రభుత్వం నుండి సరైన సమాధానం రానప్పుడు, మీరు ప్రొటెస్ట్ చేసి సభ బయటకు పోండి. Let the question hour or other functions over. క్వశ్చన్ అవర్‌లో ప్రొటెస్ట్ లేకున్నా కూడా, We are having that opportunity. ఇట్లా హౌస్ ను స్టాల్ చేసి, మనం ప్రజా సమస్యలను చర్చించుకోకపోవడం, it is very difficult. One person from Opposition Party, Venkateswara Rao garu.

శ్రీ మండవ వెంకటేశ్వరరావు: అధ్యక్షా, మేము ఎందుకు ఇంత ఆవేదన చెందాల్సి వచ్చిందోననేది ఒక సారి తమరు గ్రహించండి. ముఖ్యమంత్రి గారు ఇచ్చినటువంటి హామీనే సభలో మంత్రిగారు ''లేదండి'' అని చెప్పినటువంటి సందర్భం వుంటే, ఇంక మేమేమి చేయాలి. రెండవది, ఇంకా ఆయన చెప్పినట్లు, ఈ రెండు జిల్లాలకే లేదంటే, రంగారెడ్డి జిల్లాకు కూడా నీళ్లు ఇస్తామని చెప్పినటువంటి స్టేట్‌మెంట్‌ను కూడా మీముందు ఉంచుతున్నాను. ఎందుకంటే సభ్యులందరు కూడా ఒకసారి ఆలోచన చేయాలని నేను కోరుతున్నాను. కృష్ణా నుంచి గానీ, గోదావరి నుంచి గానీ నీళ్లు కావాలని వున్నవాటిని ఎత్తుకెళ్లినటువంటి సందర్భంలో, వున్నటువంటి చిన్న మంజీరా నది నుంచి దాదాపు 54 టి.ఎం.సి.ల నుంచి 10 టి.ఎం.సి.లకు పడిపోయినటువంటి, నిజామా బాద్ జిల్లా యొక్క ఆర్తనాదాల్ని మీరు అర్థం చేసుకోలేకపోతే ఎట్లా? అలాగే ముఖ్యమంత్రిగారే ఇస్తామని చెప్పిన టువంటి హామీని అమలు చేయమని, లేకపోతే, జి.వో.లు 90, 2500 కాలపరిమితి అయిపోను వచ్చింది. తరు వాత వాటిని ముఖ్యమంత్రిగారిచ్చినటువంటి హామీ మేరకు సవరిస్తామనే విధంగా మంత్రిగారిని సభలో ఒక మాట చెప్పమనండి. ఒక మాట చెప్పమని మేము అడుగుతున్నాం.

మిస్టర్ స్పీకర్: ఒక నిమిషమండి. నేను వినినంతవరకు ఏమిటంటే, It is under consideration. త్వరగా మేము నిర్ణయం తీసుకుంటామని మినిస్టర్ గారు చెప్పారు. నేను విన్నాను. మీరు వినలేదంటే, Minister garu, would you like to react?

(అంతరాయం)

శ్రీ మండవ వెంకటేశ్వరరావు: అధ్యక్షా, మా భయమేమిటంటే, సవరిస్తామంటే, రంగారెడ్డి జిల్లాకు ఏమైనా సవరిస్తారేమో నని భయంగా వుంది.

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు సవరిస్తామని మినిస్టర్ గారు చెప్పారు. ఏమి సవరిస్తారనేది, That is a different issue. మీతో మాట్లాడి సవరిస్తామని చెప్పారు. నేనదేమిటంటే, ప్రభుత్వం, మాట్లాడి సవరిస్తామని చెప్పింది. మీ సలహాలు తీసుకుని సవరిస్తామని చెప్పారు. ఇంక దానిపైన ఇంతకంటే నన్నేమి చేయమంటారు? ఏ విధంగా సవరిస్తారు, ఎట్లా సవరిస్తారంటే, నేనేమి చెప్పేది?

శ్రీ మండవ వెంకటేశ్వరరావు: అధ్యక్షా, ఇంకొక ఆవేదన మాదేమిటంటే, మీ ఆదేశాల ప్రకారం తొంద రగా మీటింగ్ ఏర్పాటు చేస్తామని చెప్పిన తరువాత, 16వ తేది, 17వ తేది గడువు దాటిపోయింది, ఇంతవరకు మీటింగ్ ఏర్పాటు చేయలేదు.

మిస్టర్ స్పీకర్: ఒక నిమిషం. I will answer that. ప్రస్తుతం ప్రిన్సిపల్ సెక్రటరీ గారు అధికార పని నిమిత్తం ఢిల్లీ వెళ్లారని మినిస్టర్ గారు వచ్చి నాతో చెప్పారు. మళ్లీ మీటింగ్ ఎప్పుడనేది ఫేవరబుల్ డేట్ ఫిక్స్ అప్ చేసి చెబుతానని కూడా వారు నాతో చెప్పడం జరిగింది. He has communicated to me. ఆ మెంబర్ గారు నన్ను అడిగితే, నేను వారికి ఇప్పటికే చెప్పడం కూడా జరిగింది. ప్రిన్సిపల్ సెక్రటరీగారు కరువు నిమిత్తం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీటింగ్ నిమిత్తం ముందుగానే ఏర్పాటుచేసుకున్న కార్యక్రమం ప్రకారం నాలుగైదురో జులు అక్కడ వుండే విధంగా వారు అక్కడకు వెళ్లడం జరిగిందని, వారు అందుబాటులో లేరని, అధికారులతో కలిసి మీటింగ్ ఏర్పాటు చేసుకున్నట్లైతే బాగుంటుందని, ఆ విధంగా అధికారులు లేనట్లైతే దానికి అర్థం వుండదు. తదుపరి అధికారులు అందుబాటులో వున్నప్పుడు డేట్ ఫిక్స్ చేసి 21వ తేదీ తరువాత మీటింగ్ ఏర్పాటు చేసి, సమాచారం అందించడం జరుగుతుందని వివరంగా మంత్రిగారు నా దృష్టికి తీసుకువచ్చారు. అదే సమాచారాన్ని సభలో మీకు తెలియజేయడం కూడా జరిగింది.

శ్రీ కె. హరీశ్వర్ రెడ్డి: సార్, మీద్వారా మంత్రిగారిని ఆ మాట చెప్పమని చెప్పండి.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు మీరేమంటారు, Minister garu you would like to react?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, నేను నా సమాధానంలోనే ఈ ప్రశ్న ఉత్పన్నం కాకముందే, ఆ జి.వో. సవరణ గురించి ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అధికారులతో, హైడ్రాలజి డిపార్టుమెంట్ అధికా రులతో, నీటి పారుదల శాఖాధికారులతో, తరువాత ఇంజనీరింగ్ అధికారులతో చర్చిస్తున్నాం. సమీక్షిస్తున్నాం, దాని తరువాత ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం వుందని చెప్పడం జరిగింది. రెండవ విషయం, త్రాగు నీటి అవసరాల గురించి, ఇక్కడ నీళ్లు విడుదల చేయాలనే ఉద్దేశంతో వాళ్లు అక్కడ కూర్చున్నారు, ఇక్కడ నీళ్లు అడిగారు. కానీ, నిజాం సాగర్ ప్రాజెక్టునుంచి జూలై 15వ తేదీనాడే, అలీసాగర్‌కు, బెలాల్‌కు, బోధన్, నిజా మాబాద్ పట్టణాలకు త్రాగునీటి అవసరాల గురించి 328 యం.సి.ల నీళ్లను విడుదల చేయడం జరిగింది. ఈ నీటి నిల్వ సుమారు వంద రోజుల వరకు సరిపోతుందనేది మన అధికారులు చెబుతున్నారు. దీనితోపాటు, తగి లేపల్లి గ్రామం వెల్ధి మండలానికి ఆర్.డబ్ల్యు.యస్. స్కీమ్ క్రింద కావల్సిన 15 యం.సి. క్యూసెక్కుల నీటిని కూడా విడుదల చేయడం జరిగింది. ఇది కూడా వంద రోజుల త్రాగునీటి అవసరాలను తీరుస్తుంది. ఇది గాకుండా, వచ్చే రోజుల్లో నిజాంసాగర్ జలాశయానికి నీరు రాకపోయినా, వున్న నీటి నిల్వలతో మరో రెండు వందల నుంచి రెండు వందల యాభై రోజుల వరకు త్రాగు నీటి అవసరాలను తీర్చడానికి వున్న వాస్తవాన్ని

ఇక్కడ మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. తరువాత జి.వో.ల విషయాన్ని నేను ఇంతకు ముందే చెప్పాను.

మిస్టర్ స్పీకర్: ఏందండి ఇది. What is this? I think it is enough. We had enough.

శ్రీ టి.హరీష్‌రావు: సార్, మీద్వారా మంత్రిగారిని మీటింగ్ పెడతామని చెప్పమని చెప్పండి.

మిస్టర్ స్పీకర్: సభ్యులు అడిగిన విధంగా మీటింగ్ అంట పెట్టండి. You have a meeting with them.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: తప్పనిసరిగా మీటింగ్ ఏర్పాటు చేస్తాం. నో ప్రాబ్లమ్.

మిస్టర్ స్పీకర్: మీటింగ్ పెడతామని మంత్రి గారు చెప్పారు. నెక్స్ట్ క్వశ్చన్ నెంబర్: 48 (164).

శ్రీ మోత్కుపల్లి నరసింహులు: మీరు చెప్పారు సార్, మంత్రిగారిని చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారు చెప్పారు. నేను చెప్పానంటే, అది డైరెక్షన్. Once I said, It is a direction to the Government.

## గిరిజన ప్రాంతాలలోని ప్రభుత్వ కళాశాలల్లో బోధనా సిబ్బంది

ప్రశ్న నెం.164(48)

శ్రీ పీడిక రాజన్న దొర – గౌరవనీయులైన సెకండరీ విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేసారాః

అ) ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అనేక లెక్చరర్ పదవులను తగ్గించిన విషయం వాస్తవమేనాద?

ఆ) విజయనగరం జిల్లా, సాలూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ జూనియరు కళాశాలలో విద్యార్థులు తక్కువగా ఉన్నారనే సాకుతో బోధన సిబ్బంది పదవులను తగ్గించిన విషయం కూడా వాస్తవమేనా?

ఇ) గిరిజన ప్రాంతాలలోని ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్యకు దామాషాలో తగినంత మంది బోధనా సిబ్బందిని నిర్వహించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**సెకండరీ విద్యా శాఖ మంత్రి (శ్రీ డి . మాణిక్య వరప్రసాదరావు):**

అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) కోర్టు వ్యాజ్యం వల్ల, రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అనేక జూనియర్ లెక్చరర్ల పదవులు ఖాళీగా ఉన్నాయి. అయితే, సదరు ఖాళీపదవులలో 2001 నుండి కాంట్రాక్టు సిబ్బందిని నియోగించడమవుతున్నది.

(అంతరాయం కొనసాగింది)

శ్రీ పీడిక రాజన్న దొర : అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు నేనడిగిన అంశానికి లేదండీ, లేదండీ, కోర్టు వ్యాజ్యంలో ఉందని చెప్పారు.

అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు, మొదటి ప్రశ్నకు, రెండవ ప్రశ్నకు మరియు మూడవ ప్రశ్నకు లేదండి, లేదండి, తరువాత కోర్టు వ్యాజ్యం వల్ల, రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అనేక జూనియర్ లెక్చరర్ల పోస్టులను భర్తీ చేయలేమని చెప్పారు. నిజంగా మొదటి, రెండవ ప్రశ్నలకు లేదండి, లేదండి అనేటటు వంటి మంత్రి గారి సమాధానం సరైనది కాదని తమరికి విన్నవించుకుంటున్నాను. ఎందుకంటే, రాష్ట్రంలోనే ఇప్ప టికే సుమారు నూరు మంది లెక్చరర్స్‌ను అక్కడ విద్యార్థులు లేరనో, రేషనలైజేషననో, క్రొత్త కాలేజీలకు డైవర్ట్ చేయడానికనో వాళ్లకు స్థానచలనం కల్గిస్తున్నారు. లెక్చరర్స్‌ను మారుస్తున్నారు. అటువంటి వాటిల్లో నా నియోజ కవర్గంలో మూడు కాలేజీలు వున్నాయి. అదే విధంగా మా జిల్లాలో ఇంకా కొన్ని కాలేజీలు కూడా వున్నాయి. అందులోని అంశాలన్నింటిని ఇప్పుడు సమయాభావం వల్ల చర్చించుకోలేము కాబట్టి ఒకే ఒక కాలేజీ గురించి తమరి ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. మా సాలూరు నియోజకవర్గంలోని సాలూరు పట్టణంలోని జూనియర్ కాలేజీలో ఇంగ్లీష్ సబ్జెక్టు నందు మూడు పోస్టులుంటే, అందులో ఒక పోస్టును ఇప్పటికే షిఫ్ట్ చేసారు. ఇంకా వున్న రెండు పోస్టుల్లో ఒకటి రెగ్యులర్, మరొకటి కాంట్రాక్టు బేసిస్‌లో లెక్చరర్లు అక్కడ పని చేస్తున్నారు. తెలుగు సబ్జెక్టుకు ఆ కాలేజీలో బోధించడానికి ఎవరూ లేరు. ఆ విషయాన్ని గురించి మేము అడిగితే, ఇంకో పోస్టును అదనంగా కాంట్రాక్టు బేసిస్‌లో లెక్చరర్‌ను నియమించారు. అలాగే సివిక్స్ సబ్జెక్టునందు ఒక లెక్చరరే బోధిస్తున్నాడు. ఇంకో లెక్చరర్ గురించి మేము అడిగితే ఇవ్వడం లేదు. అదే విధంగా ఎకనామిక్స్ సబ్జెక్టు నందు కూడా అదే పరిస్థితి కొనసాగుతుంది. ఈ విధంగా ప్రభుత్వం మంజూరు చేసిన పోస్టుల్లోనే, అక్కడ విద్యార్థులు లేరనో, రేషనలైజేషన్ అనో, కన్వర్షన్ అనో, షిఫ్టింగ్ అనో, ఏదో ఒక విధమైన కారణాలతో, ఒక కాలేజి నుండి మరొక కాలేజికి లెక్చరర్లను షిఫ్ట్, డైవర్ట్ చేస్తున్నారు. ఇంకొకటి జరుగుతున్నదేమిటంటే, అక్కడ విద్యార్థుల తల్లి దండ్రులు భయపడుతున్నారు. దేనికంటే, కాలేజీలో లెక్చరర్ల కొరత వుంది కాబట్టి, ఆ గవర్నమెంట్ కాలేజీకి పిల్లల్ని పంపితే, చదువురాదనే కారణంతో, వారి పిల్లలను తల్లిదండ్రులు ప్రైవేట్ కాలేజీలకు పంపుతున్నారు. అధి కారులేమో, కాలేజీలో విద్యార్థుల సంఖ్య తక్కువగా వున్నది కాబట్టి లెక్చరర్స్ ఇక్కడ ఎందుకని, వేరే చోటికి వారిని పంపుతున్నారు. దీనివల్ల అపోహాలు వస్తున్నాయి. చివరకు కాలేజి అక్కడ వుంటుందా వుండదా అనేటటువంటి ఆలోచనలో ప్రజలు వున్నారు. ఇంకొకటి ఏమిటంటే, కాంట్రాక్టు లెక్చరర్ల విషయంలో రాష్ట్రస్థాయిలో ఎక్కడి నుండో అక్కడకు తీసుకుని వచ్చి, ఉదాహరణకు ఎక్కడో ఏలూరు నుండి సాలూరుకు కాంట్రాక్టు లెక్చరర్స్‌ను తీసుకునివస్తున్న సందర్భంలో వారు ఎక్కువ కాలం ఆ కాలేజీల్లో పనిచేయకుండా వేరే అవకాశాలు వస్తున్న నేప థ్యంలో వారు అక్కడ ఇంట్రెస్ట్‌గా పనిచేయకుండా వెళ్లిపోతున్నారు. ఆ విధంగా కాకుండా, అదే లోకల్‌గా, నియో జకవర్గాన్ని గానీ, డివిజన్‌ను గానీ, జిల్లాను గానీ ఒక యూనిట్‌గా తీసుకుని, అక్కడ లభ్యమయ్యే వాళ్లనే కాంట్రాక్టు బేసిస్‌పై లెక్చరర్లుగా తీసుకుంటే, From the availability, the best candidate may be selected. కాబట్టి అక్కడ లోకల్‌గా వున్నవాళ్లనే లెక్చరర్లుగా తీసుకున్నట్లైతే, దగ్గర్లో వుంటారు, అందుబాటులో వుంటారు, ఇంట్రెస్ట్‌గా లెక్చరర్‌గా పనిచేస్తారని, ఎందుకంటే గిరిజన ప్రాంతం కాబట్టి, ప్రభుత్వానికి తెలుసు గ్రామీణ ప్రాంతానికి, గిరిజన ప్రాంతానికి విద్య విషయంలో ప్రత్యేకంగా అధిక ప్రాధాన్యతను ఇస్తుంది కాబట్టి ఈ గిరిజన ప్రాంతాల్లో వున్నటువంటి కాలేజీల్లో ఎక్కువగా లెక్చరర్ల నియామకానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని చెబుతూ, నేను తమరి ద్వారా కొన్ని ప్రశ్నలను గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. మంజూరైన

ఉ.10.40

మంజూరు అయిన లెక్చరర్ పోస్టులు అన్ని జూనియర్ కాలేజిలలో కనీసం కాంట్రాక్టు పద్ధతి మీద అయినా నియామకం చేస్తారా? కాంట్రాక్టు బేసెస్ నియామకం నియోజకవర్గం లేదా జిల్లాను బేసిస్‌గా తీసుకొనే పరిశీలన ఏదైనా వున్నదా? జూనియర్ కాలేజిలు ఎత్తి వేస్తారని అపోహాలు ఎలా తొలగిస్తారు, సాలూరు జూనియర్ కాలేజిలో జిల్లాలో పనిచేస్తున్న కొంతమంది కాంట్రాక్టు లెక్చరర్స్‌ని తిరిగి తీసుకోలేదు, ఎందుకు తీసుకోలేదని మీ ద్వారా విన్నవించుకుంటున్నాను.

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు అన్ని విన్నాను. వారు చెప్పినట్టుగా సబ్జెక్టు లెక్చరర్ కావాలని అన్నారు, ఆ సబ్జెక్టు లెక్చరర్స్‌ను కాంట్రాక్టు బేసెస్ మీద తీసుకోవడం జరుగుతోంది. ఆల్‌రెడి రిక్రూట్‌మెంటు ప్రాసెస్ అయిపోయింది. డ్యూటిలో జాయిన్ అయి వాళ్లు త్వరలోనే పాఠాలు బోధించడానికి వస్తారని మీ ద్వారా తెలియచేస్తున్నాను. లోకల్ పీపుల్‌ను లెక్చరర్‌గా అపాయింట్ చేస్తే బాగుంటుందని ఒక సూచన చేశారు. ఆ సూచన బాగుంది. ఇప్పుడు జరిగిన రిక్రూట్‌మెంటులో మెరిట్ ప్రకారం చేయడం జరిగింది. భవిష్యత్తులో వచ్చే ఖాళీలలో తప్పకుండా లోకల్ పీపుల్‌కి ప్రాధాన్యత ఇస్తామని తెలియచేస్తున్నాను. వారు చెప్పిన మెరిట్ బేసెస్‌లో తీసుకోవడంవల్ల వాళ్లు వేరే జాబ్ వస్తే వెళ్లిపోతున్నారు ఆ తరువాత ఖాళీలు వస్తున్నాయి అందువల్ల లోకల్ పీపుల్‌ని తీసుకోవాలని మంచి సూచన చేశారు. ఆ సూచన పరిగణనలోకి తీసుకొని వచ్చే ఖాళీలలో లోకల్ పీపుల్‌కి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని మీ ద్వారా తెలియచేస్తున్నాను. జూనియర్ కాలేజీలు ఎత్తి వేస్తున్నారని చెబుతున్నారు. అలాంటి ఆంధోళన పడవలసిన అవసరం లేదు. కొత్త జూనియర్ కాలేజీలు కూడా ఇవ్వడం జరుగుతోంది. ఏలాంటి పరిస్థితిల్లో ప్రభుత్వ ఆధీనంలో పనిచేస్తున్న జూనియర్ కాలేజీలు ఏవి కూడా తీసివేయడం జరగదని మీ ద్వార గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఇ.ప్రతాప్‌రెడ్డి(శ్రీశైలం):అధ్యక్షా, కాంట్రాక్టు లెక్చరర్స్‌ని అపాయింటు చేయడంలో ఒకటి, రెండు నెలలు జాప్యం జరుగుతుంది దాని వల్ల వాళ్లు సిలబస్ పూర్తి చేయలేకపోతున్నారు. పిల్లలకు చాలా కష్టంగా వుంది. ఇన్‌టైమ్‌లో ఎందుకు అపాయింటమెంటు చేయలేకపోతున్నారు? వెంటనే ఎందుకు చేయరు? ఎప్పటి లోపల చేస్తారు, తొందరగా చేస్తారా లేదా అని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ చెరుకు ముత్యం రెడ్డి(దొమ్మాట): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్టు జూనియర్ కాలేజిలు జూన్ 15న మొదలు అయితే అగస్టు 15 దాకా, రెండు నెలలు అయిపోయినాయి. మా నియోజకవర్గంలో కొండపాకలో ఉన్న జూనియర్ కాలేజిలో 5గురు పిల్లలు వుంటే వాళ్లు టి.సి.లు తీసుకోని వెళ్లిపోవడం జరిగింది. ఆ కాలేజిని ఎత్తివేస్తారని చెప్పడం జరుగుతుంది. ప్రయివేటు కాలేజిలకు పిల్లలు అంతా వెళ్లిపోతున్నారు. జూన్ 15 లోగా కాంట్రాక్టు లెక్చరర్స్‌ని నియమిస్తారా? సబ్జెక్టు లెక్చరర్స్‌ని మెరిట్ మీద చేస్తున్నారు సంతోషం, కాంట్రాక్టు బేసెస్ మీద తొందరగా వేసి ఆల్ సబ్జెక్ట్సు లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పసుపులేటి బాలరాజు(పాడేరు): అధ్యక్షా, రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజిలలో 4,5 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్స్‌ని రెన్యువల్ చేయకుండా తొలగించి కొత్త వాళ్లతో నియమించడం జరిగింది. ఈ విధంగా తొలగించిన కాంట్రాక్టు లెక్చరర్స్‌లో ఎక్కువ శాతం ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించిన అభ్యర్థులు ఎక్కువగా వున్నారు. వాళ్లు అందరు పి.జి. చదువుకున్నారు, వాళ్లకి మంచి భవిష్యత్తు కల్పించే బాధ్యత మన ప్రభుత్వం మీద వుంది. వీళ్లు వెనుకబడిన చాలా పేద విద్యార్థులు కాబట్టి ఇలాంటి వాళ్లకి అన్యాయం జరుగుతుంది. 4,5 సంవత్సరాలుగా పని చేస్తున ఎస్.సి., ఎస్.టి. అభ్యర్థులను ఒకసారి పునఃపరిశీలించాలని మళ్లీ ఉద్యోగావకాశాలు కల్పించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి.మాణిక్య వరప్రసాదరావు: అధ్యక్షా, ఈ కాంట్రాక్టు లెక్చరర్స్‌ని సరైన టైమ్‌లో అపాయింట్ చేయలేదని చెప్పారు. మొన్న ఎన్నికలవల్ల, రకరకాల కారణాలవల్ల కొంత డిలే అయినది. రాబోయే ఎకడమిక్ సంవత్సరంలో టైమ్ లోపల రిక్రూట్ చేసి ఎకడమిక్ సంవత్సరం ప్రారంభం అయ్యే లోపల కాంట్రాక్టు లెక్చరర్స్‌ని తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా తెలియచేస్తున్నాను. ఈ కాంట్రాక్టు లెక్చరర్స్ అనేది ఎప్పటికప్పుడు రెన్యువల్ చేయడం జరుగుతోంది, అది రెగ్యులర్ అపాయింటుమెంటు కాదు. మెరిట్ ప్రాధాన్యత తీసుకుంటాము లోకల్ రిజర్వేషన్ తప్పకుండా పాటిస్తాము. ఆ రిజర్వేషన్ పాటించి ఎస్.సి., ఎస్.టి. అభ్యర్థులకు తప్పకుండా ఫుల్‌ఫిల్ చేయడం జరుగుతుందని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

## కాకినాడ సమీపాన జాతీయ రహదారి వద్ద బైపాస్ రోడ్డు

ప్రశ్న నెం. 165 (453)

శ్రీ డి.చంద్రశేఖర్‌రెడ్డి (కాకినాడ)– గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) జాతీయ రహదారి నెం .214 పై కాకినాడ దగ్గరలో బైపాస్ రోడ్డును నిర్మించేందుకు ఏవేవి ప్రతిపాదనలు ఉన్నాయా;

ఆ) అయితే, సదరు నిర్మాణంలో జాప్యానికి గల కారణాలు ఏమిటి;

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి ( శ్రీమతి గల్లా అరుణ కుమారి):**

అ) అవునండీ.

ఆ) డిజైను, నిర్మాణం, ఆర్థిక సహాయం, నిర్వహణ, బదలాయింపు ప్రాతిపదిక (డి.బి.ఎఫ్.ఓ.టి) క్రింద పేవ్డ్ షోల్డర్లతో రెండు లైన్ల నుండి నాలుగు లైన్ల వరకు ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని జాతీయ రహదారులను అభివృద్ధి చేయడం కోసం కేంద్ర ప్రభుత్వనౌకాయాన, రోడ్లు, రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ (ఎంఒఎస్ఆర్‌టిహెచ్‌జిఒఐ) ప్రతిపాదించింది అవి (1) జాతీయరహదారి 221 , (విజయవాడ నుండి భద్రాచలం (2) జాతీయరహదారి 214 (దిగమర్రు నుండి ఒంగోలు వరకు (3) జాతీయ రహదారి 214పై కాకినాడకు వర్తింపుచేస్తూ మొత్తం 140 కిలో మీటర్ల పొడవున కత్తిపూడి నుండి దిగమర్రు వరకు జాతీయ రహదారి రీచ్, తదనుసారంగా, మూడోపనికోసం సాధ్యాసాధ్యతల నివేదికను రూపొందించడానికి కేంద్ర

ప్రభుత్వ నౌకాయాన రోడ్లు, రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ బిడ్‌లను ఆహ్వానించింది మెస్సర్స్ ఫీడ్‌బాక్ వెంచర్స్ ప్రైవేటు లిమిటెడుతో సదరు శాఖ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. పని పూర్తి కావడానికి నిర్ణీత కాలపరిమితి 22 వారాలుగా వుంది. కన్సల్టెన్సీ పని పూర్తి అయిన తరువాత, కాకినాడ పట్టణానికి బైపాస్ ఏర్పాటుపై తదుపరి చర్యను ప్రారంభించడమవుతుంది.

శ్రీ డి.చంద్రశేఖరరెడ్డి: అధ్యక్షా, కాకినాడ పట్టణానికి 214 బైపాస్ నిర్మించే ప్రతిపాదనలు ఉన్నాయని మంత్రిగారు చెప్పడం జరిగింది. హైవే 1999లో నిర్మించడం జరిగింది. అప్పుడు అన్నీ మున్సిపాలిటీస్‌కి బైపాస్ చేయడం జరిగింది. కాని కాకినాడ పట్టణానికి వచ్చేటప్పటికి హైవే మెయిన్ రోడ్డులో నుంచి వెళుతుంది. తూర్పుగోదావరి జిల్లాలోవున్న 7 మున్సిపాలిటీలు అలాగే కార్పొరేషన్‌లో వున్న రాజమండ్రికి బైపాస్ వుంది. కాని కాకినాడ పట్టణానికి బైపాస్ లేదు. మొత్తం ట్రాఫిక్ మెయిన్ రోడ్డు మీద నుంచి వెళ్లడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందికి గురౌతున్నారు. కెజి బేసిన్ యాక్టివిటి, ఎస్ఇజడ్ యాక్టివిటి, పెట్రో కెమికల్, కాకినాడ పరిసర ప్రాంతాలలో ఎనెన్ను చేయడం జరిగింది. దానివల్ల ట్రాఫిక్ చాలా ఎక్కువగా పెరిగింది. కాకినాడ పట్టణ ప్రజలు చాలా అసౌకర్యానికి గురౌతున్నారని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. 2003 నుంచి 2009 వరకు చాలా సర్వేలు పూర్తి అయినాయి. 2 సంవత్సరాల క్రితం ఎల్ అండ్ టి వాళ్లు సర్వే చేయడం జరిగింది. అది పోయి మళ్లా కొత్తగా మెస్సర్స్ ఫీడ్‌బాక్ వెంచర్స్ ప్రైవేటు లిమిటెడ్ వారికి సర్వే ఇచ్చామని మంత్రిగారు చెప్పారు. 5 నెలలు మాత్రమే టైమ్ వున్నది 500 కిలోమీటర్లు, ఇప్పటివరకు సర్వే నాకు తెలిసినంతవరకు స్టార్టు కాలేదు. ఈ 5 నెలల్లో సర్వే పూర్తి అవుతుందని నాకు అయితే నమ్మకం లేదు.

ఉ.10.50

అధ్యక్షా, అదేవిధంగా ఇప్పుడు తక్షణం కాకినాడ పోర్ట్ వర్క్ అయితే ఏడిబి రోడ్డు అని చెప్పి ఏషియ డెవలెప్‌మెంట్ బ్యాంక్ సహాయంతో రోడ్డు వేయడం జరిగింది. ఆ రోడ్డును కంటిన్యూ చేస్తూ, కాకినాడలో ఏటూవరం మీదుగా అలాగే 214 జాతీయ రహదారి కలిసే లాగ చెల్లంగ అనే గ్రామము వరకు బైపాస్ రోడ్డు వేస్తే బాగుంటుందని నా సలహా అధ్యక్షా. దయచేసి మంత్రి గారిని మీ ద్వారా రిక్వెస్ట్ చేసేది త్వరగా నేను ప్రతిపాదించిన ఈ బైపాస్ రోడ్డును వేసినట్లయితే టైమ్ బీయింగ్ ట్రాఫిక్ సమస్య తీరుతుందని ఈ సందర్భంగా మీ ద్వారా మంత్రి గారికి తెలియజేసుకుంటున్నాను.

శ్రీమతి గల్లా అరుణకుమారిః అధ్యక్షా, ఈ జాతీయ రహదారి-214 పై కాకినాడ, భీమవరం, అమలాపురంలో బైపాస్ రోడ్డు నిర్మాణానికి డిటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేసే పని మెస్సర్స్ ఎల్ అండ్ టి రాంబోల్ కన్సల్టెన్సీ ఇంగ్లీష్ వారితో అగ్రిమెంట్ చేసుకొని తేదిః26.11.2005 అంటే 6 నెలలలోగా డిపిఆర్ ఇవ్వాలని చెప్పాం. కాని, వారు ఆ గడువులో తేదిః31.05.2006 వరకు పొడగించమని కోరగా అంగీకరించాము. ఈ కన్సల్టెన్సీ వారు డ్రాఫ్ట్ ఫీజిబిలిటి రిపోర్టులో తేదిః16.02.2006 న సమర్పిస్తూ డిపిఆర్ కోసం టైమ్‌లో తేదిః19.10.2006 వరకు పొడగించమని కోరారు. ఈ డ్రాఫ్ట్ ఫీజిబిలిటీ రిపోర్టు పై కొంచెం రిమార్క్స్ కేంద్ర ప్రభుత్వం కోరగా, వాటి రిప్లై పంపగా డిఎఫ్ఆర్ ను తేదిః22.05.2008 నాడు ఇన్‌ప్రిన్స్‌పల్ ఆమోదం తెలిపి డిపిఆర్ ను తయారు చేయమని తెలిపింది. కాని, కన్సల్టెన్సీ వారు టెండరు అగ్రిమెంట్‌లో వున్న రెట్లను వంద శాతం పెంచమని కోరగా కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోలేదు. కార్పొరేషన్‌లోనే డిపిఆర్ ను తయారు చేయాలని కన్సల్టెన్సీని కోరాం. కాని, వారి నుంచి ఇంతవరకు సమాధానం రాలేదు. ఈ సమయంలోనే కేంద్రప్రభుత్వం

డి.బి.ఎఫ్.ఓ.టి లో జాతీయ రహదారులను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఇది కత్తిపూడి నుంచి దిగమర్రు వరకు 140 కిలో మీటర్లను డెవలెప్ చేస్తున్నారు. అందులో కాకినాడ బైపాస్ రోడ్డు వుంది. ఈ పనిపై డ్రాఫ్ట్ ఫీజిబిలిటి రిపోర్టు తయారు చేయడానికి మెస్సర్స్ ఫీడ్‌బాక్ వెంచర్స్ ప్రైవేటు లిమిటెడ్ వారితో కేంద్రప్రభుత్వం తేదిః09.07.2009 న అగ్రిమెంట్ చేసుకున్నది. ఇది 22 వారాలలో పూర్తి చేయవల్సి వుంది. కన్సల్టెన్సీ పని పూర్తి అయిన తర్వాత తదుపరి చర్యలు చేపట్టుతాము. అదేవిధంగా గౌరవ శాసన సభ్యులు ఎడిబి రోడ్డు గురించి కూడా అడిగారు. ఈ ఎడిబి రోడ్డు నుండి ఏటు మొఖం వరకు చెల్లంగి వరకు బైపాస్ రోడ్డు వేసే ప్రతిపాదన వుందా అని అడిగారు. ఎడిబి రోడ్డు నుంచి రైల్వే లెవల్ క్రాస్ 13 మరియు ఒక ఇంచు ఎలిమినేట్ చేస్తూ జగన్నాథపురం నుంచి చెల్లంగి వరకు రైల్వే వర్క్స్ ప్రోగ్రామ్స్‌లో సౌత్ సెంట్రల్ రైల్వే ద్వారా రైల్వే బోర్డుకు ప్రతిపాదనలు పంపడం అయినది. మొన్నటి రైల్వే బడ్జెట్‌లో క్లియర్ కాలేదని తెలిసింది. అయినప్పటికి ఈ సంవత్సరమే out of plan క్రింద రైల్వే బోర్డులో ఆమోదం కొరకు ప్రయత్నం చేస్తున్నాము. దాదాపు ఈ ప్రాజెక్టుకు 50 కోట్ల వ్యయం అవుతుంది.

## తాండూరు నియోజకవర్గంలో సమగ్ర రక్షిత నీటి సరఫరా పథకం

ప్రశ్న నెం.166 (655)

శ్రీ పి. మహేందర్ రెడ్డి (తాండూరు)– గౌరవనీయులైన గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) తాండూరు నియోజక వర్గంలోని మలాల్, బషీరాబాదు, పెద్దేముల్ మండలాలలో నాబార్డు/ ప్రపంచ బ్యాంకు ద్వారా సమగ్ర రక్షిత నీటి సరఫరా పథకాన్ని మంజూరు చేసేందుకు ఏవేని ప్రతిపాదనలు వున్నాయా?

ఆ) అట్టి పథకాన్ని ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2009-10 లో మంజూరు చేయడమవుతుందా?

ఇ) అయితే, ఎప్పటిలోగా టెండర్లను ఆహ్వానించి, పథకాన్ని పూర్తి చేయడమవుతుంది?

**గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి (శ్రీ పి. విశ్వరూప్):**

అ) అవునండీ.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి. మహేందర్ రెడ్డిః అధ్యక్షా, కర్ణాటక చించ్‌వల్లి నుండి కట్రవేణి నది, కాకినా నది రంగారెడ్డి జిల్లా నుంచి వాటర్ సప్లై అంతా కూడా కొడంగల్‌కు తీసుకొని పోవడం జరిగింది. తెలుగు దేశం పార్టీ ప్రభుత్వంలో రు.7 కోట్లు ఇవ్వడం జరిగింది. తాండూర్ నియోజక వర్గంలోని నాలుగు మండలాలలో నది ఎటు నుంచి పోతుందో ఆ గ్రామాలకు మంచి నీరు ఇస్తామని చెప్పారు. అందులో యాలాల మండలం ఒకటే కవర్ అయింది. మిగతా మూడు మండలాల్లోని గ్రామాలకు ఇవ్వవలసిన అవసరం వున్నది. కొడంగల్ ద్వారా పోయినటువంటి ఏవైతే గ్రామాలకు వాటర్ ఇచ్చారో, అవి కూడా పూర్తిగా ఆ గ్రామాలలో కూడా నీళ్లు రావడం లేదు. పైపులైన్‌లు

పగిలిపోవడం జరిగింది. మంత్రి గారు సమాధానం అవును అని చెప్పారు.  మిగతా మండలాలను ఎప్పుడు కంప్లీట్ చేస్తారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పి. విశ్వరూప్ః అధ్యక్షా, తాండూర్ నియోజక వర్గంలో నాలుగు మండలాలు వున్నాయి.  యాలాల మండలంలో 49 గ్రామాలు వుంటే 42,177 మంది జనాభా వున్నారు. ఈ మండలాలలో ఆల్‌రడీ 51 పిడబ్ల్యుఎస్ మరియు ఎంపిడబ్ల్యుఎస్ స్కీమ్‌ల ద్వారా మండలం మొత్తం డ్రింకింగ్ వాటర్ సప్లై చేయడం జరుగుతుంది.  పైగా ఈ మండలములో ఏ విధమైనటువంటి క్వాలిటీ ఎఫెక్ట్ హౌసెస్ ఛానెల్ కూడా లేవు. గ్రౌండ్ వాటర్ బాగా వుంది.  ఆల్‌రడీ కొడంగల్ సిడబ్ల్యుఎస్ స్కీమ్ నుంచి 8 గ్రామాలకు రక్షిత మంచి నీటిని అందిస్తున్నాము.  కాబట్టి ఇక్కడ వేరే సిడబ్ల్యుఎస్ స్కీమ్ వేసే అవకాశం లేదు.  అదేవిధంగా పెద్దేముల్ మండలం తీసుకుంటే ఈ మండలంలో కూడా 54 గ్రామాలు వున్నాయి,  53,855 మంది జనాభా వున్నారు. ఈ మండలంలో కూడా 63 పిడబ్ల్యుఎస్ మరియు ఎంపిడబ్ల్యుఎస్ స్కీమ్‌ల ద్వారా మొత్తం మండలం కవర్ అవుతుంది.  కాబట్టి ఇక్కడ వేరే సిడబ్ల్యుఎస్ స్కీమ్ వేసే అవకాశం లేదు.  బషీరాబాదు మండలంలో 46 గ్రామాలు వుంటే 46,011 మంది జనాభా వుంటే, 70 పిడబ్ల్యుఎస్ మరియు ఎంపిడబ్ల్యుఎస్ స్కీమ్‌ల ద్వారా మండలం మొత్తం డ్రింకింగ్ వాటర్ సప్లై చేయడం జరుగుతుంది.  కాని, దివంగత మాజీ శాసన సభ్యులు నారాయణ గారు బషీరాబాదు మండలంలో కాగ్నానది ద్వారా త్రాగు నీరు తీసుకొని వచ్చి, అదేవిధంగా నావంగి నది హెడ్ వర్క్స్ కట్టి, ఒక  సిడబ్ల్యుఎస్ స్కీమ్ కావాలని బషీరాబాదు మరియు 13 గ్రామాలకు రు.4 కోట్లతో ఒక ప్రపోజల్ పంపించారు.  గౌరవ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి దాని మీద మాకు సమాచారం వచ్చింది. అయితే ఆల్‌రడీ 70 స్కీముల ద్వారా డ్రింకింగ్ వాటర్ సప్లై చేస్తున్నాము.  గ్రౌండ్ వాటర్ ఎఫెక్ట్ కూడా ఏమి లేదు కాబట్టి తప్పనిసరిగా ఈ విషయం కూడా పరిశీలించి గౌరవ సభ్యులు అడిగారు కాబట్టి గతంలో దివంగత మాజీ శాసన సభ్యులు అడిగారు.  కాబట్టి ఈ సిడబ్ల్యుఎస్ స్కీమ్ గురించి తొందరలోనే ఆలోచిస్తాం. ఆదేవిధంగా తాండూర్ మండలంలో 42 గ్రామాలు వుంటే 46,608 మంది జనాభా వుంటే 63 పిడబ్ల్యుఎస్ మరియు ఎంపిడబ్ల్యుఎస్ స్కీమ్స్ వున్నాయి.  ఇక్కడ కూడా యలమకన్నె మరియు 20 జనావాసాలకు  4 కోట్ల 85 లక్షల రూపాయలతో సిడబ్ల్యుఎస్ స్కీమ్స్‌లో పనులు జరుగుతున్నాయి.  అది కూడా 60 శాతం పనులు అయిపోయాయి.  మిగిలినవి కూడా త్వరలోనే పూర్తి చేసి మంచి నీళ్లు ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ పి. మహేందర్ రెడ్డిః అధ్యక్షా,   ఈ గ్రామాలలో ప్రజలు చాలా ఇబ్బంది పాలవుతున్నారు. ఎప్పటిలోగా కంప్లీట్ చేస్తారో చెప్పాలని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పి. విశ్వరూప్ః అధ్యక్షా, ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ గ్రామాలన్నింటికి కూడా ఈ సంవత్సరంలో మంచి నీళ్లు ఇవ్వాలి.  తర్వాత ఎస్టీ హ్యాబిటేషన్స్ అన్నింటికి కూడా రక్షిత మంచి నీటిని ఇవ్వాలి.   తప్పనిసరిగా ప్రతి గ్రామానికి మంచి నీళ్లు ఇవ్వాలనేది గౌరవ రాజశేఖర రెడ్డి గారి ఉద్దేశ్యం.   తప్పనిసరిగా టాప్ ప్రయారిటీ ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ గ్రామాలకు అదేవిధంగా ఎస్టీ హ్యాబిటేషన్స్ అయిపోయిన తర్వాత గౌరవ సభ్యులు చెప్పింది తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుంటాం.

## ఎయిడెడ్  డిగ్రీ కళాశాలల్లోని సిబ్బంది, విద్యార్థులు

ప్రశ్న నెం.167 (550)

సర్వ శ్రీ డి. లక్ష్మి రెడ్డి రవీంద్ర రెడ్డి(మైదుకూరు), ఆర్.దామోదర్ రెడ్డి (సూర్యాపేట)– గౌరవనీయులైన ఉన్నత విద్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఆ) రాష్ట్రంలో అవసరమైనంత మంది విద్యార్థులు లేని ప్రైవేటు ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలు ఎన్ని ఉన్నాయి?

ఆ) కావలసినంత మంది సిబ్బంది లేని ప్రైవేటు ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలు ఎన్ని ఉన్నాయి?

ఇ) అయితే, ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలలో ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**ఉన్నత విద్య శాఖ మంత్రి (శ్రీ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు) :**

అ) 36 ప్రైవేటు ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి.

ఆ) అండ్ ఇ) పని భారం లేని ఎయిడెడ్ కళాశాలల్లో పని చేస్తున్న లెక్చరర్లను గుర్తించడానికి 2006 సంవత్సరంలో ఇది వరకే చర్య తీసుకోవడమయింది. అట్టి లెక్చరర్లను అవసరమైనట్టి ప్రభుత్వ / ఎయిడెడ్ కళాశాలలలో తిరిగి నియమించడమయింది. విద్యాప్రమాణాలను పరిరక్షించడానికి 2009-10 విద్యాసంవత్సరంలో అదే విధమైన చర్యను చేపట్టాలి.

శ్రీ డి. ఎల్. రవీంద్ర రెడ్డిః అధ్యక్షా, మంత్రి గారు తమ సమాధానంలో 36 ప్రైవేటు ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలు ఉన్నాయని చెప్పారు. 1. ఆ 36 ప్రైవేటు ఎయిడెడ్ డిగ్రీ కళాశాలల పేర్లు సభకు తెలియజేస్తారా? 2. తగినంత మంది విద్యార్థులు లేని అంటే ఎంత మంది విద్యార్థులు వుండాలి ఒకొక్క సెక్షన్‌కు? 3. ప్రైవేటు ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలు ప్రభుత్వ సహాయం తీసుకొని కొంత మందికి అయితే పోస్ట్‌లను అమ్ముకుంటున్నారు, కొంత మంది విద్యార్థులను పిడించి ఫీజులు వసూలు చేస్తున్నారు, అందుకనే ఎక్కడైతే తగినంత మంది విద్యార్థులు లేరో ఆ ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలను క్లోజ్ చేస్తారా అని అడుగుతున్నాను.
ఉ.11.00

శ్రీ డి. శ్రీధర్‌బాబు ః అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, 36 ప్రైవేట్ ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలు, స్ట్రెంగ్త్ లేని డిగ్రీ కళాశాల వివరాలు తెలియచేయమన్నారు. అవి, విశాఖపట్నంలో ఎవిఎన్ కాలేజి, విజయనగరంలో ఎమ్ఆర్ కాలేజి, విజయనగరంలో ఎమ్ఆర్ ఉమన్స్ కాలేజి, కాకినాడలో ఐడియల్ కాలేజి, విజయవాడలో ఆంధ్ర లయోలా కాలేజి, రాజమండ్రిలో ఎస్‌కెవిటి కాలేజి, అమలాపురంలో ఎస్‌కెబిఆర్ కాలేజి, కాకినాడలో ఎమ్ఎస్ఎన్ కాలేజి, ఏలూరులో సెంట్ థెరిసా కాలేజ్ ఫర్ ఉమన్, ఒంగోలులో ఎబిఎమ్ డిగ్రీ కాలేజి, చీరాలలో విఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కాలేజి, మదనపల్లిలో బిటి కాలేజి, జగ్గయ్యపేటలో ఎస్‌జిఎస్ కాలేజి, మచిలీపట్నంలో హిందూ కాలేజి, పెదనందిపాడులో పిఎఎస్ కాలేజి, నిడదవోలులో పిబిఎన్ కాలేజి, తెనాలిలో జెఎన్‌టియు కాలేజి ఫర్ ఉమన్, గుంటూరులో ఎ.సి. డే కాలేజి, కావలిలో జెవి కాలేజి, తిరుపతి ఎస్‌జిఎస్ కాలేజి, తిరుపతిలో ఎస్‌వి కాలేజి ఫర్ ఉమన్, పులివెందులలో లయోలా కాలేజి, ప్రొద్దుటూరులో ఎస్‌కెఎస్‌సి కాలేజి, ఖమ్మంలో ఎస్ఎస్ అండ్ జె కాలేజి, వరంగల్లులో జికెఎమ్ కాలేజి, హైదరాబాదులో అన్వరులూమ్ కాలేజి, హైదరాబాదులో ఎస్‌సిఐయమ్ కాలేజి, సికింద్రాబాదులో సెంట్ ఫ్రాన్సిస్ కాలేజి ఫర్ ఉమన్,

హైదరాబాదులో యువి ఈవినింగ్ కాలేజి, హైదరాబాదులో ముంతాజ్ కాలేజి, హైదరాబాదులో ఎకె నవజీవన్ కాలేజి, హైదరాబాదులో అన్వరులూమ్ కాలేజి, కడపలో ఎస్‌సి కాలేజి, కర్నూలులో ఎస్‌టిబిసి కాలేజి, ఆధోనిలో సైన్స్ అండ్ ఆర్ట్స్ కాలేజి ఉన్నాయి.

వారు అడిగిన రెండవ ప్రశ్నకు సమాధానం, మాకు వున్న సమాచారం ప్రకారం ప్రైవేట్ ఎయిడెడ్ డిగ్రీ కళాశాలల్లో 179 మంది స్టాఫ్ తక్కువగా ఉన్నారు . అందుకుగాను, ప్రభుత్వం తరపు నుండి ప్రత్యేకించి మేము చర్యలు చేపడుతున్నాం. జిఓఎమ్ఎస్ నెం.25 ద్వారా ఫ్యాకల్టీని రిక్రూట్ చేయడానికి ఆప్షన్స్ ఉన్నాయి కనుక, ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టు విషయంలో తప్ప, మిగతా పోస్టులను భర్తీ చేస్తాం. ఎయిడెడ్ డిగ్రీ కళాశాలల్లో రిటైర్‌మెంట్ ద్వారా వేకెన్సీస్ క్రియేట్ అవుతున్నాయి. జనరల్ బ్యాన్ ఆన్ రిక్రూట్‌మెంట్ ద్వారా కూడా కొన్ని వేకెన్సీస్ క్రియేట్ అవుతున్నాయి. ఫాకల్టీ విషయంలో కూడా రిక్రూట్ చేయవద్దనే నియమ నిబంధనల వల్ల కాలేజిలలో పూర్తి స్థాయిలో రిక్రూట్ చేయలేకపోతున్నాం. కాని, ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ వేకెన్సీస్‌ని ఫిలప్ చేయడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

రాష్ట్రప్రభుత్వం ఎయిడెడ్ డిగ్రీ కాలేజిలలో విద్యా ప్రమాణాలను పెంచే ప్రయత్నంలో భాగంగా, విద్యార్థులు లేని కళాశాలల్లో లెక్చరర్స్ ఉన్నట్లయితే, అక్కడి లెక్చరర్స్‌ను విద్యార్థులు ఉన్నచోటుకు రీ డిప్లాయిమెంట్ ద్వారా లెక్చరర్స్‌ను పంపుతున్నాం. ఇప్పటివరకు 240 మంది సర్‌ప్లస్ లెక్చరర్స్‌ను 66 కాలేజిలకు రీ డిప్లాయ్ చేయడం జరిగింది. అదే విధంగా, కాలేజిలలో అకడమిక్ స్టాండర్డ్స్‌ని పెంచడానికి కాలేజిలు NAC ఎక్రిడేషన్ కోసం ప్రోత్సహిస్తున్నాం. 92 ఎయిడెడ్ కాళాశాలలను NAC ఎక్రిడిషన్ ద్వారా అకడమిక్ స్టాండర్డ్స్‌ను మెయిన్‌టెయిన్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. అకడమిక్ స్టాండర్డ్స్‌ను మెయిన్‌టెయిన్ చేయడానికి, గౌరవ ముఖ్యమంత్రి గారి ప్రత్యేక చొరవ వలన జెకెసిలను (జవహర్ నాలెడ్జి సెంటర్లు) 59 కాలేజిలలో ఎస్టాబ్లిష్ చేసి, తద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్ ఇంప్రూవ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. అదే విధంగా గౌరవ సభ్యుల ప్రాంతంలో ఉన్న ఎయిడెడ్ కళాశాలల్లో, స్ట్రెంగ్త్ లేని, సిబ్బంది లేని కళాశాలలను తప్పకుండా పరిశీలన చేసి, తగు విధమైన జవాబు పంపడం జరుగుతుంది.

డా.డి.ఎల్. రవీంద్రా రెడ్డి : అధ్యక్షా, మైదుకూరు నియోజకవర్గంలో, రెండు ప్రయివేటు ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. ఆ రెండు కళాశాలల పేర్లు మంత్రిగారు చెప్పిన కళాశాలల పేర్లలో లేవు. ముఖ్యమంత్రిగారు గత సంవత్సరం ప్రభుత్వ రంగంలో ఒక డిగ్రీ కళాశాల పెట్టించారు. అక్కడ స్ట్రెంగ్త్ బాగా ఉంది. మిగతా రెండు కాలేజిలలో స్ట్రెంగ్త్ లేదు. అక్కడ లెక్చరర్స్ ఉన్నారు. కనీసం అక్కడ వున్న లెక్చరర్స్‌ను గవర్నమెంట్ కాలేజికి డెప్యుటేషన్ మీద పంపించడమో, లే క మంత్రిగారు సమాధానంలో చెప్పిన రీ డిప్లాయ్‌మెంట్ చేయడమో చేయాలి. రీ డిప్లాయ్‌మెంట్ అనేది ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయం. రీ డిప్లాయ్‌మెంట్ ద్వారా డిగ్రీ కళాశాలల్లో ఎక్కడయితే స్ట్రెంగ్త్ లేదో వారిని పంపించే ప్రతిపాదన చేస్తారా? గతంలో ప్రయివేటు డిగ్రీ కళాశాలలకు చాలా సందర్భాలలో చాలా ఖరీదయిన దేవాదాయ భూములు లేక రెవిన్యూ భూములను లీజ్‌కు ఇచ్చేవారు. ఏదయితే స్పెసిఫిక్ పర్పస్‌కి ల్యాండ్ ఎలియనేట్ చేయబడిందో, ఆ పర్పస్‌కు కాలేజీ యాజమాన్యాలు ఉపయోగించడం లేదు. కాబట్టి, స్ట్రెంగ్త్ లేని కళాశాలలను క్లోజ్ చేస్తూ భూములను వెనక్కు తీసుకొనే ప్రతిపాదన ఏమైనా ఉందా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు ః అధ్యక్షా, వారు చెప్పిన మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గంలో, తప్పకుండా జిఓఎమ్‌ఎస్ నెం. 33 ద్వారా మినిమమ్ ఎకడమిక్ స్ట్రెంగ్త్ బిఎ, బిఎస్సీ, బికాం డిగ్రీ కోర్సులలో ఉండాలి. గ్రామీణ ప్రాంతాలలో బిఎ, బికాం లలో కనీసం 25 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఉండాలి. బిఎస్సీలో కూడా 20 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉండాలి. లాంగ్వేజెస్ కోర్సులో 20 మంది కనీసం స్ట్రెంగ్త్ ఉంటే ప్రయివేట్ డిగ్రీ కళాశాలకి పూర్తి స్థాయిలో ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతుంది. సభ్యులు చెప్పిన మైదుకూరులోని రెండు డిగ్రీ కళాశాలలను కూడా ఎగ్జామిన్ చేసి తగు విధమైన చర్యలు తీసుకుంటాం. లెక్చరర్స్ లేని కళాశాలలో రీ డిప్లాయ్‌మెంట్ ద్వారా లెక్చరర్లను ఇచ్చే ప్రయత్నం చేస్తాం. ఒకవేళ స్ట్రెంగ్త్ లేకపోతే, ఆ కళాశాలకు సంబంధించిన అంశాన్ని జిఓఎమ్‌ఎస్ నెం. 33 ద్వారా చర్య తీసుకోవడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. అయితే ఖరీదైన భూములను ఏ పర్పస్ గురించి ఎలియనేట్ చేయడం జరిగిందో, అటువంటి కార్యక్రమాలు అక్కడ జరగడం లేదని మా దృష్టికి వస్తే దానిపై కూడా సమగ్ర చర్యలు తీసుకుంటాం. రాష్ట్రప్రభుత్వం ప్రయివేటు ఎయిడెడ్ డిగ్రీ కళాశాలల గురించి ఆలోచన చేస్తోంది. అప్పుడెప్పుడో ఫిలన్‌థ్రోఫిస్టులు ఇచ్చిన స్థలాలు కాని, ప్రభుత్వ పరంగా ఇచ్చిన స్థలాలు కాని, ప్రభుత్వం నుండి పొందిన ఇతరత్రా సహాయాలను కూడా దృష్టిలో పెట్టుకొని సమగ్రంగా ఒక రిపోర్టును తయారు చేసి, తగు విధమైన చర్య తీసుకోవాలని ప్రభుత్వం ఆలోచనలో ఉంది. తప్పకుండా సభ్యులు ఇచ్చిన సలహాలు, సూచనలను బట్టి రాబోయే కాలంలో సమిష్టి వ్యవహారం చేయాలని ఆలోచన చేస్తున్నాం.

## మెదక్ జిల్లాలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లచే నిధుల దుర్వినియోగం

ప్రశ్న నెం. 168 (594)

శ్రీ పి. కిష్టా రెడ్డి (నారాయణఖేడ్), శ్రీ సి.ముత్యం రెడ్డి – గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. మెదక్ జిల్లాలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు లక్షలాది రూపాయలను దుర్వినియోగం చేసిన విషయం వాస్తవమేనా,

ఆ. అయితే, అట్టి భారీ మొత్తం దుర్వినియోగానికి బాధ్యులయిన అధికారులపై తీసుకున్న చర్య ఏమిటి?

ఇ. ప్రజాధనం దుర్వినియోగాన్ని నివారించడానికి ఫీల్డ్ అసిస్టెంట్లను, టెక్నికల్ అసిస్టెంట్లను మార్చే ప్రతిపాదనలు ఏవైనా ఉన్నాయా?

ఈ. అయితే, ఎప్పటిలోగా మార్పులు అమలులోకి వస్తాయి?

**గ్రామీణాబివృద్ధి, ఐకెపి, పించన్లు, ఎస్‌హెచ్‌జిలు, ఎన్‌ఆర్‌ఇజిపి శాఖ మంత్రి ( శ్రీ వట్టి వసంత కుమార్ ) ః**

అ. మెదక్ జిల్లాలోని 45 మండలాలలో ఒకటవ విడత ఎన్‌ఆర్‌ఇజిఎస్ సామాజిక ఆడిటును చేపట్టడమయింది. 34 మండలాలలో రెండవ విడత సామాజిక ఆడిటును పూర్తి చేయడమయింది. కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, అదనపు ప్రోగ్రాం

అధికారులు, కంప్యూటర్లు ఎన్ఆర్ఇజిఎస్ నిధులను దుర్వినియోగం చేసినట్లు సామాజిక ఆడిటులో నిరూపణ అయింది.

ఆ. మెదక్ జిల్లాలో ఇద్దరు అదనపు ప్రోగ్రాం అధికారులు, ఐదుగురు సాంకేతిక సహాయకులు, ముగ్గురు కంప్యూటర్ ఆపరేటర్లు, 130 మంది ఫీల్డ్ అసిస్టెంట్లను డిస్మిస్ చేయడమయింది. ముగ్గురు టెక్నికల్ అసిస్టెంట్లు ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లు, 23 మంది ఫీల్డ్ అసిస్టెంట్లను సస్పెండ్ చేసి, విచారణను చేపట్టడమయింది.

ఇ మరియు ఈ. నిధుల దుర్వినియోగంలో ప్రమేయం ఉన్నట్టి ఫీల్డ్ అసిస్టెంట్లను, టెక్నికల్ అసిస్టెంట్లను సస్పెండ్ చేయడం లేదా డిస్మిస్ చేయడమయింది.

ఉ.11.10

శ్రీ పి. కిష్టారెడ్డి : చాలా పెద్ద ఇష్యూ వుంటే మంత్రి గారి సమాధానం సరిగ్గా లేదు అధ్యక్షా. నేను C and D క్వశ్చన్సులో అడిగేను, Whether there are any proposals to change Field Assistants and Technical Assistants to avoid misuse of public money అని. దానికి ఇన్వాల్వు అయిన వారిపై తగిన చర్య తీసుకుంటామని అన్నారు. నేను ప్రతిపాదనలు అడిగేను. ఈ రోజు ఆంధ్రరాష్ట్రంలోనూ, ముఖ్యంగా మెదక్ జిల్లాలో 3 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకం కింద కోట్ల రూపాయలు దుర్వినియోగం అవుతు న్నాయి. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా నిమ్మకు నీరెత్తినట్లు యాక్షను తీసుకోవడం లేదు. గత మూడు సంవత్సరాల నుంచి మన రాష్ట్ర ప్రభుత్వం మన ముఖ్యమంత్రి గారు భారత ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి, ఒక మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, ఇది ప్రజలకు ఉపయోగపడి, సద్వినియోగం కావాలనే ఉద్దేశ్యంతో చేస్తు న్నారు. మరి కూలీలకు 100 దినాలు కూలి ఇప్పించాలి. కరువు కాలంలో కూడా వారిని ఆదుకోవాలని చేసిన కార్యక్రమం ఇది.

ఇది స్టేట్‌వైడ్ ఇష్యూ. అయినా నేను మెదక్ గురించే మాట్లాడుతున్నాను. ఈ మంచి కార్యక్రమంలో క్రింద నున్న అధికారులు ప్రభుత్వానికి మంచి చేసే కార్యక్రమం ఇది. ఫీల్డు అసిస్టెంట్సు, టెక్నికల్ అసిస్టెంట్సు, ప్రోగ్రామ్ ఆఫీసర్సు, ఎండివోలు కలిసి, స్థానిక బ్రోకర్లతో కుమ్మక్కయి లక్షలాది రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఎన్నిసార్లు అధికార్ల దృష్టికి తెచ్చినా వారికి చీమకుట్టినట్లు కూడా లేదు అధ్యక్షా. కలెక్టర్ల దృష్టికి తేవడం జరిగింది. కమిషనర్,రూరల్ డెవలప్‌మెంటు గారి దృష్టికి తేవడం జరిగింది. పి.డి. గారి దృష్టికి తెచ్చినప్పటికీ ఒక్కరి మీద కూడా చర్య తీసుకోవడం జరగలేదు. ఉదాహరణకు నా నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గంలో బీదవారు కట్టుకున్న ఇళ్లకు రూ.3,200 బేస్‌మెంటు బిల్లు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఉండి, బెనిఫిష రీస్ ఎవరూ ముందుకు రావడం లేదని, రూ.3,200 ఉపాధి హామీ ఇవ్వాలని ఆర్డర్సు ఇస్తే ఫీల్డు అసిస్టెంట్సు, టెక్నికల్ అసిస్టెంట్సు కుమ్మక్కయి ఈ రోజు వరకూ ఇళ్లు లేకుండా, బేస్‌మెంటు లేకుండా లక్షలాది రూపా యలు తినిపోయిన సంఘటనలు ఉన్నాయి అధ్యక్షా.

మెదక్ జిల్లాలో అధికారులు వాస్తవాలను దాస్తున్నారు అధ్యక్షా. నర్సాపూర్ మండలం; మన్నూరు, నారాయణఖేడ్ మండలం; కంగ్టి, నారాయణఖేడ్ మండలం; కొహిర్ , జహీరాబాద్ మండలం; పుల్కల్, ఆందోల్ మండలం; టేక్‌మల్, మెదక్ మండలం; చేగుంట, రామాయంపేట్ మండలం; రాయపూర్, జహీరాబాద్ మండలం; రేగోడ్, ఆందోల్ మండలం; పెద్ద శంకరం పేట్, మెదక్ మండలం; జోగిపేట్, ఆందోల్ నియోజక వర్గం; కొల్చారం, నర్సాపూర్ నియోజకవర్గం; కల్హేర్ , నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గం నాల్కల్, జహీరాబాద్

మండలం జరాసంఘం – ఈ అన్ని గ్రామాలలో అవినీతి జరిగినట్లు న్యూస్‌పేపర్లు కోకొల్లలుగా రాశాయి. ఫీల్డు అసిస్టెంట్సు, టెక్నికల్ అసిస్టెంట్సును ఎండివోలు కాపాడుతున్నారు. ఇప్పుడు ప్రైవేటు ఏజెన్సీలలో రిటైర్డ్ ఉద్యోగస్థులను క్వాలిటీ కంట్రోల్ అధికారులుగా పెట్టారు. వందల ట్రాక్టర్లకు బిల్లులు రాస్తే, అక్కడకు పోయి చూసి, ఇందులో అన్యాయం జరిగిందయ్యా అని శాసన సభ్యులు చెబితే కూడా ఏం చర్యలు తీసుకోకుండా, నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారు. వారితో కొల్యూడై, లక్షలాది రూపాయలు దుర్వినియోగం అవుతూ వుంటే, ప్రభుత్వ దృష్టికి తెచ్చినా ఏమీ కావడం లేదు.

ఎన్నో చోట్ల పనులు లేకుండా, బోగస్ రికార్డులు చేయడం జరిగింది. లక్షలాది రూపాయలు దుర్వినియోగం జరిగింది. రూ.2000 జీతం ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్సు లక్షలకు పడగెత్తారు. వాళ్ల మీద ఈ రోజు రెయిడ్ చేస్తే, ఒక్కొక్కరూ లక్షలూ, కోట్లూ సంపాదించిన పరిస్థితి వెల్లడి అవుతుంది.

నేను ఒక్కటే కోరుతున్నాను. ఈ పథకం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు రావాలి. రావాలంటే అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి. వారి దృష్టికి ఇటువంటివి వస్తే వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలి. క్రింది స్థాయిలో, క్షేత్ర స్థాయిలో వారిని ఇమీడియెట్‌గా మార్చి మేట్ల ద్వారా ఈ కార్యక్రమం జరగాలి. టెక్నికల్ అసిస్టెంట్సును వేరే నియోజకవర్గానికి ట్రాన్స్‌ఫర్ చేయాలి. మెదక్ జిల్లాలో సోషల్ ఆడిట్‌లో ఎన్ని కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందో మంత్రి గారు చెప్పాలి. ఒక న్యూస్‌పేపరు రాసింది, మెదక్ జిల్లాలో రూ.3 కోట్ల పారలు, గడ్డపారలు కొని మూలన పడివున్నాయి. ఎవరికీ ఇవ్వలేదు. నిబంధనల ప్రకారం ఉపాధి హామీ పథకంలో ఎక్కడ టెంట్సు వేయాలో – అవేమీ చేయకుండా ఫీల్డు అసిస్టెంట్సు డబ్బులు డ్రా చేస్తున్నారు అని. ఎక్కడెక్కడ అవినీతి జరిగిందో మంత్రి గారు చెప్పాలి.

శ్రీ వట్టి వసంత కుమార్: గౌరవ సభ్యులు చాలా విషయాలు ప్రస్తావించడం జరిగింది. స్పెసిఫిక్‌గా మెదక్ జిల్లా గురించి అడిగేరు. మెదక్ జిల్లాలో రూ.79,18,208 మిస్‌ఎప్రాప్రియేషన్ జరిగినట్లు సోషల్ ఆడిట్‌లో ప్రభుత్వ దృష్టికి వచ్చింది. సోషల్ ఆడిట్‌లోనే పబ్లిక్ హియరింగ్ ద్వారానే రూ.26,76,886 ఇప్పటికే రికవరీ చేయడం జరిగింది. పెద్ద ఎత్తున ఇప్పటికే దీనికి సంబంధించిన అధికారులను డిస్‌మిస్ చేయడం, సస్పెండు చేయడం జరిగింది. అధ్యక్షా, ఫీల్డు అసిస్టెంట్సు, టెక్నికల్ అసిస్టెంట్సు, ఎపివోల ట్రాన్స్‌ఫర్స్ గురించి వారు స్పెసిఫిక్‌గా అడిగేరు. ఇప్పటికే ట్రాన్స్‌ఫర్స్‌కి కౌన్సిలింగ్‌కి గైడ్‌లైన్సు ఇవ్వడం జరిగింది. దీని ప్రకారం 3 సంవత్సరాలు నేటివ్ మండలంలో పనిచేసిన టెక్నికల్ అసిస్టెంట్సు, ఎపివోలను తప్పనిసరిగా ట్రాన్స్‌ఫర్ చేయడం జరుగుతుంది. కిష్టారెడ్డి గారు చెప్పిన దానిలో కొంత వాస్తవం వుంది.

( తెలుగుదేశం పక్షం సభ్యుల నుంచి అంతరాయం)

టీ బ్రేక్ తర్వాతజరగబోయే డ్రౌట్ డిస్కషన్‌లో నేను వివరంగా ఎక్స్‌ప్లెయిన్ చేస్తాను. ఇప్పటికే కలెక్టర్లు అందరికీ ఖచ్చితమైన గైడ్‌లైన్సు ఇవ్వడం జరిగింది. కలెక్టర్సును రెస్పాన్సిబుల్ చేస్తూ టెక్నికల్ అసిస్టెంట్సు, టెక్నికల్ అసిస్టెంట్సు చేసే కార్యక్రమాల మీద మస్టర్ రోల్సు వెరిఫికేషన్, మెజర్‌మెంట్సు, చెక్‌మెజర్‌మెంట్సు గాని ఆర్‌డివో స్థాయి అధికారుల సూపర్‌విజన్‌తో చేయించడం, జిల్లా స్థాయి అధికారులను ప్రతి మండలానికి ఒక స్పెషల్ ఆఫీసరుగా పెడుతూ ...

( అంతరాయం)

మీరు వినడానికి సిద్ధంగా వుంటే చెబుతా. మీరు వినడానికి సిద్ధంగా లేకపోతే నేను చెప్పను. వివరంగా చెబుతున్నాను. ఒక జిల్లా స్థాయి అధికారిని ప్రతి మండలానికి స్పెషలాఫీసరుగా నియమించాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మెజర్‌మెంట్సు, చెక్‌మెజర్‌మెంట్సు ఇంజనీరింగ్ స్టాఫ్‌ను వేరియస్ డిపార్టుమెంట్సు నుంచి డ్రా చేసి, ప్రతి మండలంలో చేక్ చేయించమని చెప్పాము. మస్టర్ రోల్సు వెరిఫికేషన్ ఎమ్మార్వో, ఎండివో స్థాయిలో కంపల్సరీగా వారానికి ప్రతి గ్రామంలో రెండుసార్లు చేయాలని ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇది గతంలో ఫుడ్ ఫర్ వర్కులోలాగా ఎవరూ గమనించకుండా పోయే పరిస్థితి కాదు. ఖచ్చితంగా అవినీతికి పాల్పడిన ఏ అధికారి మీదనైనా చర్య తీసుకుంటామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

(ప్రతిపక్షాలకు చెందిన పలువురు సభ్యులు లేచి సభా సంఘం వేయాలని డిమాండు చేశారు.)

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నెం. 65. Please take your seats.

డా. నాగం జనార్ధనరెడ్డి : రాష్ట్ర వ్యాప్తంగా ఇంత పెద్ద ఎత్తున దీనిలో అవినీతి జరిగింది సార్. సభా సంఘాన్ని వేయాలని మేము రిక్వెస్టు చేస్తున్నాం.

మిస్టర్ స్పీకర్: ఇది వారి ప్రశ్న. వారు జవాబు చెప్పడం అయిపోయింది. మీరు వేరే ఫాంలో రండి. డిస్‌కస్ చేసి, మీరు అడిగింది ఏం చేయాలనేది చూద్దాం. This is not your question. ప్రభుత్వం ఇచ్చిన ఆన్సర్ పైన మీకేమైనా అభ్యంతరాలుంటే మీరు ఎక్స్‌ప్రెస్ చేయవచ్చు. క్వశ్చన్ నెం.65. Please take your seats.

**ఉ.11.20**

( తెలుగు దేశం పార్టీ సభ్యులు హౌస్ కమిటీని వేయవలసిందిగా కోరారు. అంతరాయం )

డా. నాగం జనార్ధన రెడ్డి (నాగర్‌కర్నూల్): అధ్యక్షా, ఈ విషయమై హౌస్ కమిటీ వేయాల్సిందిగా కోరుతున్నాము.

మిస్టర్ స్పీకర్ : ఇది వారి ప్రశ్న. ప్రశ్నకు మంత్రి గారు జవాబు చెప్పారు. ప్రశ్న అయిపోయింది. యిప్పుడు మీరు వేరే ఫార్మ్‌లో రండి.

మీకు దీనికి సంబంధించి మంత్రి గారు యిచ్చిన సమాధానంలో ఏమైనా అభ్యంతరాలుంటే మీరు వాటిని ఎక్స్‌ప్రెస్ చేయండి. వేరే ఫార్మ్‌లో రండి. మీరు డిస్కస్ చేసుకోండి.

(అంతరాయం )

హౌస్ కమిటీ ఎవరూ అడగలేదు. కూర్చోండి. ప్రశ్న ఎవరిది? అడిగేది ఎవరు? దటీజ్ నాట్ కరెక్ట్ . ఏమిటిది? ప్రొసీజర్సు లేవు.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (నగరి): అధ్యక్షా, ఇది వేలాది కోట్ల రూపాయలకు సంబంధించిన విషయం . వేలాది కోట్ల రూపాయలు దుర్వినియోగం జరుగుతున్నది.

(అంతరాయం )

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మామూలుగా వారి ప్రశ్నకు జవాబు చెప్పడం అయిపోయింది. తమరు నెక్స్ట్ క్వశ్చన్ అడుగుతున్నారు. BUT STILL జనార్ధన రెడ్డి గారు గాని, మరొకరు గాని వెనుక క్వశ్చన్‌కు వెళ్లి మిమ్మల్ని అడగడం , మీ పర్మిషను తీసుకుని డిమాండు చేయడంలో తప్పేమీ లేదు. కాని, నా మాట, నా రిక్వెస్టు ఏమిటంటే, ఇంతమంది లేచి సభలో గందరగోళం చేయాలా? ఒక్కరు అడగవచ్చు కదా? మీరు ఒక్కరు అడిగితే వినపడదా? జనార్ధన రెడ్డి గారు ఒక్కరిగా లేచి అడిగితే మాకు అర్థం కాదా? ముద్దు కృష్ణమ నాయుడు గారూ (ఉద్దేశించి) మీరు ప్రతిసారీ, వారికి మైకు యివ్వండి. వారికి మైకు యివ్వండి, యివ్వండని అడుగుతారు?

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్: ఏమిటండీ యిది? మీ అభిప్రాయం అక్కరలేదండీ. క్వశ్చన్ వేసిన వారు వారు. వారడిగిన దానికి మంత్రి గారు సమాధానం చెప్పారు. You can not go on like this.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఒకటి ప్రభుత్వం అక్రమాలను కప్పిపుచ్చేదానికి గాని, తప్పిదం జరగలేదని చెప్పేదానికి ప్రయత్నం చేయలేదు. తమరు కూడా ఆలోచించండి అధ్యక్షా. ప్రశ్న వేసిన కిష్టా రెడ్డి గారు కాంగ్రెసు పార్టీకి సంబంధించిన వారు. వారు కాంగ్రెసు పార్టీవారయి కూడా అవినీతి జరిగిందని వారి నోటీసుకు వచ్చినప్పుడు దానిని సభ దృష్టికి తీసుకు వచ్చి, జవాబు రాబట్టి , తగినటువంటి చర్య తీసుకుని అక్రమంగా వ్యవహరించినటువంటి వారిపైన కఠినంగా శిక్షవే యించడానికే యిక్కడ వారు ప్రశ్న వేశారు. అందుకు మంత్రి గారు కూడా సమాధానం చెప్పారు. అయితే, దీనికి హౌస్ కమిటీ వేయవలసిన పని లేదు. వారు ఎంక్వయిరీ చేస్తూనే వున్నారు. వారు ఇంకొకమాట చెప్పారు. లేదంటే, ఇవాళ మామూలుగా డ్రౌట్ మీద జరిగేటువంటి డిస్కషన్‌లో నేనింకా చాలా వివరాలు చెబుతాను. ఓపిక పట్టండి. ఆ వివరాలు వినండి. అప్పుడు కావా లంటే డిమాండు చేసుకోవచ్చు. తప్పేమీ లేదు. ప్రశ్నమీది కాదు.

(అంతరాయం)

ప్రశ్న మీది కాదు. అడిగింది కిష్టా రెడ్డి గారు.

(అంతరాయం)

అసలు సభ నడవడం వారికి ఇష్టం లేదు. సమాధానం వినడానికి వారు తయారుగా లేరు. గవర్నమెంటు నిష్పాక్షికంగా ఏ అధికారి అయినా తప్పు చేస్తే శిక్షిస్తాము అంటే, అది వారికి అక్కర్లా. మరి అలాంటపుడు ఇంక నేను ఏంచెప్పాలో నాకు అర్థం కావడం లేదు.

మిస్టర్ స్పీకర్ : కొన్ని పద్ధతులు, ప్రొసీజర్సు వున్నాయి. మన యిష్టం వచ్చినట్లు మనం చేయడం కాదు. ఇది మీ ప్రశ్న కాదు.

శ్రీ వట్టి వసంత కుమార్ : అధ్యక్షా, స్పెసిఫిక్‌గా మెదక్ జిల్లాకు సంబంధించిన వివరాలు కిష్టా రెడ్డి గారు అడగడం జరిగింది. మేం సమాధానం యివ్వడం జరిగింది. నేను ఆల్‌రెడీ చెప్పాను. ఇప్పుడు ఏదైతే కరువు మీద మనకు టీ బ్రేక్ తర్వాత చర్చ జరగబోతోందో దానిలో ప్రభుత్వ పరంగా మేం ఈ ఎజిఏ స్కీంలో ఏమి చేపడుతున్నాం? ఏరకంగా జరుగుతోంది? ఇప్పుడు ఎంత పెద్ద ఎత్తున చర్యలు చేపట్టబోతున్నాము , ఇందులో అవినీతిని అరికట్టడంలో ప్రభుత్వం తీసుకున్న, తీసుకోబోతున్న చర్యలు మొత్తం అన్నింటిని గురించి నేను సవివరంగా ఈ సభముందుంచుతాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : అవినీతి గురించి ప్రభుత్వం ఏమేమి చర్యలు తీసుకుందో మీకు వివరిస్తారు. మీకు ఏమన్నా ప్రశ్నలుంటే మళ్లా డ్రౌట్ మీద రండి. ప్లీజ్ టేక్ యువర్ సీట్స్.

**సింగరేణి కాలరీల ఉనికి**

**ప్రశ్న నెం .169(65)**

శ్రీ బండారు సత్యానంద రావు (కొత్తపేట)- గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఉత్పత్తి వ్యయం,సిబ్బంది జీతాలు పెరిగినందున సింగరేణి కాలరీస్ కంపెనీ నడవలేని పరిస్థితిలో వున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, సదరు కాలరీస్‌లో పని చేస్తున్నా అరవై ఎనిమిది వేల మంది కార్మికుల భవిష్యత్తు ఏమిటి?

ఇ)	ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**ఆర్థిక శాఖ మంత్రి( ముఖ్యమంత్రి గారి తరపున)(శ్రీ కె. రోశయ్య):**

అ)	లేదండీ. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడు ఉత్పాదకతను మెరుగుపరచడం ద్వారా జీతాలతో పాటుగా తన కార్యకలాపాల వ్యయాన్ని భరించగల శక్తిని కలిగి వుంది. ఇది పరిపుష్టంగా నడవడమేగాక అత్యంత సమర్థవంతంగా నడుస్తున్నది.

ఆ)	ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ)	ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ బి. సత్యానంద రావు : అధ్యక్షా, సింగరేణికి భవిష్యత్తు వుందో లేదో అనే అనుమానం వస్తుంది. మంత్రి గారు సమాధానంలో సమర్థవంతంగా నడుస్తున్నదని చెప్పడం జరిగింది. కాని మీ ద్వారా నేను మంత్రి గారిని అడుగుతున్నాను. ఒకటి లక్షా 15 వేల మంది కార్మికులు వుండే వారు. ఈ రోజు వారిలో విఆర్ఎస్‌లు తీసుకోవడం మూలంగా ఆ సంఖ్య 68 వేలకు వచ్చింది. 7 సంవత్స రాల నుంచిఅక్కడ అసలు రిక్రూట్‌మెంట్స్ జరగడం లేదు. ఇదివాస్తవమా కాదా?

రెండవ విషయం కొత్తగా కనుగొన్న బొగ్గు బ్లాక్సు వేరే ప్రైయివేటు సంస్థలకు కూడా అప్పగిస్తున్నారు. ఇది కూడా వాస్తవమా కాదా? <u>టన్ను ఓపెన్ కాస్ట్ పేరిట</u> భారీ యంత్రాలు వాడుతున్నారు. మరి దీనినిబట్టి చూస్తే ఈ సింగరేణిని ఏ విధంగా ఎలా పరిరక్షిస్తారు? మరి దీని భవిష్యత్తును ఎలా నిర్దేశిస్తారు అన్న విషయాలను తెలియ జేయవలసిందిగా తమ ద్వారా మంత్రి గా రిని అడుగుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, గౌరవనీయ సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానాన్ని నేను మనవి చేస్తున్నాను. 1997-98 సంవత్సరం వరకూ కూడా కంపెనీ నష్టాలలో నడుస్తున్నటువంటి మాట వాస్తవం . ఇప్పుడు 69 వేల 895 మంది ఎంప్లాయీస్ వున్నారు. ఈ నాలుగు సంవత్సరాలుగా టార్గెట్స్ బాగా అఛీవ్ చేయడం, ప్రాఫిట్స్ కూడా రెయిజ్ చేయడం జరిగింది. 2004-05 సంవ త్సరంలో 35 మిలియన్ టన్నుల టార్గెట్ అయితే, 35.3 మిలియన్ టన్స్ అఛీవ్ చేయడం జరి గింది. ప్రాఫిట్ ఆఫ్టర్ టాక్స్ రూ.361కోటీ 26 లక్షలు . 2005-06 లో 36 మిలియన్ టన్నుల టార్గెట్ అయితే, 36.01 మిలియన్ టన్స్ అచ్నీవ్ చేసి రూ. 184 కోట్ల 63 లక్షలు ఆఫ్టర్ టాక్స్ ఆర్జించడం జరిగింది. 2006-07 లో 37.50 మిలియన్ టన్నుల టార్గెట్ అయితే 37.7 మిలి యన్ టన్నుల టార్గెట్ అఛీవ్ చేసి రూ. 63 కోట్ల 80 లక్షల ప్రాఫిట్‌ను సంపాదించడం జరిగింది. 2007-08 లో 38.04 మిలియన్ టన్నుల టార్గెట్ అయితే 40.6 మిలియన్ టన్నులు యాక్చ్య

వల్‌గా సంపాదించి రూ. 176 కోట్ల 17 లక్షల లాభాలను కూడా ఆర్జించడం జరిగింది. 2008-09 లో 41.5 మిలియన్ టన్నులు టార్గెట్ అయితే 44.5 మిలియన్ టన్నుల వరకూ కూడా యాక్చ్యువల్‌గా బిల్ చేసి రూ. 134 కోట్లు టాక్స్ అనంతరం లాభాలను ఆర్జించడం జరిగింది.
ఉ.11.30

కరెంట్ ఇయర్ 2009-2010 లో టార్గెట్ 50 మిలియన్ టన్నులు గనుక సింగరేణి కాలరీస్ బాగానే పని చేస్తోంది. ఇటీవల కొత్త రిక్రూట్‌మెంట్ లేదు కదా అనే మాట అడిగారు. ఉన్నటువంటి ఉద్యోగులు, మెకనైజేషన్ బాగా పెరిగిన తర్వాత, టెక్నాలజీ పెరిగిన తర్వాత వాటన్నింటినీ బాగా ఉపయోగించుకుని కంపెనీ బాగా సమర్థవంతంగా పని చేస్తోంది. అంతకు ముందు పరిస్థితి ఆల్‌మోస్ట్ మనమందరమూ విన్నాం, సింగరేణి కాలరీస్ మూతపడే పరిస్థితికి వచ్చింది, జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితికి వచ్చింది. ఆ పరిస్థితి నుంచి turn around అయి ఇప్పుడు బాగా పని చేస్తోంది, టెక్నాలజీని బాగా వాడుకుంటోంది. కోల్ ఇండియా లిమిటెడ్ కంటె సింగరేణి కాలరీస్ చాలా బాగా, సౌండ్‌గా నడుస్తోందని చెప్పడానికి నేను సంతోషపడుతున్నాను. యాక్చువల్‌గా ఇప్పుడు వచ్చినటువంటి semi-mechanization in under-ground mines, increasing utilization of heavy machinery in open–cast mines విషయం చూస్తుంటే, ఎంత మార్పు వచ్చిందంటే productivity per head per day ఇది వరలో 1.51 మిలియన్ టన్నులు మాత్రమే ఉండేది. అలాంటిది 2002-03 ఈ మెకనైజేషన్ వల్ల productivity per head per day 2.42 మిలియన్ టన్నులకు పెరిగింది. దీన్ని తీసుకరావడానికి modern mechanization, technology ఉపయోగపడింది కాబట్టి ఇప్పుడు సింగరేణి కాలరీస్ బాగా పని చేస్తోంది. దీన్ని ఇంకా సౌండ్ లైన్స్‌లో నడిపించడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది.

(ఈదశలో సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ మరియు జి. మల్లేష్ లు తమకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు.)

MR. SPEAKER : You will not be allowed. I know the importance. But I cannot help. We have to follow certain Rules. Every Question is important for some one. I can not go on violating the Rules. Once we have set up some procedure, we have to follow that. Mallesh garu, I understand all that. If you speak without mike, it will not go on record. Please, do not waste the precious time of the House.

శ్రీ బండారు సత్యానందరావు : అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో రిక్రూట్‌మెంటు లేదన్నారు. 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు పని చేస్తున్నారు. వారిని ఏవిధంగా కొనసాగిస్తున్నారు? కొత్తగా వస్తున్న గనులను ప్రైవేటు వారికి ఇవ్వకుండా ప్రభుత్వపరంగా టేకప్ చేస్తారా? ఉత్పాదకతను పెంచడం ద్వారా ఈ సంస్థను సమర్థవంతంగా ముందుకు తీసుకెళతామని చెబుతున్నారు. ఉత్పత్తి వ్యయమంటే జీతాలేగాకుండా వేరే ఖర్చులుంటాయి, విద్యుత్, డీజిల్, హెవీ మిషనరీ కొనుగోలు చేస్తే సంస్థ మీద ప్రభావం చూపే ప్రమాదం వుంది. దీని గురించి కూడా చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ప్రధానమైన సందేహం employment opportunities తగ్గిపోయాయని. Unskilled labour recruitment తగ్గిందేగానీ skilled labour ఎక్కడ కావాలో అక్కడ ఆ రిక్రూట్‌మెంటు పక్కా సిస్టం ద్వారా కొనసాగుతోంది. రెండు - 1.90 లక్షల వర్క్‌ఫోర్స్ వున్న రోజున సింగరేణి కాలరీస్ ప్రొడక్షన్ 25 మిలియన్ టన్నులు మాత్రమే వుంది. 69895 వర్క్‌ఫోర్స్ వున్న ఈరోజున 50 మిలియన్ టన్నుల టార్గెట్

పెట్టుకుని పని చేస్తోంది. ఇది ఇంప్రూవ్‌మెంట్ కాదా? ప్రైవేటువారు నిర్వహిస్తున్నారని అన్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వాళ్లు అండర్‌గ్రౌండ్ కోల్ మైన్స్‌ను ప్రైవేటు వారికి కూడా ఇస్తున్నారు. కానీ మనం అలా చేయడం లేదు. మామూలుగా కేంద్ర ప్రభుత్వం కొత్త బ్లాక్స్‌ను క్యాప్టివ్ కన్‌జమ్షన్‌కు ప్రైవేటు సంస్థలకు ఇస్తున్నప్పటికీ మన రాష్ట్రంలో 7 కొత్త బ్లాక్స్‌లో 4 బ్లాక్స్ జెన్కో వారికి కేటాయించడం జరిగింది. తక్కిన 3 ఎ.పి. మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ వారికి ఇవ్వవలసిందిగా కోరాం, ఇది కేంద్ర ప్రభుత్వం వారి పరిశీలనలో వుంది మనం జెన్కో, ఎ.పి. మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌కు ఇస్తామని చెప్పామే తప్ప మేము ప్రైవేటు వారికి ఇవ్వడం లేదు. బాగా నడుస్తున్న సంస్థను ఇంకా బాగా నడిపించడానికి మీరు కూడా సలహాలు ఇవ్వండి. ఒకప్పుడు ఇబ్బందుల్లో వున్న మాట వాస్తవమే, కానీ నేడు turn around అయి బాగా నడుస్తోంది.

## త్రవ్వకూడని ప్రాంతంలో గనుల త్రవ్వకం

ప్రశ్న నెం.170(457)

సర్వశ్రీ మంచిరెడ్డి కిషన్‌రెడ్డి(ఇబ్రహీంపట్నం), కె. హరీశ్వర్‌రెడ్డి(పరిగి), పి. మహేందర్‌రెడ్డి, టి. ప్రకాశ్ గౌడ్(రాజేంద్రనగర్), కె.యస్.రత్నం (చేవెళ్ల)– గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ మండలం, చిన్న రావిరాలలో 268 సర్వే నెంబరులో కేటాయించిన గనుల త్రవ్వకం జోన్‌కు బదులుగా గనుల త్రవ్వకం కాని ఇతర జోను క్రింద వున్న 155 సర్వే నెంబరులో 1975 నుండి గనుల త్రవ్వకాన్ని జరుపుతున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, అక్కడ తీసుకున్న చర్య ఏమిటి?

**గనులు, భూగర్భ శాఖ మంత్రి( శ్రీ బి. శ్రీనివాసరెడ్డి):**

అ) అవునండీ. భద్రతా విషయాలకు సంబంధించి, కొన్ని షరతులను తగు విధంగా విధిస్తూ స్టాప్ –గ్యాప్‌గా తాత్కాలిక ప్రాతిపదికపై ప్రస్తుతానికి అనుమతించడం జరిగింది.

ఆ) ప్రస్తుతం వున్న లీజుదారులకు రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ మండలం, బండరావిరాల గ్రామంలో 268 సర్వే నెంబరులో ఏర్పాటు చేయబడిన కొత్త గనుల త్రవ్వకం జోను నందు మెషినరీ మరియు ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకునేంతవరకు, తమ ప్రస్తుతమున్న ప్రదేశాల వద్ద తాత్కాలిక పర్మిట్లు జారీ చేయడం కోసం గనులు, భూగర్భ శాఖ డైరెక్టర్‌ను ప్రభుత్వం అనుమతించింది.

శ్రీ మంచిరెడ్డి కిషన్‌రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెప్పేటపుడు ఒక మాట ఆలోచన చేయాలి. అవునండీ, భద్రతా విషయాలకు సంబంధించిన విషయమని అంటున్నారు. క్రషర్స్ పని చేసేది అడవుల్లో, గుట్టల్లోనే. భద్రతా విషయాలను దృష్టిలో పెట్టుకునే అక్కడ పర్మిషన్స్ ఇవ్వడం జరగలేదని చెప్పడం సరైన పద్ధతి కాదు. 2006 లో జిఓయంయస్ నెం . 153 ద్వారా సర్వేనెంబర్ 268 లో 679 ఎకరాలలో దీన్ని కేటాయించడం జరిగింది. ఒక సంవత్సరం లోపల కంప్లీట్ చేసుకోవాలని అందరికీ కూడా ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. అప్పుడు మొత్తం 7, 8 క్రషర్స్ మాత్రమే వుండేవి. ఈ నాలుగైదు గ్రామాలను చూస్తే మీకే పరిస్థితి అర్థం అవుతుంది. మీద్వారా మనవి చేస్తున్నాను, దయచేసి ఒకసారి ఆ ఊరికి

వచ్చి చూస్తే మొత్తం అర్థం అవుతుంది. 7, 8 పోయి గత మూడు సంవత్సరాలలో పెరిగి ప్రస్తుతం 42 క్రషర్స్ అయ్యాయి. ఆ ప్రాంతాన్ని గమనిస్తే, పూర్తిగా డస్ట్‌తో కప్పేయబడింది. అక్కడ వున్న రోడ్లలో ప్రయాణం చేసే పరిస్థితి లేదు. సర్వే నెంబర్ 268 క్రింద ఏ రైతులకైతే సంబంధించిన 481 ఎకరాల భూమిని క్రషర్స్‌కు కేటాయించడం జరిగిందో ఆ రైతులకు గతంలో పట్టా సర్టిఫికేట్స్ ఇవ్వడం జరిగింది. కానీ ఈరోజు వారికి అక్కడ possession తీసేయడం జరిగింది. పట్టా సర్టిఫికేట్లు క్యాన్సిల్ చేయడం జరిగింది. వారికి నష్టపరిహారం కూడా చెల్లించలేదు. ప్రక్కన ఎక్కడా కూడా వారికి ల్యాండ్ ఇవ్వలేదు. ఇక్కడ 20 కిలోమీటర్ల రోడ్డుంది హయత్‌నగర్ నుంచి తారామత్‌పేట వరకు. ఆరోడ్డు వెంటా క్రషర్స్ వున్న పరిస్థితి వుంది. ఇక్కడ రోడ్డు సైడున్న తాటిచెట్లు కూడా డస్ట్‌తో మునిగిపోయాయి. బండరావిరాలలో సర్వే నెంబర్ 155, 293 లలో జరుగుతున్న అక్రమ మైనింగ్ పరిస్థితిని ఎప్పుడు తొలగిస్తారు? అదే విధంగా సర్వేనెంబర్ 268 కి సంబంధించి ఎప్పుడు చర్యలు తీసుకుంటారో చెప్పాలి. సర్వే నెంబర్ 268 లో భూములు కోల్పోయిన రైతులకు ఎప్పటిలోగా నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందో చెప్పాలని కోరుతున్నాను. అక్రమ మైనింగ్ వల్ల అక్కడ ఇళ్లు కూలిపోతున్నాయి సార్, ఇళ్లు పరైలు పోయి గోడలు బలహీనపడి సమస్యలు ఎదురవుతున్నాయి. అక్రమ మైనింగ్ పేలుళ్ల వల్ల పెంకుటిల్లు, రేకుల ఇళ్లు కూలిపోయిన బాధితులకు ప్రభుత్వమే పూర్తి సబ్సిడీతో ఇళ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం . హయత్‌నగర్ మండలం, యాచారంలో కూడా ఇదే పరిస్థితి వుంది. సర్వే నెంబర్ 268 జోన్ నుంచి క్రషర్స్‌ను పూర్తిగా తీసేయడానికి ఎంత టైము పడుతుంది? ఇప్పటికే మూడు సంవత్సరాలైంది. కొన్ని కోట్ల డబ్బులు కేటాయించారు, కానీ ఆ ఏరియాకు మాత్రం ఇప్పటి వరకు రాని పరిస్థితి వుంది.

శ్రీ బి. శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా,గౌరవ సభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డిగారు చిన్నరావిరాల లో సర్వే నెం . 155 లో జరుగుతున్న మైనింగ్‌కు సంబంధించిన విషయాన్ని అడిగారు. అందులో ఇంతవరకు డెప్యూటీ డైరెక్టర్, హైదరాబాదు ఉత్తర్వుల ద్వారా రెండు లీజులు శాంక్షన్ చేయడం జరిగింది. శైలేందర్ మరియు దయానంద్ గార్లకు పది మరియు మూడు ఎకరాల విస్తీర్ణంలో మంజూరు చేయడం జరిగింది. ఆ లీజుల్లో 03.08.08 న ఒక లీజు కాలపరిమితి ముగిసింది. రెండో లీజు కాలపరిమితి 31.7.2006 న ముగిసింది. వీరికి బండ రావిరాలలో కొత్తగా మైనింగ్ లీజు మంజూరు చేశారు. కాని కొన్ని సమస్యల వల్ల వాళ్లు ఇంకా అక్కడ పనులు ప్రారంభించలేదు. అందువల్ల అక్కడ పనులు ప్రారంభం అయ్యేవరకు, ఇదివరకు క్వారీ మంజూరైన ప్రాంతంలో పని చేయడానికి తాత్కాలిక అనుమతులు ప్రభుత్వం మంజూరు చేసింది.

ఉ.11.40

ఈ అనుమతులకు లోబడి వారికి కేటాయించిన క్వారీ పనులు ఒకటి, రెండు సంవత్సరాలు కొనసాగిస్తారు. వారు చేసే పనుల వల్ల స్థానికంగా ఉండే వారు అభ్యంతరాలు తెలుపుతున్నారు. ఆ క్వారీ పనులను చేసేటప్పుడు స్థానికులను దృష్టిలో పెట్టుకొని చేయాలని కోరడం జరిగింది. ఇది తాత్కాలిక సమస్య. చివరిగా వీరికి మూడు నెలల సమయం కేటాయించి పనులు నిలిపి వేయిస్తాము.

శ్రీ ఎమ్ కిషన్ రెడ్డి: కొత్తగా ఇళ్లు కట్టించవలసిన పరిస్థితి ఉంది. అక్కడ వారు నివసించలేని పరిస్థితి నెలకొంది. వాటికి సంబంధించిన ఫోటోలు మంత్రిగారు తప్పకుండా చూడాలి. ఆ ఫోటోలను పంపుతున్నాను.

రోడ్డు కంప్లీట్ చేయవలసిన అవసరం ఉంది. యాక్సిడెంట్సు అవుతున్నాయి. రోడ్డు మీద ఉన్న కంకరును తొలగించాలి. కుప్పలు కుప్పలుగా వేయడం జరిగింది. చాలామంది చనిపోతున్నారు. ఎప్పటి వరకు చేస్తారో తెలపాలి.

శ్రీ బి. శ్రీనివాసరెడ్డిః గౌరవ సభ్యులు చెప్పింది పరిశీలిస్తాము. మూడు నెలల్లో క్లియర్ చేసి క్వారీ ఆపించడానికి ప్రయత్నం చేస్తాము.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## బద్వేల్ నియోజక వర్గానికి రక్షిత త్రాగునీటి సరఫరా

స్వల్ప వ్యవధి ప్రశ్న 170–ఎ (485– సి)

శ్రీమతి పి. ఎం. కమలమ్మ (బద్వేలు)– గౌరవనీయులైన గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ. కడప జిల్లా బద్వేలు శాసనసభ నియోజకవర్గంలో భూగర్భ జలాలు ఫ్లోరైడ్‌కు గురైన విషయం వాస్తవమేనా?

ఆ. అనేక మంది ప్రజలు ఫ్లోరైడ్ నీటిని త్రాగడం వల్ల, దానికి తీవ్రంగా గురై శారీంక వికలాంగులుగా మారిన విషయం వాస్తవమేనా?

ఇ. బద్వేలు నియోజక వర్గానికి రక్షిత మంచినీటిని సరఫరా చేసేందుకు ప్రభుత్వం ఏవేని చర్యలను తీసుకుందా?

**గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి (శ్రీ పి. విశ్వరూపు):**

అ. అవునండీ.

ఆ. లేదండీ.

ఇ. అవునండీ.

శ్రీమతి పి.ఎం. కమలమ్మః థాంక్యూ అధ్యక్షా, అడగందే అమ్మ అయినా పెట్టదనే నానుడి. మన ముఖ్యమంత్రిగారు అడగకుండానే ప్రజలు సుఖమయమైన జీవనం సాగించడానికి అవసరమైనవన్నీ తీరుస్తున్నారు. బద్వేలు నియోజక వర్గంలో వివిధ ప్రాంతాలను పరిశీలించినప్పుడు అట్లూరు, గోపవరం, బద్వేలు మండలాల్లో పర్యటించినప్పుడు అనేక మంది వికలాంగులు కనిపించారు. కలిశపాడు మండలంలో, మరికొన్ని మండలాల్లో ముఖం మీద నల్లటి మచ్చలు వచ్చాయి. కొంతమంది వికలాంగులయ్యారు. భూగర్భజలాల్లో ఫ్లోరైడ్ ఉందేమోనని అనుమానంగా ఉంది. ఈ నేపథ్యంలో భూగర్భజలాల్లో ఫ్లోరైడ్ ఉందా? ఉన్న మాట వాస్తవమేనా? వివిధ రోగాలకు, వికలాంగత్వానికి ఫ్లోరైడ్ కాక ఇంకేమైనా ఇంప్యూరిటీస్ ఉన్నాయా? వాటిని శుద్ధి చేస్తారా? నియోజకవర్గానికి రక్షిత మంచినీటి సరఫరా అందచేస్తారా? బద్వేలులో మంచినీటికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని రోజులు ట్రాక్టర్లుతో సప్లై చేశారు. ఇప్పుడు ఆ విధంగా సప్లై చేయడం లేదు. భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్‌లాంటి మలినాలున్నాయేమో పరిశీలించాలి. స్త్రీలు మంచినీటిని

అడుగుతున్నారు. బద్వేలు మున్సిపాలిటీలో మంచినీటి సరఫరా కోసం సంబందిత అధికారులను ఆదేశించవలసిందిగా మీ తరపున సంబందిత మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. విశ్వరూపు:అధ్యక్షా, బద్వేలు నియోజక వర్గంలో 405 గ్రామాలున్నాయి. 2,03,490 మంది జనాభా ఉన్నారు. అందులో ఏడు మండలాలున్నాయి. 95 పిడబ్ల్యుసి స్కీమ్స్ ద్వారా, 59 ఎమ్‌పిడబ్ల్యు స్కీమ్స్ ద్వారా 1829 చేతి పంపుల ద్వారా నియోజక వర్గం మొత్తానికి మంచినీరు అందించడం జరుగుతుంది. బద్వేలు మండలంలో సిద్దుగారిపల్లి గ్రామంలో 1.8 పిపిఎమ్ ఫ్లోరైడ్ ఉంది. ఆ గ్రామంలో 150 మంది జనాభా ఉన్నారు. గోపవరం మండలంలో వెల్లవారిపల్లెలో 1.7 పిపిఎమ్ ఫ్లోరైడ్ ఉంది. ఆ గ్రామంలో 450 మంది జనాభా ఉన్నారు. ఈ నియోజక వర్గంలో 2009-10 సంవత్సరానికిగాను 46 పిడబ్ల్యు స్కీమ్స్ రు.2.85 లక్షలతో, ఒక సిపిడబ్ల్యు స్కీమ్ రు.10కోట్లతో డిజైన్ చేయడం జరిగింది. శాంక్షన్ చేశాము. 129 గ్రామాలను కవర్ చేస్తుంది. సిద్దుగారిపల్లి, వెల్లవారిపల్లెలో రెండు గ్రామాలు సిపిడబ్ల్యు స్కీమ్ క్రింద కవర్ అవుతున్నాయి. అట్లూరు మండలంలో 28 గ్రామాలు, గోపవరంలోని నాలుగు గ్రామాలు, డి.కోడూరు మండలంలో ఒక గ్రామం మొత్తం 163 గ్రామాలకు ఈ సిపిడబ్ల్యు స్కీమ్ కవర్ అవుతుంది. పోరుమామిళ్ల మండలంలోని గ్రామం, ఇంకా 143 వివిధ గ్రామాలు కలిపి రు.33 కోట్లతో ఒక సిపిడబ్ల్యు స్కీము కోసం ప్రపోజల్ తయారు చేయడం జరిగింది. అది కన్సిడరేషన్‌లో ఉంది. కడప జిల్లా వరల్డ్ బ్యాంకులో ఉంది. వరల్డ్ బ్యాంకు నిధులు రాగానే కడప జిల్లాలో సిపిడబ్ల్యు స్కీమ్స్ తీసుకొంటాము. ఈ స్కీమ్ ద్వారా పోరుమామిళ్లపల్లి మండలంలోని 73 గ్రామాలు, కాశీనాయని మండలంలోని 32 గ్రామాలు, కలశపాడు మండలంలోని 39 గ్రామాలు ఆ విధంగా 144 గ్రామాలలో 90,158 మంది జనాభా కవర్ అవుతున్నారు. దీని ద్వారా 90 వేల మందికి రక్షిత మంచినీరు అందిస్తాము. ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ గ్రామాలో ఆల్‌రెడీ రు.10 కోట్లతో ప్రాజెక్టు నడుస్తుంది. అది మార్చివరకు కంప్లీట్ అవుతుంది. ఆ గ్రామాలకు మంచినీరు ఇవ్వడం జరుగుసతుంది.

శ్రీమతి పి.ఎం. కమలమ్మ: మంత్రిగారు సమాధానంలో ఒక మండలం మాత్రమే చెప్పారు. మార్చిలోగా పూర్తి చేస్తామన్నారు. మిగిలిన ప్రాంతాల్లో నా నియోజక వర్గం మొత్తం ప్రాజెక్టు అంతా ఎప్పటిలోగా పూర్తి అవుతుంది.

శ్రీ కె.శ్రీనివాసులు(కోడూరు): 2006లో ముఖ్యమంత్రిగారు ప్రజాపథం వచ్చినప్పుడు సిపిడబ్ల్యు క్రింద కోడూరు నియోజక వర్గంలో పుల్లంపేట, ఓలేరుపల్లి, అన్నమయ్య బ్యాక్ వర్డ్ ఏరియాస్ క్రింద రు.6 కోట్లు శాంక్షన్ చేశారు. పనులు కూడా అయిపోయాయి. అడిషనల్‌గా రు.28 కోట్లు కావాలని ఎస్టిమేట్సు పంపించాము. దాని గురించి ఇప్పటి వరకు ఏమి రాలేదు.

ఉ 11.50

( అంతరాయం )

శ్రీ కందుల నారాయణ రెడ్డి (మార్కాపురం): మీద్వారా నాకు అవకాశం వచ్చినందుకు ధన్యవాదాలు. మాది మార్కాపురం నియోజక వర్గం సార్.

మిస్టర్ స్పీకర్ : మార్కాపురం ప్రకాశం జిల్లాకు వెళ్లిపోతుంది కదా. Then I have to go to some other opportunity I will give you. Please, I will కోడూరు, బద్వేలు గురించి మాత్రమే చెప్పండి.

శ్రీ పి. విశ్వరూప్ ః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు అడిగిన ప్రశ్నకు నేను క్లియర్‌గా సమాధానం చెప్పాను. పోరుమామిళ్ల మండలంలో వున్నటువంటి CPWC Scheme ఏదైతే వుందో ఆ స్కీంను వరల్డ్ బ్యాంకులో టేకప్ చేస్తాము. దాదాపు 90 వేల మందిని కవర్ చేసే స్కీం ఇది. దాదాపు 144 గ్రామాలు కవర్ అవుతున్నాయి కాబట్టి వరల్డ్ బ్యాంకు స్కీం డిసెంబరులోపు కంపల్సరీగా గ్రౌండ్ అవుతుంది. తప్పనిసరిగా వచ్చే సంవత్సరం చివరికల్లా ఈ స్కీం కంప్లీట్ చేసి 2011కల్లా బద్వేలు నియోజక వర్గంలో వున్నటువంటి 7 మండలాలను కవర్ చేస్తాము.

## సిరిసిల్లలో బైపాస్ రోడ్డును వేయడం

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.170-బి(485-ఐ)

శ్రీ కె. తారక రామారావు (సిరిసిల్ల)- గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) సిరిసిల్లాలో రూ.9.6 కోట్ల అంచనా వ్యయంతో శంకుస్థాపన చేసిన బైపాస్ రోడ్లకు సంబంధించిన పనులు ప్రస్తుతం ఏ దశలో వున్నాయి;

(ఆ) సదరు పనులకు సంబంధించిన భూమిని సేకరించడానికి రూ.1.5 కోట్లను ప్రభుత్వం విడు దల చేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఇ) అయితే, ఎప్పటిలోగా ఆ నిధులను విడుదల చేయడమవుతుంది?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి ( శ్రీమతి గల్లా అరుణ కుమారి ):**

(అ) భూమిని సేకరించవలసి ఉన్నందున ఇంకా పనిని ఆరంభించలేదు.

(ఆ) అవునండీ

(ఇ) ఈ విషయం పరిశీలనలో వుంది.

శ్రీ కె. తారక రామారావు ః అధ్యక్షా, మీద్వారా మంత్రిగారికి నేను చేసే విజ్ఞప్తి ఏమంటే నేను మొన్ననే ఇదే విషయమ్మై సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడడం కూడా జరిగింది. భూసేకరణకు సంబంధించి కేవలం 30 ఎకరాలు మాత్రమే సేకరించవలసి వుందని వారు స్పష్టంగా చెబుతున్నారు. ఇప్పటికే సంబంధిత ఆర్ డిఓ గారు కూడా ఆర్ అండ్ బి మినిష్టరు గారికి, వారి మినిస్ట్రీకి ప్రపోజల్ పంపించడం జరిగింది. కేవలం కోటి న్నర రూపాయలు మాత్రమే ఒకవేళ మినిష్టరు గారు మీద్వారా వారిని నేను కోరేదేమంటే వారి మంత్రిత్వ శాఖ గనుక వెంటనే ఆమోదించినట్లయితే పనులు వెంటనే ప్రారంభించడానికి ఏ రకమైన ఇబ్బందులు కూడా లేవు. దయచేసి ఎప్పటిలోగా ఫండ్స్ రిలీజ్ చేస్తారనేది మంత్రిగారు చెప్పాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి ః అధ్యక్షా, 0/0 నుండి కిలోమీటరు 4/70 వరకు సిరిసిల్ల-బైపాస్ రోడ్డును, కరీంనగర్, కామారెడ్డి రోడ్డును 37/2 వద్ద సిరిసిల్ల-సిద్ధిపేట రోడ్డును 1.8 కిలో మీటర్ల వద్ద కలు పుతూ నిర్మించడానికి ప్రభుత్వం జీవోఆర్‌టి నెం.581-టి, ఆర్ అండ్ బి, ఆర్-3 డిపార్టుమెంటు 16.4.2008

తేదీన రాష్ట్ర ప్రణాళికలో రూ.9.60 కోట్లకు పరిపాలనాపరమైన అనుమతిని మంజూరు చేసింది. తదుపరి ఈ ఉత్తర్వులలోని పేర్లను మార్పు చేస్తూ జీవోఆర్‌టి నెం.1757-టి, ఆర్ అండ్ బి, ఆర్-3 డిపార్టుమెంట్, తేది 12.6.2008న జారీ చేసింది. ఈ రోడ్డు అంచనాలలో భూసేకరణ వ్యయం కోసం రూ.1.50 కోట్లను కేటాయించాము. ఈ బైపాస్ రోడ్డు నిర్మాణపు అలైన్‌మెంట్‌లో 29.32 ఎకరాల పట్టా భూములను సేకరించడానికి సిరిసిల్ల ఆర్‌డిఓ గారు రూ.1.52 కోట్లను డిపాజిట్ చేయవలసిందిగా కోరారు. ఈ నిధులు ఇచ్చేలా ప్రతిపాదనలు అనుమతించమని ఆర్థిక శాఖకు సమర్పించడం జరిగింది. వారి నుండి అనుమతి రావలసి వుంది. వారి నుండి అనుమతి రాగానే ఈ రోడ్డుకు అవసరమైన భూసేకరణ పూర్తిచేసి బైపాస్ రోడ్డును నిర్మిస్తామని చెబుతున్నాము.

## జీరో అవర్

శ్రీ కె. విద్యాసాగరరావు (కోరుట్ల): అధ్యక్షా, కోరుట్ల నియోజక వర్గంలోని ఇబ్రహీం పట్నం మండలంలో యస్ఆర్‌యస్‌పి కెనాల్, ఫ్లడ్ ఫ్లో కెనాల్ మధ్యన గల 5 గ్రామాలు డబ్బా, మేడిపల్లి, బండలింగాపూర్, ఇబ్రహీం పట్నం, జగ్గయ్య సాగర్, వెల్లుళ్ల గ్రామాలు ఇబ్రహీం పట్నం మండలంలో వున్నాయి. దానికి సాగునీరు లేక దాదాపు 1500 ఎకరాలు ఈ చెరువుల క్రింద ఆయకట్టు వుంది. ఈ చెరువులకు నీరు వచ్చే పరిస్థితి లేక ఇంతకు ముందు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం జరిగింది. ఏదైతే ఫ్లడ్ ఫ్లో కెనాల్ పైనుంచి పోతుందో దానికి తూములు అమరిస్తే ఈ గ్రామాలకు నీళ్లు అంది, ఈ చెరువులకు నీళ్లు అందుతాయి కనుక చెరువులలో ఇప్పుడు నీరు చుక్కలేక మొత్తం ఎండిపోయి పశువులకు, ప్రజలకు చెరువులలో నీళ్లు లేక బోర్లలో కూడా అడుగంటిపోయి మంచినీళ్లు త్రాగడానికి కూడా ఈ 5 గ్రామాలలో చాలా కష్టంగా వుంది. దాదాపు 35 వేల జనాభా ఈ గ్రామాలలో వుంది. దీనికి ప్రభుత్వం చర్యలు తీసుకొని తూములు అమర్చి ఈ ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా ఈ 5 గ్రామాలను ఆదుకోవాలని ఈరోజు ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతున్నాను దానికి మీద్వారా మంత్రిగారు సమాధానం చెప్పాలని చెప్పి కోరుకుంటున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ప్రస్తావించిన అంశాన్ని పరిశీలించి సమాధానం పంపిస్తాము.

SRI AKBARUDDIN OWAISChandrayanaguttal: Hon'ble Speaker Sir, firstly, I would like to bring to your notice that up till now, we have not received a single answer for the issues which have been raised in the Zero Hour. Therefore, I am raising this issue once again.

MR.SPEAKER: I will review it in the afternoon.

SRI AKBARUDDIN OWAISI: Sir, this is about Urdu Residential Junior Colleges. When I had raised the issue in the House, the Hon'ble Minister was kind enough to convene a meeting. We have four Urdu Residential Junior Colleges in the State. The first one is in Guntur, the second one is in Kurnool, the third one is in Nizamabad and the fourth one is in Hyderabad. The mode of admission into these colleges is through an Entrance Test. The eligibility for the entrance test is 60% marks. In that regard, I had requested that there are a very few number of students possessing 60% marks. So, I requested to please cancel that entrance test and admit the students based on their merit. A meeting was conducted and the Hon'ble Minister had requested me saying that

there are no urdu students there; that there are no takers in the Junior Residential Colleges and therefore, we will convert this Urdu Residential Colleges; keeping the Urdu Residential Junior College as well and convert this college into English Residential College and this would be only for the minority students. In that regard, I had requested the Hon'ble Minister to admit the students based on their merit so that the urdu students could get admission in the Residential Colleges. They said yes in the meeting. But the instructions which were given to the authorities were on the other lines.

Sir, they started a parallel English Medium Junior College. With this, urdu language gets finished. Not only that, English Medium students who came or Telugu Medium Students who came in this English Medium Junior College, when the students wanted to take urdu as their second language, they were denied that opportunity and they were forced to take Sanskrit as their second language. When the students agitated in Guntur as also the Principal of the Guntur College objected by saying that the students do not want to take Sanskrit as their second language; that they want to take Urdu as a second language, yesterday, the Principal, Guntur College was suspended from his job and duties. What is this Sir? When the issue was raised in this House and we had a meeting with the Hon'ble Minister and when the Urdu teacher says that let the students take urdu as a second language, he has been issued with suspension orders. In those orders, he has also been asked to stay at the Headquarters Sir. In Kurnool also, the same thing happened.

Not only that Sir. Yesterday, 79 admissions took place. Not in urdu medium sir. In Telugu medium and English medium and again, they were forced to take Sanskrit as their second language. Today, in Hyderabad, in my Constituency Sir, admissions to Urdu Residential Junior Colleges are going on and the irony is that Urdu medium students are denied the opportunity whereas English medium students are getting admissions and again they have been asked not to take Urdu as a second language but to opt for Sanskrit as their second language. Is this justice Sir? Why this continuous injustice being meted out with regard to Urdu Sir? When we raise an issue in this House, why Government does not pay any attention to it Sir? Sir, I would like to request the concerned Hon'ble Minister through you to kindly cancel the Suspension Orders issued for the Principal of Guntur College as there is no lapse on his part and it is totally unjust.

SRI MOHD.AHMADULLAH: Sir, whatever the Hon'ble Member has told, I have noted it down. Reply will be sent to him.

(INTERRUPTIONS)

MR.SPEAKER: Please take your seat. You have a meeting with the Minister. I am telling you. This is Zero Hour Akbar. Please take your seat.

(INTERRUPTIONS CONTINUED FURTHER)

Please take your seat. You are a person who follows the rules. You should not break the rules. Please sit down.

SRI AKBARUDDIN OWAISI: Sir, I am requesting you. The issue has been raised in the House previously in Zero Hour, and a meeting was also convened. What is my privilege Sir? The suspension orders should be withdrawn Sir. You have to come to our rescue Sir.

MR.SPEAKER: I will come to your rescue. Let me verify the facts. I will talk to them and will get back to you. It is a matter connected with the procedure of the House. I will talk to the Minister and come back to you. Please take your seat.

మ.12.00

డా.ఏ.చంద్రావతి: థాంక్యూ స్పీకర్ సార్. మా ఖమ్మం జిల్లాలో నీటి ఎద్దడి చాలా ఎక్కువగా ఉంది. దాదాపు కరవు పరిస్థితి నెలకొని ఉంది. పాలేరు, వైరా ప్రజలందరూ సాగునీటికి, త్రాగునీటికి వైరా ప్రాజెక్టు మీదే ఆధారపడుతున్నారు. ఆ కెపాసిటీ 1.5 టి.యం.సిలకు చేరింది. వైరా ప్రాజెక్టు 18 అడుగుల ఆరంగుళాలు ఉండవలసింది 12 అడుగుల ఆరంగుళాలకు వచ్చింది. ఇంతకు ముందు పడిన వర్షం వల్ల కేవలం నేల మాత్రమే తడిచింది. గ్రౌండ్ వాటర్ లెవెల్ పెరగలేదు. దాదాపుగా 22 వేల ఎకరాలకు సంబంధించి నారు మళ్లు వేయడం జరిగింది. సాగర్ నుండి ఒక టి.యం.సి నీటిని వదిలితే వైరా మండలం తోబాటు కొణిజెర్ల మండలానికి కూడా నీటిని అందించిన వారమవుతాము. అదే విధంగా రైతులను దాదాపు పది కోట్ల రూపాయల నష్టం నుండి కాపాడిన వారమవుతాము. దయచేసి రెండు టి.యం.సిల నీటిని ఇప్పించగలిగితే బాగుంటుందని నేను మీ ద్వారా సంబంధిత మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, ఈ అంశాన్ని నోట్ చేసుకున్నాను. చర్యలు తీసుకోడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ ఇ. లక్ష్మీనారాయణ: అధ్యక్షా, నిజామాబాద్ జిల్లాలో ఉన్నటువంటి నిజాం షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి 2002వ సంవత్సరంలో కార్మికులు వి.ఆర్.ఎస్ తీసుకున్నారు. వెయ్యి మంది కార్మికుల వి.ఆర్.ఎస్ డబ్బుకు సంబంధించి అయిదు కోట్ల రూపాయలను వాళ్లు క్వార్టర్స్ విషయంలో పక్కన పెట్టడం జరిగింది. హౌస్ కమిటీకి కూడా సిఫారసు చేసింది. సిఫారసు క్రమ సంఖ్య నంబరు .23. ఆ డబ్బులు వాళ్లకు వాపసు ఇవ్వాలి. కార్మిక నాయకులు 2007వ సంవత్సరంలో ముఖ్యమంత్రి గారిని రిప్రజెంట్ చేసినప్పుడు, ముఖ్యమంత్రి గారు ఇండస్ట్రీస్ ప్రిన్సిపాల్ సెక్రటరీకి ఫైల్ తయారు చేయమని రాయడం జరిగింది. 13265 నెంబరుతో ఫైల్ తయారయ్యింది. కాని ఆ ఫైలు ఇప్పటివరకూ ముఖ్యమంత్రి గారికి సర్క్యులేట్ చేయలేదు. ఆ కార్మికులకు సంబంధించిన డబ్బులు ఇవ్వలేదు. ఫైల్ని ఎప్పుడు సర్క్యులేట్ చేస్తారు, ఎప్పటిలోగా ఈ డబ్బును కార్మికులకు అందజేస్తారు.

డా.జె.గీతారెడ్డి : అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి గారికి తెలియజేస్తాము.

శ్రీ జె. రంగారెడ్డి : అధ్యక్షా, మున్సిపల్ వర్కర్స్‌కి సంబంధించిన సమస్యను ప్రస్తావనకు తీసుకొస్తున్నాను. కామాటీలు, స్వీపర్లు ఈ విధంగా మున్సిపాలిటీలలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులు వేల సంఖ్యలో ఉన్నారు. వీళ్లకు సంబంధించిన సమస్యల పైన గతంలో మినిస్టర్‌గా ఉన్నటువంటి కోనేరు రంగారావు గారు యూనియన్లతో చర్చలు జరిపారు. చర్చలు జరిగిన తరువాత జీ.ఓను విడుదల చేశారు. 09.09.2008 న జీ.ఓ.నెం. 1289 విడుదలయ్యింది. కార్మికులకు 3900 రూపాయలు వేతనాల రూపంలో ఇవ్వాలని జీ.ఓను విడుదల చేయడం జరిగింది. దీని తరువాత మళ్లీ ఒక సర్క్యులర్‌ని కూడా విడుదల చేశారు. ఆ సర్క్యులర్‌లో సమగ్రమైన మార్గదర్శకాలేమీ లేవని ఈ 3900 రూపాయలను ఇవ్వకుండా వాటిని పెండింగ్‌లో పెట్టడం జరిగింది. అంతేకాకుండా, వీధి లైటింగ్ పనిచేసేవారికి, వాటర్ సప్లై కార్మికులకు ఈ జీవో వర్తించదని చెబుతున్నారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకుంటే, 3900 రూపాయలు కూడా చాలా తక్కువ వేతనం.

ఈ 3900 రూపాయలను కూడా కాంట్రాక్ట్ కార్మికులకు ఇవ్వకపోతే వాళ్లు ఏ రకంగా జీవనాన్ని గడుపుతారన్నది ప్రభుత్వం అర్థం చేసుకోవాలి. అదే విధంగా పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ సౌకర్యాలు వాళ్లకు లేవు. చట్ట పరమైనవి ఏవి వారికి అమలు చేయడం లేదు. ఒక రకంగా చెప్పాలంటే వాళ్లతో వెట్టిచాకిరీ చేస్తున్నారు. రాత్రి 12 గంటల నుండి ఉదయం నాలుగు గంటల వరకూ వాళ్లు డ్యూటీలు చేస్తున్నారు. వాళ్ల కష్టం ఎక్కువ, వచ్చే ఫలితం తక్కువ. ప్రభుత్వం మున్సిపల్ కార్మికులతో ఈ రకంగా వెట్టి చేయించుకోవడం సరైనది కాదు. వాళ్లకు జీవో ప్రకారం వేతనాలను అమలు చేయాలని, పి.ఎఫ్ వంటి చట్టపరమైనవన్నీ అమలు చేయాలని కోరుతున్నాను. అన్ని రకాలుగా పనిచేస్తున్న కార్మికులను ఆ జీవో పరిధిలోకి తీసుకొచ్చి వారికి వేతనాలు వర్తింపచేయాలని కోరుతున్నాను. ఇది చాలా సీరియస్ సమస్య. దయచేసి వెంటనే తగు చర్యలు తీసుకొని, మున్సిపల్ కార్మికులకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఈ అంశాన్ని నోట్ చేసుకున్నాను.

శ్రీ ఎన్. జయప్రకాశ్ నారాయణ్ : సార్, ఇవ్వాళ ఉదయం నాకొక సమాచారం అందింది. కూకట్‌పల్లి నియోజకవర్గం ఇందిరా నగర్ కాలనీలో ఒక మహిళ కల్తీ కల్లుకు పూర్తిగా బానిసై విత్‌డ్రావల్ సిండ్రోమ్ సింప్టమ్స్‌తో ఈరోజు మరణించింది. మరికొందరు పది, పదిహేను మంది ఆ కల్తీ కల్లుకు అలవాటు పడ్డవారు ఆ విత్‌డ్రావల్ వల్ల ఉన్మాద స్థితిలో ఉన్నారు. ఇది కేవలం కూకట్‌పల్లి, ఇందిరానగర్‌కి సంబంధించింది మాత్రమే కాదు. కల్తీకల్లులో క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్ కలవడం వల్ల భయంకరమైన ప్రమాదం వేలాది మందికి కలుగుతుంది. Chloral Hydrate is a narcotic substance. మీరు కాని, నేను గాని దగ్గర ఒక గ్రాము ఉంచుకున్నట్లయితే it is extraordinarily, a serious offence. రాష్ట్రంలో చాలా ప్రాంతాలలో క్లోరల్ హైడ్రేట్‌ను షాపుల్లో కొనుక్కోవచ్చు. లోక్‌సత్తా కార్యకర్తలు అదిలాబాద్ జిల్లా నిర్మల్‌లో షాప్‌కి వెళ్లి కొనగలిగారు. నా దగ్గర సాంపిల్ ఉంది. అంటే, టెక్నికల్‌గా నేను ఒక అఫెన్స్ చేసినట్లు లెక్క.. ఇంత భయంకరంగా నార్కోటిక్స్ రాష్ట్రంలో అమ్ముడుపోయి, కల్లులో దీనిని కల్తీ చేసి తాగిస్తుంటే, ఇల్లిసిట్ డిస్టిలేషన్ జరుగుతుంటే, చట్టానికి వ్యతిరేకంగా, అక్రమంగా గ్రామాలలో బెల్ట్ షాపులు పెట్టి, 15, 16 ఏళ్ల వయసులో తాగుడికి వాళ్లను బానిసలను చేస్తూ, మనమంతా ఏమీ లేనట్లు పై పైన చెప్పుకుంటున్నాము. ముఖ్యమంత్రి గారు ప్రత్యక్షంగా చూస్తున్న శాఖ ఎక్సైజ్. ఆర్థిక మంత్రి గారు వెంటనే నాతో అంటారు, నాకు బాగా తెలుసు. ఏమండీ, అందుకే కదా మేము బెల్టు షాపులను ఇంకా బాగా ప్రోత్సహించాలనుకుంటున్నాము, ఐ.డి.యల్ లేకుండా, కల్తీకల్లు లేకుండా అని. అది కాదు పద్ధతి. రాష్ట్రంలో లక్షలాది మంది సామాన్యులు నాశనం అవుతున్నారు. వేలాది మంది యువ మహిళలు ఇరవై అయిదు, ముప్పై ఏళ్ల వయసులో భర్తలు చనిపోయి వితంతువులై తాగుడుకు బనిసైపోతున్నారు. ఎన్నో గ్రామాలలో నేను చూపెట్టగలను. యుద్ధప్రాతిపదికన ఈ కల్తీ కల్లును, ఇల్లిసిట్ డిస్టిలేషన్‌ని, బెల్లు షాపులను ఆపాలని కోరుతున్నాను. అందరూ వింటారనే ఆశతో మరొక సారి మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఈ అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. చర్యలు తీసుకోడానికి ఆలోచిస్తాము.

శ్రీ యం. భిక్షపతి యాదవ్ (శేరిలింగంపల్లి): అధ్యక్షా, శాసనసభలో మొదటిసారిగా నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. శేరిలింగంపల్లిలోని ప్రభుత్వ భూముల్లో రాష్ట్ర

నలుమూలల నుండి వచ్చి భవన కార్మికులు, ఇతర కూలీలు చాలా మంది వచ్చి అనేక సంవత్సరాల నుండి అక్కడ నివశిస్తున్నారు. ప్రభుత్వం, వాటిని రెగ్యులరైజ్ చేయమని సంబంధిత యం.ఆర్.ఓలకు చెబితే, 2 003 సంవత్సరం వరకూ ఉన్నవారిని మాత్రమే రెగ్యులరైజ్ చేస్తామని చెబుతున్నారు. 2003 వరకూ ఎనభై గజాలకు మాత్రమే రెగ్యులరైజ్ చేస్తామని చెబుతున్నారు. ఆ కాలపరిమితిని 2009 వరకూ పెంచాలని అదే విధంగా 80 గజాల నుండి 120 గజాల వరకూ రెగ్యులరైజ్ చేయమని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.
మ.12.10

నేను చెప్పబోయే ముఖ్యమైన విషయం ఏమంటే ప్రభుత్వ స్థలంలో ఇళ్లు నిర్మించుకుని అనేక సంవత్సరాలనుంచి నివసిస్తున్న పేద ప్రజానీకం తమ ఇళ్లను ఇంటి పన్నుకోసం మదింపుచేసి, ఇంటి నంబర్లు ఇచ్చి పన్నులు వసూలు చేయాలని కోరుతున్నారు. కానీ అందుకు మున్సిపల్ అధికారులు ఒప్పుకోవడం లేదు. అసెస్‌మెంట్ చేయమని కోరుతుంటే కార్పోరేషన్ అధికారులు ఇంటి స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్లు అడుగుతున్నారు. ప్రభుత్వ స్థలంలో నిరుపేదలు కట్టుకున్న ఇండ్లు కావున వారివద్ద డాక్యుమెంట్లు లేవు. వారందరి ఇళ్లకు పన్ను మదింపు చేసి ఇంటి నంబర్లు కేటాయించాలని కోరుతున్నాను. ఆ మురికివాడ లలో మున్సిపాలిటీ వారు రోడ్లు వేస్తున్నారు, వీధుల్లో కుళాయిలు, వీధి దీపాలుకూడా ఏర్పాటుచేశారు. మున్సిపాలిటీ నుంచి అన్ని సౌకర్యాలు కల్పించినపుడు వారి ఇండ్లకు పన్ను అసెస్‌మెంట్ చేసినచో మున్సిపాలిటీకి కూడా ఆదాయం వస్తుంది. అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టమని జీహెచ్ఎంసీ అధికారులను అభివృద్ధి పనులు చేపట్టమని కోరితే నిధులు లేవని అంటున్నారు. ఈ విషయమై ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకొని వారి ఇండ్లను రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవసభ్యులు ప్రస్తావించిన రెగ్యులరైజేషన్, రిలాక్సేషన్‌కు సంబంధించిన విషయాలను సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకవెళతాను.

DR.P.RAVI : Thank you Speaker Sir. At the outset, let me convey my sincere thanks to our dynamic Chief Minister and his Colleagues and people of my Constituency for giving me a chance to enter into the Assembly. Speaker Sir, I am very thankful to you and to the Chief Whip for giving me a chance to speak in front of the Hon'ble Members. Sir, in Chittoor district, the rainfall is very scanty and it is below the State average. Particularly in our Constituency, it is far below the average. Wells, water tanks, irrigation projects and borewells have dried up. The ground water is totally depleted. The Handry Neeva project is going through our Constituency. In our Constituency there are so many irrigation projects like Nunjerla in Yadamarri mandalam, Guntalavanka project in Yadamarri mandalam as well as in Bangarupadu mandalam, Beerappacheruvu in Irala mandalam and Krishna Sagar is on pipeline. So many check dams are also on pipeline.

MR.SPEAKER: What is that you want?

DR.P. RAVI : If you extend the Handry Neeva water to all the irrigation tanks and irrigation projects, the ground water will improve and people will be safe. Otherwise, the entire area will becomed desert.

SRI PONNALA LAXMINARAYANA : Sir, the matter is noted. We will take necessary action.

శ్రీ డి.వై.దాసు (పామర్రు): అధ్యక్షా, ఈ పవిత్రమైన శాసనసభలో మొట్టమొదటగా మాట్లాడే అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు నమస్కారాలు తెలియజేసుకుంటున్నాను. పామర్రు నియోజకవర్గం కొత్తగా

ఏర్పడి ఎస్సీలకు రిజర్వ్ కాబడింది. పామర్రు నియోజకవర్గంలో అయిదు మండలాలున్నాయి. ముఖ్యంగా లంక గ్రామాలు ఎనిమిది ఉన్నాయి. నేను శాసనసభ్యునిగా ఎన్నికైన తరువాత ఎనిమిది లంక గ్రామాలను సందర్శించాను. అక్కడ పరిస్థితులు చాలా అధ్వాన్నంగా ఉన్న విషయాన్ని గమనించాను. పాఠశాల భవనాలు, ఆసుపత్రులు, సరైన రోడ్లు లేవు. కనీస సౌకర్యాలు లేక లంక గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గత పదిహేను సంవత్సరాలనుంచి ఏ ప్రభుత్వమూ కూడా వారి గురించి పట్టించుకొనలేదు. వారికి కావలసిన కనీస సౌకర్యాలను కల్పించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : దాసుగారూ, జీరో అవర్‌లో ఒక్క అంశంపైననే మాట్లాడండి.

శ్రీ డి.వై. దాసు : అధ్యక్షా, లంక గ్రామాలకు అన్ని శాఖలనుంచి సంబంధిత అధికారులను పంపించి వారికి కావలసిన కనీస సౌకర్యాలను కలగజేయాలని కోరుతున్నాను. అప్పుడే వారి జీవన స్థితిగతులు కొంతవరకు మెరుగుపడానికి అవకాశం ఉంటుందని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. లంక గ్రామాలలోని పిల్లలు చదువుకోవడానికి కనీసం ఆరు, ఏడు కిలోమీటర్ల దూరంలోని మండల కేంద్రానికి వెళ్లవలసి ఉంది. సగం దూరం సైకిల్ పైన, సగం దూరం కాలినడకన వెళ్లవలసిన దయనీయమైన పరిస్థితులతో వారు బాధలు పడుతున్నారు. నాలుగువేల మంది జనాభా నివసిస్తున్నా తమను ఏ ప్రభుత్వమూ పట్టించుకోవడం లేదని నా పర్యటన సమయంలో లంక గ్రామాల ప్రజలు ఏకరవు పెట్టారు. వారి బాధలు చూసి నేనెంతో కలత చెందాను. కావున ఆ విషయాలపై తగిన విధంగా స్పందించి వెంటనే లంక గ్రామాలకు సరైన కనీస సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. వారు చెప్పిన విషయాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని తగిన సమాధానం ఇస్తుంది.

శ్రీ కె. మీనాక్షి నాయుడు (ఆదోని): అధ్యక్షా, నేను ఇపుడు మైనారిటీ సంక్షేమానికి సంబంధించిన ప్రశ్న అడుగుతున్నాను. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ రాష్ట్రంలో..........

(అధికార పక్ష సభ్యులనుంచి అంతరాయం)

వాస్తవాలను మాత్రమే నేను చెబుతున్నాను.

(అధికార పక్ష సభ్యులనుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : మీనాక్షినాయుడుగారూ, నేను చెప్పేది వినండి. జీరో అవర్‌లో ఎలిగేషన్స్ లేకుండా డైరక్ట్‌గా మీరు చెప్పదలచుకున్న సమస్యను చెప్పండి.

శ్రీ కె.మీనాక్షి నాయుడు : అధ్యక్షా, నేను అదే చెబుతున్నాను. ఈ రాష్ట్రంలో మా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చాలా చోట్ల షాదీఖానాలు నిర్మించడం జరిగింది. అందులో భాగంగా నేను శాసనసభ్యునిగా ఉన్నప్పుడు నా నియోజకవర్గం ఆదోనిలో వక్ఫ్ బోర్డు స్థలంలోని ఒక ఎకరా స్థలాన్ని షాదీఖానాకు కేటాయించి 37.5 లక్షల రూపాయలతో షాదీఖానా నిర్మాణం చేపట్టడం జరిగింది. యాభై అడుగుల వెడల్పు, నూరు

అడుగుల పొడవుతో, ప్రహరీ గోడలతో నిర్మించడం జరిగింది. 2004 ఎన్నికలలో ఆదోని నుంచి కాంగ్రెస్ పార్టీ సభ్యుడు ఎన్నికయ్యాడు. ఆదోని నియోజకవర్గానికి ముఖ్యమంత్రి పర్యటనకు వచ్చినపుడు ముస్లిం మత పెద్దలు వారిని కలిసి అసంపూర్తిగా ఉన్న షాదీఖానా నిర్మాణం పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయమని కోరారు.

(అధికార పక్ష సభ్యులనుంచి అంతరాయం)

అదే చెబుతున్నాను. ఓపిక లేకపోతే ఎట్లా? 2004లో రోడ్లు భవనాల శాఖవారు ఎలక్ట్రికల్, శానిటేషన్, వాటర్‌స్లపై కల్పించడానికి కిచెన్, డైనింగ్ హాలు నిర్మాణానికి 16 లక్షలు మంజూరు చేయమని అడిగారు. ఇప్పటికి వారు నిధులు మంజూరు కోరి అయిదు సంవత్సరాలు పూర్తి అయి ఆరవ సంవత్సరంలోకి వచ్చినా కానీ ఇంతవరకు ఆ భవన నిర్మాణం పూర్తి కాలేదు. అందుకవసరమైన నిధులు మంజూరు చేయలేదు. ముఖ్యమంత్రిగారిని స్వయంగా ఆదోని పట్టణ ముస్లింలు కలిసి అడిగినపుడు ఆరు నెలలో పూర్తి చేస్తామని ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. ఆదోని పట్టణంలో రెండు లక్షల జనాభా ఉంటే అందులో యాభై వేలకు పైగా ముస్లింలు ఉన్నారు. నిన్ననే మైనారిటీ శాఖమంత్రిగారు రాష్ట్రంలో కొత్త షాదీఖానాలు కట్టడంలేదని, అసంపూర్తిగా ఉన్నవాటిని పూర్తి చేస్తామని చెప్పారు. మైనారిటీ శాఖ బడ్జెట్‌లో కేవలం 190 లక్షలు మాత్రమే కేటాయించారు. ఆదోనిలోని షాదీఖానా ఆరు సంవత్సరాలనుంచి ఆసంపూర్తిగా ఉంది. ఆ భవన ఫోటోలు కూడా మంత్రిగారికి చూపించాను. షాదీఖానాలు ఈ ప్రభుత్వం కట్టడం లేదని చెప్పారు. ఇపుడు షాదీఖానాలు నిర్మించకపోయినా మా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నిర్మాణం ప్రారంభించి, ఇప్పటికీ అసంపూర్తిగా ఉన్న వాటిని పూర్తిచేయమని కోరుతున్నాను. షాదీఖానా నిర్మాణం పూర్తిచేసి, మంత్రిగారు స్వయంగా వచ్చి ప్రారంభోత్సవం చేయాలని కూడా నేను కోరుతున్నాను. వారం రోజుల్లో నాకు సమాధానం ఇవ్వడం కాదు, అసంపూర్తిగా ఉన్న షాదీఖానాకు నిధులు మంజూరుచేసి పూర్తిచేయాలని, మంత్రిగారే వచ్చి ప్రారంభోత్సవం చేయాలని మరోసారి కోరుతున్నాను.

శ్రీ ఎం .ఎస్.అహ్మదుల్లా : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తగు చర్య తీసుకుంటాం .

మ.12.20

శ్రీ కె.నారాయణరెడ్డి : అధ్యక్షా, చాలా సంతోషం. మీ అధ్యక్షతన నాకు మొట్టమొదటి సారి మాట్లాడటానికి అవకాశం కల్పించినందుకు మీకు, మా అధ్యక్షులకు నా హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ప్రకాశం జిల్లా మన రాష్ట్రంలో అత్యంత కరువు పీడిత ప్రాంతం. గత 13 సంవత్సరాల నుంచి మనం చార్ట్ చూస్తే ప్రకాశం జిల్లాను 9 సార్లు కరువు జిల్లాగా ప్రకటించటం జరిగింది. అటువంటి జిల్లాలో ఉన్న సమస్యల్లో ప్రధానమైన సమస్య కరెంటు సమస్య. రెండవది డ్రింకింగ్ వాటర్ సమస్య. మూడవది పండ్లతోటలకు సంబంధించిన సమస్య. ఈ మూడు సమస్యలను మీ ద్వారా సంబంధిత మంత్రులకు తెలియచేయడానికి నాకు అనుమతి ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు.

ప్రకాశం జిల్లాలో పండ్లతోటలు సుమారు 40 వేల ఎకరాలు ఉంటే వాటిల్లో 25300 ఎకరాలు మా మార్కాపూర్ డివిజన్‌లోనే ఉన్నాయి. అయితే ఈ 25,300 ఎకరాల్లో 6 వేల ఎకరాల చెట్లు చనిపోవడం

జరిగింది. అయితే దీనికి కారణం పవర్, రెండవది గ్రౌండ్ వాటరు లేక ఇబ్బంది పడటం వలన ఈ రెండు సమస్యల వలన చనిపోవటం జరిగింది. అయితో ఈరోజు ప్రకాశం జిల్లాలో 4.4 మిలియన్ యూనిట్ల పవర్ వాడుతున్నారు.  అయితే నేను ఒక్కటే తెలియచేస్తున్నాను, ప్రకాశం జిల్లా కరువు పీడిత ప్రాంతము. ఎటువంటి నీటి ఆధారం లేని ప్రాంతం కాబట్టి మా జిల్లాకు 5 మిలియన్ యూనిట్ల పవర్ శాంక్షన్ చేసి మా రైతులను కాపాడవలసిందిగా నేను కోరుతున్నాను.  ట్రాన్స్‌ఫార్మర్ల సమస్య కూడా మా జిల్లాలో అధికంగా ఉంది. ఏ ట్రాన్స్‌ఫార్మర్ ఎప్పుడు వస్తుందో చెప్పలేని పరిస్థితి. ట్రాన్స్‌ఫార్మర్లు తత్కాల్ స్కీము క్రింద ఇస్తామని గతంలో చెప్పారు.  కానీ ఈనాడు తత్కాల్ స్కీము ఎట్లా పోయిందో అడ్రస్ లేకుండా పోయింది. మా డివిజన్‌లోనే 2370 మంది రైతులు తత్కాల్ స్కీము కింద ట్రాన్స్‌ఫార్మర్ల కొరకు డి.డి.లు కట్టిన వాళ్లున్నారు.  కానీ ఈరోజు వరకు కూడా ట్రాన్స్‌ఫార్మర్లు రాక ఇంప్రూవ్‌మెంట్లు మాత్రం మా నాయకుల సిఫారసుల కింద పోతున్నాయి. కాబట్టి తక్షణం మా రైతులను ఆదుకోవలసిన పరిస్థితి ఉంది.

సార్ నేను మాట్లాడటం అయిపోలేదు. డ్రింకింగ్ వాటరు గురించి చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ : జీరో అవర్‌లో ఒక అంశం గురించి మాత్రమే మాట్లాడాలి. రేపు మాట్లాడండి మరలా అవకాశం ఇస్తాను.  I will give opportunity tomorrow.  Today is not the last day to Assembly. Please sit down.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : గౌరవ సభ్యులు ప్రస్తావించిన విద్యుత్తు, త్రాగు నీరు, పండ్ల తోటలు అంశాలు నోట్ చేసుకున్నాను.  సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకు వెళ్లటం జరుగుతుంది.

శ్రీ కె.నారాయణరెడ్డి : సార్, మంచినీటి సమస్య గురించి చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ : రేపు మాట్లాడండి, రేపు మీ పార్టీ జీర్ అవర్‌లో ఇవ్వకుండా ఉంటే నేను స్పెషల్ మెన్షన్‌లో అవకాశం ఇస్తాను, కూర్చోండి.  శ్రీనివాస రావు గారూ, చెప్పండి.

శ్రీ వి.శ్రీనివాసరావు (విజయవాడ-వెస్ట్): మాది విజయవాడ వెస్ట్ నియోజక వర్గం. విజయవాడ భవానీపురంలో అధిక జనాభా ఉంది కాబట్టి అక్కడ ఒక పోలీస్ స్టేషన్ అత్యవసరంగా ఉంది. అక్కడ 6 డివిజన్లు ఉన్నాయి. కేసులు కూడా దాదాపు 500 నుంచి 600 కేసులు స్టేషన్‌లో నమోదవుతున్నాయి. మా నియోజక వర్గానికి పోలీస్ స్టేషన్ చాలా దూరంలో ఉంది. తప్పనిసరిగా భవానీపురంలో పోలీస్‌స్టేషన్ పెట్టవలసిన అవసరం ఉంది. ఎందుకంటే భవానీపురం అంతా నేషనల్ హైవేకు ఆనుకొని ఉంది. టోటల్‌గా అమ్మవారి గుడి ఘాట్‌రోడ్డుకి ప్రక్కన ఉండటం వలన దసరా, శ్రావణ మాసం, శివరాత్రి, భవానీ దీక్షలు తీసుకునే సమయాల్లో ఆ రోడ్డంతా బ్లాక్ చేయటం వలన భవానీపురం ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉంది. అక్కడ మాస్ ఏరియా కూడా చాలా ఎక్కువగా ఉంది. తప్పనిసరిగా మీరు భవానీపురంలో పోలీస్ స్టేషన్ నెలకొల్పాలని తమరి ద్వారా గౌర వ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి పి.సబిత : అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవటం జరిగింది. సమాధానం పంపించటం జరుగుతుంది.

శ్రీ కె.శ్రీశైలం గౌడ్ (కుత్బుల్లాపూర్) : అధ్యక్షా, మొట్టమొదటి సారిగా సభలో మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలు నన్ను గెలిపించి ఇక్కడకు పంపించి మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు వారికి కూడా నా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ముఖ్యంగా ఆసియా ఖండంలోనే అతి పెద్ద పారిశ్రామిక వాడ మా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం. ఆ పరిశ్రమల స్థాపనకు, వాటి విస్తరణకు గానీ పనులకు గానీ ఆ కార్యక్రమాలకు మేము వ్యతిరేకం కాదు. కానీ కుత్బుల్లాపూర్ ప్రాంతంలో కొన్ని పరిశ్రమలు కాలుష్య నియంత్రణ ప్రమాణాలను తగిన విధంగా పాటించటం లేదని మా ఆవేదన. అంతే కాకుండా ఆ పరిశ్రమలు వివక్ష ధోరణి ఈ ప్రాంత ప్రజల పట్ల శాపంగా మారింది. ఆ ప్రాంతంలో చల్లటి వాతావరణం వచ్చినప్పుడు అక్కడి కాలనీవాసులు బయటకు వెళ్లలేని పరిస్థితి. చల్లటి వాతావరణం వచ్చినప్పుడు కాలుష్యం బయటకు వదిలి పెట్టడం జరుగుతుంది. కుత్బుల్లాపూర్ ప్రాంతంలో నివసించే ప్రజలు ఆ కాలుష్య వాతావరణానికి భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎందుకంటే అదే సమయాన కొన్ని పరిశ్రమల్లో కాలుష్య వాయువులను గాలిలోకి వదులుతున్నారు. దీని వలన ఆ ప్రాంతంలోని చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు తరచుగా అస్వస్థతకు గురవుతున్నారు. కుత్బుల్లాపూర్ ప్రాంతంలోని గ్రౌండ్ వాటర్ అంతా దెబ్బతిన్నది. కేవలం మంజీరా వాటర్ మీదనే ఆధారపడుతున్నారు. ఈ కాలుష్య సమస్య గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నాను. ఇందు నిమిత్తం మంత్రులతో ఒక కమిటీ వేయాలని నేను కోరుతున్నాను. ఈ ప్రాంత కాలుష్య సమస్యపై గతంలో సర్వేపై చేసిన అధికారులు ఈ ప్రాంతంలో పొల్యూషన్ చాలా ఉందని, ఈ పొల్యూషన్ కంట్రోల్ చేయాలని చెప్పటం జరిగింది. పొల్యూషన్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : పొల్యూషన్ విషయంలో ప్రస్తావించిన అంశాన్ని సంబంధిత మంత్రి గారికి తెలియచేసి సమాధానం పంపిస్తాము.

శ్రీ జె.జగన్నాయకులు (పలాస) : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు, మా జిల్లా మంత్రివర్యులు శ్రీ ధర్మాన ప్రసాదరావు గారి ఆశీస్సులతో మా నియోజక వర్గ ప్రజల ఆదరాభిమానాలతో గెలిచి ఈరోజు 13 వ శాసనసభలో మొట్టమొదటి సారిగా మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు మీకందరికీ, మా నియోజక వర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. మా ప్రాంతీయులు స్వతంత్ర పోరాటంలో అలుపెరుగకుండా పోరాటం చేసిన వ్యక్తి, ఈ రాష్ట్రానికే వన్నె తెచ్చిన వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న గారి శతజయంతి ఉత్సవాలు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించటం మా ప్రాంతీయుడుగా..... మీకు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

మా శ్రీకాకుళం జిల్లాలో 7 మండలాల్లో కొబ్బరి, జీడి పంటలు పండిస్తున్నాం. అటు ఒరిస్సా బోర్డర్ నుంచి ఇచ్ఛాపురం, సోంపేట, కంచిలి, పలాస, మందస, వజ్రపుకొత్తూరు మండలాల్లో సుమారు 40 వేల హెక్టార్లలో జీడీ, కొబ్బరి పంటలు పండిస్తున్నాం. ఆ పంటలకు సరియైన గిట్టుబాటు రేటు తర, తరాల నుంచి లేనందువల్ల అక్కడున్న రైతాంగం అనేక పోరాటాలు చేశారు. ఇంత వరకు కూడా ఆ పంటలకు గిట్టుబాటు రేటు ఏ ప్రభుత్వం గానీ, ఏ ముఖ్యమంత్రి గానీ ఇవ్వలేదు. రైతు బాంధవులు, రైతు పక్షపాతి, ఈ రాష్ట్రానికి రైతే వెన్నెముక అని గుర్తెరిగిన మన ముఖ్యమంత్రి గారు ఆ పంటల పైన ప్రత్యేకమైన దృష్టి పెట్టి ఆ రైతాంగానికి

గిట్టుబాటు రేటు ఏర్పాటు చేసి, కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఆ రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి గారికి, సంబంధిత మంత్రి గారికి మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినటువంటి విషయాన్ని నోట్ చేసుకున్నాను. వారికి రిప్లై కూడా పంపిస్తాను. తగిన చర్య తీసుకొంటాం.
మ.12.30

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, సభ చల్లగా జరుగుతోంది. ఎంత మార్పు వచ్చింది? మీరు ఆ ఛైర్ మారడమేమో గాని, చాలా ఉలికొచ్చింది మీకు.

మిస్టర్ స్పీకర్ : మీరంతా కోపరేట్ చేస్తే, ఇంకా చల్లగా జరుగుతుంది.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : సార్, మా కోపరేషన్ తీసుకుంటున్నారు గాని, మా రెస్క్యూకి రావడం లేదు.

మిస్టర్ స్పీకర్ : మీరు అంటే మెంబర్స్ అందరూ కూడా అని. మీరు అంటే మీరు ఒక్కరే కాదు. మెంబర్స్ అంతా కూడా..

## అర్జీల సమర్పణ

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో కాంట్రాక్టుమయం అయిపోయింది. కాంట్రాక్టు లెక్చరర్లు, కాంట్రాక్టు టీచర్లు, కాంట్రాక్టు ఏఎన్ఎంలు, కాంట్రాక్టు డ్రైవర్లు, కాంట్రాక్టు కండక్టర్లు.. ఇట్లా ఏ రంగంలో చూసినా ఇవాళ వాళ్లంతా కూడా కాంట్రాక్టు పరంగా వుండి, ఎప్పుడు ఉద్యోగాలు ఊడిపోతాయో తెలియక, ప్రతి సంవత్సరం ఇవాళ వాళ్లు రెన్యువల్ చేసుకునే దౌర్భాగ్య పరిస్థితి వుంది. నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని ఒక్కటే కోరుతున్నాను. ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద వుందని నేను భావిస్తున్నాను. దయచేసి, ఏఏ రంగాల్లో అయితే ఈ కాంట్రాక్టు వ్యవస్థ వుందో వాళ్లందరినీ కూడా పర్మినెంట్ చేసి, ఉద్యోగ భద్రత కల్పించవలాని, ఆ కుటుంబాలను ఆదుకోవాలని, తద్వారా మాత్రమే ఈ వ్యవస్థ బాగుపడుతుందని చెప్పి మనవిచేస్తూ, తమరికి ఈ పిటీషన్ ఇవ్వడం జరుగుతోంది.

సార్, పార్లమెంట్ ఆమోదించిన IMCC Act, 1970 ప్రకారం Integrated Medicine పట్టభద్రులైనటువంటి బిఏఎంఎస్, బియూఎంఎస్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్లు మొదలైన ఆయుర్వేదం మరియు యునాని కోర్సుల్లో Indian system on medicine and modern medicine వాళ్లకు అల్లోపతి మెడిసిన్ చేసుకోవడానికి కూడా ఆస్కారం కల్పించాము. అందుకు, ఈ మధ్య కాలంలో వాళ్లను అలౌవ్ చేయడం లేదు, ఇబ్బందులపాలు చేస్తున్నారు. దాన్ని పరిశీలించాలని మీ ద్వారా పిటీషన్ పంపిస్తున్నాను.

(పిటీషన్స్‌ను గౌరవ సభాపతి గారికి అందజేశారు)

MR. SPEAKER : E. Pratapa Reddy Garu, you wanted to give a petition?

SRI. E. PRATAPA REDDY : Sir, this is regarding issuing of the Caste Certificates to the Budga Jangam (SC) Community. ఎందుకంటే సార్, ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. Government of India, Central Government Scheduled Castes and Scheduled Tribes Order Act No.1976, 106/176 లో బుడగ జంగాలు అందరూ వున్నారని చెప్పి క్యాస్ట్ సర్టిఫికెట్ ఇష్యూ చేయాలని చెప్పి పెట్టారు. కానీ, 2002 లో 144 జీ.ఓ. ఒకటి ఇష్యూ చేసారు. అందులో ఈ బుడగ జంగాలు కేవలం తెలంగాణా ప్రాంతంలో మాత్రమే వున్నారూ, రాయలసీమలో కర్నూలు, మిగతా ప్రాంతాల్లో లేరు అని ఇచ్చారు. ఈ రోజు చిన్న పిల్లలకు క్యాస్ట్ సర్టిఫికెట్లు ఇస్తున్నాము. చాలా ఇంపార్టెంటు. కర్నూలు జిల్లాలో బుడగ జంగాలు వున్నట్లు కలెక్టరు గారు కూడా ఎంక్వైరీ చేసి ఇవ్వడం జరిగింది. వారి రిపోర్టులన్నీ ఇందులో పెట్టి ఇస్తున్నాను. దీని మీద వెంటనే చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే ఇప్పుడు స్కూల్స్ స్టార్ట్ అయ్యాయి గనుక, ఇమిడియట్‌గా వాళ్లకు క్యాస్ట్ సర్టిఫికెట్‌లు ఇష్యూ చేసేది వుంది గనుక, కొంచెం మీరు డైరెక్షన్ ఇవ్వాలని కోరుకుంటున్నాను.

(పిటీషన్‌ను గౌరవ సభాపతి గారికి అందజేసారు)

MR. SPEAKER : Kishan Reddy Garu.. is it a Petition or a Special Mention?

శ్రీ జి. కిషన్‌రెడ్డి : పీటీషన్ సార్. అధ్యక్షా, చాలా సంతోషం. ఈ రోజు సభ బాగా జరుగుతోంది. కారణం ఒక్కటే అధ్యక్షా, ఈ రోజు సభా నాయకుడు అయిన రాజశేఖర్‌రెడ్డి గారు, ప్రతిపక్ష నాయకుడైన చంద్రబాబు నాయుడు గారు ఇద్దరూ సభలో లేరు కాబట్టి, సభ సజావుగా జరుగుతోంది.

MR. SPEAKER : No, No.. both are the guiding forces of this House and the House cannot go without both of them.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : అధ్యక్షా, నిజాం షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించిన నివేదిక ఇవ్వడం జరిగింది. దానిని ఇంతవరకు అమలుచేయలేదు. ఆ నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఎంప్లాయీస్‌కు సంబంధించిన పిటీషన్‌ను మీకు పంపిస్తున్నాను.

(పిటిషన్స్‌ను గౌ.సభాపతికి అందజేశారు)

శ్రీమతి వంగా గీత విశ్వనాథ్ : అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లాలో 7 మండలాలు కలిగిన రంపచోడవరం నియోజకవర్గం గిరిజన ప్రాంతానికి చెందిన దయనీయమైన పరిస్థితి. గత నెల రోజులుగా ఈ ఏజెన్సీ ప్రాంతాల్లో అనారోగ్య పరిస్థితుల వల్ల చాలామంది చాలా ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ డాక్టర్లు అందరూ కూడా సెలవుల మీద గాని లేదా పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదవడానికి గాని వెళ్లిపోవడం, మందులు లేకపోవడం వల్ల రోగాల బారినపడి చాలా అవస్థలు పడుతున్నారు. గత వారం రోజుల్లో పది మంది రోగాల బారినపడి చనిపోవడం జరిగింది. అంతేకాకుండా వైద్యాధికారుల లెక్కల ప్రకారం సుమారు పదివేల మంది ఇప్పటికే అనారోగ్యంతో బాధపడుతున్నారు. అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. 108 సర్వీసులు కూడా అందుకోవడానికి వీల్లేని పరిస్థితుల్లో కొండ ప్రాంతాల్లో 2, 3 కిలోమీటర్ల పైన నివాసగృహాలు వున్నాయి. అందుకని, ప్రతి మండలంలో కూడా తక్షణం వైద్య సౌకర్యాలు ఏర్పాటుచేసి, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి వారందరికీ కూడా తక్షణం వైద్య సౌకర్యాలు అందించాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ దానం నాగేందర్ : అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. తప్పకుండా దాని మీద చర్య తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ : జూలకంటి రంగారెడ్డి గారూ.. పిటీషన్. I think we will have a policy for this. First two petitions, ఎవరైతే ఇస్తారో we will allow that every day. మా సెక్రటేరియట్‌లో first two Special Mentions టైం వేసి ఇస్తారో we will allow them.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, ఏపీఎస్ఆర్‌టీసీలో పనిచేస్తున్నటువంటి డ్రైవర్లు, కండక్టర్లు వెయ్యి మంది 1997 నుండి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారు. ఇప్పటికే ఈ ఆర్టీసీ సంస్థలో పది వేల పోస్టులు ఖాళీగా వున్నాయి. 1997 నుంచి పనిచేస్తున్నా కూడా వీళ్లను పర్మినెంట్ చేసుకోలేదు. గవర్నమెంట్ కూడా పర్మినెంట్ చేసుకుంటామని చెప్పి హామీనిచ్చింది. వాళ్లు చాలా ఇబ్బందుల్లో వున్నారు. దయచేసి ఈ వెయ్యి మందిని పర్మినెంట్ చేసుకోవాలని చెప్పి తమరి ద్వారా ఈ పిటీషన్‌ను పంపిస్తున్నాను.

(పిటీషన్‌ను గౌరవ సభాపతి గారికి అందజేసారు)

MR.SPEAKER : I think, Deputy Speaker will be the Chairman of the Petitions Committee. ఈ పిటీషన్స్ అన్నీ వాళ్లు రెవ్యూ చేస్తారు. I think we will have an Assembly Committee. వాళ్లు రెవ్యూ చేయడం జరుగుతుంది.

## ప్రత్యేక ప్రస్తావన

శ్రీ ఎస్. వెంకట వీరయ్య (సత్తుపల్లి): అధ్యక్షా, మీ ద్వారా ప్రత్యేక ప్రస్తావనకు అనుమతించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇది జీరో అవర్ తరువాత అయినా కూడా దీని మీద ప్రభుత్వం రియాక్ట్ కావాలని కోరుతున్నాము. ఈ రోజు పోటీ ప్రపంచంలో ఈ రోజు కార్పోరేట్ కళాశాలల మధ్య తీవ్రమైన వార్ జరుగుతోంది. దానివల్ల చాలా మంది విద్యార్థినీ విద్యార్థులు చనిపోతున్నారు. అందుకని, మీ ద్వారా నేను కోరేది, ఈ రోజు నియంత్రణ లేని కారణంగా, విద్యార్థులను అనుమతించిన సంఖ్య కంటే ఎక్కువగా పెద్ద ఎత్తున కార్పోరేట్ కళాశాలల్లో విద్యార్థినీ విద్యార్థులను జాయిన్ చేసుకుని, అనేక మానసిక ఒత్తిడుల వల్ల చాలా మంది విద్యార్థులు చనిపోతున్నారు. నా నియోజకవర్గమైన సత్తుపల్లి, పెనుబల్లి మండలంలో లోహితారెడ్డి అనే ఒక అమ్మాయి చైతన్య కళాశాల గోడ దూకి చనిపోవడం జరిగింది. ఈ రోజు బాత్రూములు గాని, టాయ్‌లెట్లు గాని సక్రమంగా లేక.. ఇదే ఈ రోజు రెసిడెన్షియల్ హాస్టల్స్‌లో పది మంది విద్యార్థులకు ఒక టాయ్‌లెట్ కట్టిస్తున్నాము. కాని అదే కార్పోరేట్ విద్యలో వేల రూపాయలు వసూలు చేస్తున్నా కూడా, సరైన సదుపాయాలు కల్పించక విద్యార్థినీ విద్యార్థులు చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. వాళ్లు భోజన సమయానికి కానివ్వండి, చదువుకునేందుకు కూడా సరైన అవకాశాలు లేక, చాలా తక్కువ ప్లేస్‌లో ఎక్కువ మంది విద్యార్థినీ విద్యార్థులకు వసతులు కల్పించడం వల్ల చాలా ఇబ్బందిపడటం జరుగుతోంది. కాబట్టి, ఈ రోజు కార్పోరేట్ కళాశాలల మధ్య పోటీతత్వం వుండటం వల్ల, ఒక కాలేజీ కంటే ఇంకొక కాలేజీకి ఎక్కువ ర్యాంకులు రావాలన్న పేరు మీద వాళ్ల యొక్క మానసిక వికాసానికి ఏ విధమైన అవకాశాలు కల్పించకుండా ఒత్తిడి తీసుకుని రావడం వల్ల చాలా మంది..

(మైకు కట్‌చేయబడింది)

MR. SPEAKER : Right.. Minister Garu..

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు...

మిస్టర్ స్పీకర్ : వెంకట వీరయ్య గారూ.. అసలు విషయం చెప్పలేదు మీరు. మీకు పర్మిషన్ ఇచ్చింది వేరే విషయంపై మాట్లాడటానికి.

(తిరిగి గౌ. సభ్యులు శ్రీ ఎస్. వెంకట వీరయ్య గారికి మైకు ఇవ్వబడింది)

శ్రీ ఎస్. వెంకట వీరయ్య : అధ్యక్షా, ఆ చనిపోయిన అమ్మాయి కుటుంబాన్ని కూడా ఆదుకునేందుకు కాలేజీ వాళ్లు ముందుకు రాలేదు. అందుకని, మీ ద్వారా శాసనసభ్యులతో ఒక హౌస్ కమిటీని వేసి, ఈ కార్పోరేట్ విద్యా కళాశాలల్లో జరుగుతున్న ఈ యొక్క నిర్బంధ విధానాన్ని పరిశీలించేందుకు ఒక అవకాశాన్ని ఇవ్వవలసిందిగా మీ ద్వారా నేను మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, వారికి తగిన సమాధానం ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ ఇ. రాజేందర్ : స్పెషల్ మెన్షన్ సార్..

మిస్టర్ స్పీకర్ : మీది అయిపోయింది కదా! ఇన్ని అవకాశాలు తీసుకుంటే ఎట్లా? రాజేందర్ గారూ..

## 2009 - 2010 సం.పు ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెట్ )
## గ్రాంట్ల కొరకు అభ్యర్థన (10వ రోజు ఓటింగ్)

**అభ్యర్థన నెం. XII (12) – పాఠశాల విద్య**
**అభ్యర్థన నెం. XIII (13) – ఉన్నల విద్య**
**అభ్యర్థన నెం. XIIV (14) – సాంకేతిక విద్య**
**అభ్యర్థన నెం. XV (15) – క్రీడలు, యువజన సేవలు**
**అభ్యర్థన నెం. XVI (16) – వైద్య, ఆరోగ్యం**

MR.SPEAKER: Now, we will move the Demands.

SRI D.MANIKYA VARA PRASAD RAO (MINISTER FOR SECONDARY EDUCATION): Sir, with your permission I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 8413,75,02,000/- under Demand No. XII (12) - School Education".

SMT. V.SUNITHA LAXMA REDDY (MINISTER FOR MINOR IRRIGATION); On behalf of Minister for Higher Education, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 1919,82,33,000/- under Demand No. XIII (13) - Higher Education".

SRI GADE VENKATA REDDY (MINISTER FOR ENDOWMENTS) : On behalf of Minister for Law, Courts, Technical Education, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 817,44,40,000/- under Demand No. XIV (14) - Technical Education".

SRI GADE VENKATA REDDY (MINISTER FOR ENDOWMENTS) : On behalf of Minister for Information Technology, Youth Services and Sports, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 78,29,79,000/- under Demand No. XV (15)- Sports and Youth Services".

SRI DANAM NAGENDER (MINISTER FOR HEALTH & FAMILY WELFARE) : Sir, with your permission I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 3821,40, 70,000/- under Demand No. XVI (16) - Medical and Health".

MR.SPEAKER: All the Demands are moved.

Cut Motions from 191 to 252 are moved.

మ.12.40

## రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితితో పాటు విద్యుచ్ఛక్తి సరఫరా గురించి (కొనసాగింపు)

MR.SPEAKER: REPLY ON DROUGHT, MINISTER FOR AGRICULTURE.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి ః అధ్యక్షా, నాలుగు రోజులు సుధీర్ఘమైనటువంటి చర్చ ఈ శాసనసభలో జరిగింది. " **ఆలస్యంగా కురుస్తున్న వర్షాలు – వర్షాభావం–దాని పర్యావసానం – గౌరవ సభ్యుల నుంచి సూచనలు – ప్రభుత్వం చేపట్టవలసిన బాధ్యతలు** " వాటికి సంబంధించి.. నిన్ననే రెవెన్యూ మంత్రిగారు చాలా విస్తారంగా మాట్లాడారు. I confine only to Agriculture. ఖరీఫ్‌లో రెండు కోట్ల ఎకరాలలో సాగు కావాలి. ఈనాటికి కోటి 50 లక్షల ఎకరాలలో సాగు కావాలి. అలాంటిది, వర్షాలు బాగా ఆలస్యమైనందువల్ల కేవలం ఒక కోటి 5 లక్షల ఎకరాలలో మాత్రమే ఇంతవరకూ సాగు అయ్యింది. కొంత విస్తీర్ణంలో పైర్లు వేసిన దానిలో కూడా కోటీ 5 లక్షల ఎకరాలలో ఏదైతే పైర్లు వేశామో, కొంత విస్తీర్ణంలో వాడిపోవడమో.. ఎండిపోవడం కూడా జరుగుతావుంది. ఇటీవలనే గత మూడూ నాలుగు రోజులుగా వచ్చిన వర్షాల వల్ల వచ్చే అయిదారు రోజుల్లో, వారం రోజుల లోపల మరో 20 లక్షల ఎకరాలు సాగు అయ్యేటువంటి ఆస్కారముంది. ఇటీవల వచ్చినటువంటి వర్షాల వల్ల వాడిపోతున్నటువంటి కొన్ని పొలాల్లో మళ్లీ డిఫరెంట్ పర్సెంటేజస్‌తో రెవైవ్‌అయ్యేటువంటి అవకాశం

ఉంది. ఈ ఖరీఫ్ సీజన్‌కు మొత్తం 40 లక్షల క్వింటాల విత్తనం తయారు చేసి, అందులో 13 లక్షల క్వింటాల విత్తనం దాదాపు రూ.153 కోట్లతో సబ్సిడీ కూడా ఇచ్చి, రైతు పంట పెట్టమని చర్యలు తీసుకున్నాము. దురదృష్టం, మొత్తం విస్తీర్ణం మనం సాగు చేయలేకపోయాము. దాదాపు 45 లక్షల ఎకరాలలో సాగు చేయవలసినదాన్లో ఈనాటికి, ఇంకా చేయలేకపోయినాం. అందుకోసం అగ్రికల్చర్ యూనివర్శిటీ ఎప్పటికప్పుడు మాకు గైడ్ చేస్తుంది. ప్రత్యామ్నాయ పంటలు పెట్టడానికి కావలసిన విత్తనం ఏమి కావాలి? ఏఏ ప్రాంతాలలో ఏఏ విత్తనం ఏఏ సమయంలో వేయాల్సి ఉంటుందని మాకు గైడ్ చేస్తున్నారు. దాని ప్రకారం ఇప్పటికి 3 లక్షల 71 వేల క్వింటాళ్ల విత్తనం ప్రత్యామ్నాయ పంటల కోసం అవసరం, దానికి దాదాపు రూ.91 కోట్లు మళ్లీ అదనంగా ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వాల్సిన అవసరముందని నిర్ధారించినాం. ఇప్పటికే, లక్షా 23 వేల క్వింటాళ్ల విత్తనాన్ని జిల్లాల్లో ఉంచినాం, 68 వేల క్వింటాళ్ల వరకు ఇప్పటికే రైతులు కూడా దానిని తీసుకున్నట్లు మా అధికారుల నుంచి నాకు సమాచారం వచ్చింది. Almost every day దీనిని రెవ్యూ చేస్తున్నాం, క్లోజ్‌గా మోనిటర్ చేస్తున్నాం. నిన్నటిరోజు కూడా రాష్ట్రంలో ఉన్న 22 మంది జాయింట్ డైరెక్టర్స్ అఫ్ అగ్రికల్చర్, ఆల్ సీనియర్ ఆఫీసర్స్‌తో సమీక్ష చేశాం. మరి ఎక్కడైతే వర్షాలు కురిసినాయో, అక్కడ బాగా ఊపందుకున్నది. మళ్లా ప్రత్యామ్నాయ పంటలు కొన్నిచోట్ల వాళ్లు ఒరిజినల్‌గా వేయాలనుకున్న పంటలు వేస్తున్నారు. కొన్నిచోట్ల ప్రత్యామ్నాయ పంటలు కూడా బాగా ఊపందుకున్నది. వాళ్లకి కూడా చాలా స్పష్టంగా ఆదేశాలిచ్చినాం. ఎక్కడా ఏమారకుండా.. ఏ ఒక్క రైతు అగ్రికల్చర్ ఆఫీసర్ దగ్గరకు వచ్చి, పలాన విత్తనం కావాలంటే, అతను రిటన్ పోకుండా వాళ్లకు ఆ విత్తనం అందుబాటులో ఉండే విధంగా చూడమని ఆదేశాలు కూడా ఇచ్చాం. సీడ్ కార్పొరేషన్, మిగిలిన కార్పొరేషన్స్ అన్ని కూడా they are geared up to it అధ్యక్షా.

ముఖ్యమంత్రిగారు స్వయంగా అనేకసార్లు సమీక్ష చేశారు. ఇటీవలనే గత రెండు రోజుల క్రితం ప్రధానమంత్రిగారి దగ్గర కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు, ముఖ్యమంత్రుల సమావేశంలో హాజరై ఇక్కడ మనం చేపడుతున్న కార్యక్రమాల గురించి చెబుతూనే.. కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా ఏవిధమైన సహకారం కావాలని కూడా వారడిగారు. ఇవ్వాళ, కాంగ్రెస్ పార్టీ కూడా సిడబ్ల్యుసి, మా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీలో కూడా శ్రీమతి సోనియా గాంధీగారి ఆధ్వర్యంలో ఈరోజు ప్రత్యేకమైనటువంటి సమావేశాన్ని కూడా పెట్టినారు. మరి గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ ప్రత్యేకమైన సమావేశానికి కరువు గురించి మాట్లాడేందుకు ఢిల్లీకి వెళ్లినారు. 20 వ తేది మళ్లీ ఇక్కడ హైదరాబాద్‌లో నాతో రెవెన్యూ మినిస్టర్ మిగిలిన సంబంధిత మంత్రులతో కూడా ప్రత్యేకమైన సమావేశాన్ని దీనికి సంబంధించి ఏర్పాటు చేశారు. మళ్లీ 21వ తేది శరద్‌పవార్ గారు ఢిల్లీకి అందరు అగ్రికల్చర్ మినిస్టర్లను పిలిచారు, దానికి నేను మా అధికారులు కూడా వెళ్లుతున్నాం. ఇప్పటికే మేం చేపట్టినటువంటి కార్యక్రమాలు without waiting, Government of India నుంచి ఏమి వస్తుందని వెయిట్ చేయకుండా ఇప్పటకే మేమైతే చర్యలను చేపట్టినాం. మరి మేం చేపడుతున్నటువంటి చర్యలకు వాళ్లు కూడా తోడు ఉండాలని చెప్పి, రిప్రజెంట్ చేయడానికి వాళ్లే కాల్ చేశారు మమ్మల్ని రమ్మని చెప్పారు, దానికి వెళ్లుతున్నాం. 22వ తేది గౌరవ ముఖ్యమంత్రిగారు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడబోతున్నారు. దానికి సంబంధించి పూర్తిగా ఈ కరువు, ఈ వర్షాభావం వల్ల ఎదురైనటువంటి అగ్రికల్చర్‌గాని, మిగిలినటువంటి అన్ని అంశాలు కూడా అందులో మరింత వివరంగా వాళ్లకు డైరెక్షన్స్ ఇవ్వడం జరుగుతుంది. అగ్రికల్చర్‌కి సంబంధించి కూడా గౌరవ సభ్యులు చాలా విషయాలు ప్రస్తావించారు. అన్ని విషయాల గురించి నేను చెప్పాలంటే చాలా సమయం పడుతుంది. కాని, కొన్ని ముఖ్యమైన విషయాలు ప్రస్తావించే ప్రయత్నం చేస్తాను. ఒక wild allegations or sweeping remarks అని నేను చెప్పాలి. ఈ ప్రభుత్వం వ్యవసాయానికి బడ్జెట్ కేటాయింపులు గాని లేకపోతే

రైతులకు ఇవ్వాల్సిన కేటాయింపులు, చర్యలు చాలా నామమాత్రంగా ఉన్నాయనేది అన్నారు. గౌరవ సభ్యుల యొక్క ఇన్ఫర్మేషన్ కోసం ఒక రెండు మూడు విషయాలు మాత్రమే నేను చెప్పడానికి ప్రయత్నం చేస్తాను. ఒక్క అగ్రికల్చరే తీసుకున్న కూడ 2003-04లో బడ్జెట్ కేటాయిపులు రూ.1,242 కోట్లు ఉంటే, ఈ సంవత్సరం రూ.2,612 కోట్లు ఉంది, దీనికి అదనంగా I am assuring the House that this will not stop here. డెఫినెట్‌గా ఇది రూ.3 వేల కోట్లకు పైబడి వెళ్లుతుందని హామీ ఇస్తున్నాను. ఎందుకంటే, may be for Insurance or for other things, last year it was four thousand cores అని దానికి కంపేర్ చేసి చూస్తున్నారు. గత సంవత్సరం ఒక్కొక్క రైతుకి రూ.5 వేలు ఇవ్వడం ద్వారా దాదాపు రూ.18 వందల కోట్లు మనం అదనంగా ఇవ్వాల్సి వచ్చింది. అందువల్ల ఆ ఫిగర్ రూ.4 వేల కోట్లకు పెరిగింది. Even otherwise, when compared to any other previous years. తప్పకుండా ఈ సంవత్సరం కూడా బాగా చేస్తామనేటువంటి విషయం అధ్యక్షా.. వ్యవసాయాన్ని ప్రత్యేకంగా దానినొక్కటే సపరేటుగా చూడటం కూడా సరైనది కాదనేటువంటిది గౌరవ సభ్యులు అర్థంచేసుకోగలుగుతారు.

మ.12.50

2003-04 సంవత్సరంలో అగ్రికల్చర్‌కు, ఇరిగేషన్‌కు చాలా కేటాయింపులు అవసరమయ్యాయి. గత ప్రభుత్వం ఆరోజు 1765 కోట్ల రూపాయల కేటాయింపులు చేస్తే ఈ సంవత్సరం కేటాయింపులు 18,500 కోట్ల రూపాయలు. ఇది కేవలం రైతుల కోసమేనన్న విషయాన్ని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువెల్తున్నాను.

ఒకటి ప్రకృతి వైపరీత్యం వచ్చినప్పుడు వారిని వెంటనే ఆదుకునే చర్యలు ఒకటైతే , ఎటువంటి ప్రకృతి వైపరీత్యాలు వచ్చినా కూడా శాశ్వత పరిష్కార మార్గాలనేవి కూడా సమానంగా అంత ఎక్కువ జరగాల్సిన అసరమున్నది. ఈ ప్రభుత్వమైతే రాష్ట్రంలో శాశ్వతంగా దుర్భిక్షాన్ని తొలగించడానికి, మళ్లీ రాబోయే తరం వారు ఇటువంటి దుర్భిక్షం మాట వినకూడదనే ఉద్దేశ్యంతో, దానికి సుంబంధించిన చర్యలు తీసుకోవాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

కరవు గురించి నాలాంటి వాడికి బాగా తెలుసు. అనంతపురం జిల్లాలో గడచిన వంద సంవత్సరాలలో అరవై సంవత్సరాలు కరవుతో నలిగిపోతున్న వాళ్లం మేము. అందువల్ల కరవు గురించి శాశ్వత పరిష్కారం కోసం మేం ప్రయత్నం చేస్తున్నాం. అందువల్లనే మా ప్రభుత్వం జలయజ్ఞానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న విషయం మీ దృష్టికి తీసుకొస్తున్నాను.

ఉదాహరణకు అనంతపురం జిల్లాకు సంబంధించి ఒక విషయం చెబుతాను. అనంతపురం జిల్లాలో ముప్పై అయిదు లక్షల ఎకరాల సాగు భూమి ఉంటే కేవలం లక్ష ఎకరాల భూమి మాత్రమే ఈ రోజు సర్ఫేస్ వాటర్‌తో సాగవుతున్నది. ఇంకా ముప్పై నాలుగు లక్షల ఎకరాల భూమి వర్షాధారంతో ఆధారపడి ఉన్నది. అలాంటి చోట ఈరోజు నాలుగు లక్షల ఎకరాలకు అదనంగా నీరు ఇవ్వడానికి అనంత వెంకట్ రెడ్డి హంద్రీ నీవా పథకం ప్రారంభం చేస్తే, రామారావుగారు ఉన్నప్పుడు ఆరోజు రాయలసీమ ఉద్యమం ద్వారా ప్రారంభం చేస్తే దురదృష్టవశాత్తు అనేక సార్లు ....................

ఎందుకంటే గౌరవ చంద్రబాబు నాయుడు గారు కూడా ఇక్కడే ఉన్నారు. వాళ్లు దానికి 1996, 1998 పార్లమెంట్ ఎలకన్స్, 1999 జనరల్ ఎలక్షన్స్ ముందు మూడు సార్లు భూమి పూజ చేయడం జరిగింది. ఈ విషయం నేను విమర్శించడం కోసం చెప్పడం లేదు. కేవలం మనం తెలుసుకోవడానికి చేస్తున్న ప్రయత్నం మాత్రమే.

డా. నాగం జనార్ధన్ రెడ్డిః - అధ్యక్షా, Point of Order. ఈరోజు కరవు మీద చర్చ జరుగుతున్నది. మినిస్టర్ గారు సబ్జెక్టును డీవియేట్ చేస్తున్నారు.

MR.DY.SPEAKER:- Please Quote the Rule.

DR.NAGAM JANARDHAN REDDY:- Under Rule 342. చదవమంటే చదువుతాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః - చదవండి.

DR.NAGAM JANARDHAN REDDY:- Sir. he is deviating from the business.

MR.DY.SPEAKER:- If you want to get a point across it would make sense if you say that you want to add something to the deliberations. అంతే గాని మళ్లీ దానికి Point of Order అంటే ఎలా?

DR.NAGAM JANARDHAN REDDY:-Sir, I humbly submit that this is not the discussion on the irrigation. This is only on the agriculture and drought. ఈరోజు ప్రాజెక్టులలో నీళ్లు లేవు. కాలువల్లో నీళ్లు పారడం లేదు. This is the Drought Manual. కంటింజెన్సీ ప్లాన్‌లో ఏమున్నదనే దానికి నేను ఒక సెంటెన్స్‌ను చదివి వినిపిస్తాను. The contingency plan shall cover the following action programme arising need of short duration of varieties and providing 50% subsidy. Arranging plant protection chemicals at 50% subsidy and arranging fertilizers at 50% subsidy. వీరు ఒక కంటింజెన్సీ ప్లాన్ డిక్లేర్ చేసేది పోయి గత ప్రభుత్వం వారు ప్రాజెక్టులు కట్టలేదు, కేవలం శంకుస్థాపనలు చేశారు అంటున్నారు. శసకుస్థాపనల విషయం కూడా మాట్లాడదాం. We are ready to discuss on that. మీరు చేసిన శంకుస్థాపనలు, పిలిచిన టెండర్లకు సంబంధించిన అవినీతిని గురించి కూడా మాట్లాడదాం.

SRI AKBARUDDIN OWAISI:- Hon'ble Deputy Speaker, Sir, I want to raise an important point. Please see the Rule position. Page no. 25. 'SHORT DISCUSSION ON MATTERS OF URGENT PU BLIC IMPORTANCE."

"61. If the Speaker is satisfied after calling for such information from the member who has given notice and from the Minister as he may consider necessary that the matter is urgent and is of sufficient importance to be raised in the Assembly at an early date he may admit the notice and in consultation with the Leader of the House fix the date on which such matter may be taken up for discussion and allow such time for discussion not exceeding two hours as he may consider appropriate in the circumstances."

I am not blaming any body, I am requesting you Sir, This is the Short Discussion This needs to end by two hours. But we have started this on 13th and to-day is 19th. To-

day, Demand No. IV was moved. We have 40 demands which have been coming up in 8 groups. The working days left are only 8. The last day would be "Appropriation Bill" How and where these remaining demands go? We raise the question, and we want to elaborate the question, the Chair, tells us "please you can raise this in Demand, please sit down.". We prepare so much before we come here, if the demands are not coming, how do we address, where do we address, how do we say that where things are going wrong and where things are going right.

My humble request to you is that please end this discussion. In the B.A.C. it was decided, before all the Floor Leaders, whenever we are taking up a short discussion, one demand will also be taken up on the same day. From 13th till to-day (19th), only short discussions are taken up and no demand has been taken up. This is very wrong. I request all the Political leaders let us end up this discussion at the earliest and taken up demand.

MR.DY.SPEAKER:- I totally agree with you. Most things which are going wrong which should be going right in this House, at the same time , the enormity of the situation , the Speaker has taken a decision to extend the time allocated for discussion on the subject. Till to-day, the time allocated for discussion on the subject has been 7 hours and 10 minutes time used by various parties. It still needs some more time from the Government side for reply. After that, the Hon'ble Chief Minister will reply to-morrow.

I request you also to understand because the drought situation is prevailing in the State, all the Hon'ble Members have requested the Speaker to allot more time for discussion and accordingly, the Speaker has agreed keeping their views and demand.

SRI AKBARUDDIN OWAISI: What is the sanctity of the B.A.C. when all the political parties have agreed when we have to take the short discussion and demands? All the political parties have decided in the BAC.

MR. DEPUTY SPEAKER :- Owaisi Sahab, I will bring it to the notice of the Hon'ble Speaker and he will make a decision on that.
I emphasize with you that is the reason why I said there are more things which are going wrong than things which should be going right. I perfectly emphasize with you.

Minister Garu,

మ. 1.00

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, గౌరవ అక్బరుద్దీన్ ఓవైసి గారు చెప్పినటువంటిదానిలో మేము కూడా పూర్తిగా ఏకీభవిస్తున్నాం. మీరు ఏవిధంగా సభను నడిపినా కూడా, దానికి సహకరించడానికి మా వైపు నుండి మేము సిద్ధంగా వున్నాం. Your decision is ultimate and final. అదే విధంగా గౌరవ నాగం జనార్ధన్ రెడ్డి గారు ఇంటర్‌విన్ అవుతూ, నేను డీవియేట్ అవుతున్నాననేటటువంటి మాటను వారన్నారు. బహుశా వారు మధ్యలో వచ్చినట్టున్నారు. నేను వారికి మనవి చేసేదేమిటంటే, కరువును ఎదుర్కోవడమనేటటువంటిది రెండు రకాలు. అందులో ఒకటి, కరువు వచ్చినప్పుడు వెంటనే మనం చేపట్టవలసినటువంటి కార్యక్రమాలు, రెండవది శాశ్విత కరువు పరిష్కారాల కోసం చేయవలసినటువంటి కార్యక్రమాలని చెబుతూ, నేను ఇరిగేషన్‌కు సంబంధించి దాని ప్రాధాన్యతను గుర్తుచేస్తున్నాను. It is not levelling any allegations అదంతా ఏమి కాదు. దయచేసి మీరు కూడా దాన్ని భుజాలు తడుముకునేటటువంటి ప్రయత్నం చేయకపోతే, మంచిదని నేనైతే అనుకుంటాను.

అధ్యక్షా, మా మిత్రుడు కేశవ్ గారు అనంతపురం జిల్లా గురించి చాలా మాట్లాడారు. నేను వారికి ఒక్కటే మనవి చేస్తున్నాను. రైట్, గతంలో ఏ విధంగా చేసినారనే అంశాన్ని ప్రక్కన పెట్టినట్లైతే, On behalf of the Government, I am assuring you. ఇప్పటికే అనంతపురం జిల్లాలో, అనంత వెంకటరెడ్డి హంద్రీ నీవా పనులు శరవేగంతో జరుగుతున్నాయి. త్రాగునీటి విషయానికి వస్తే, శ్రీరామ రెడ్డి డ్రింకింగ్ వాటర్, even అది కూడా పర్మనెంట్ సొల్యూషన్.

MR. DEPUTY SPEAKER: Can't you hear for few minutes?

(అంతరాయం)

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: జె.సి.నాగిరెడ్డి త్రాగునీటి పథకం.........

(అంతరాయం)

అధ్యక్షా, కరువు గురించి శాసన సభలో ఎప్పుడు మాట్లాడినా కూడా, అనంతపురం జిల్లా వాళ్లకు ఇక్కడ ప్రత్యేక స్థానం వుంటుంది. ఎందుకంటే, కేశవ్ గారు గానీ లేకపోతే శైలజానాథ్ గారు గానీ..................

(సభలో ప్రతిపక్షపార్టీ సభ్యుడైన శ్రీ మండవ వెంకటేశ్వరరావుగారు మాట్లాడుతుండగా)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: యస్, ఏమి చెప్పండి.

శ్రీ మండవ వెంకటేశ్వరరావు: సార్, మంత్రిగారు తెలుగుదేశం పార్టీ గురించి మాట్లాడుతున్నారు, మాకు అభ్యంతరం లేదు. అటువంటివి వినడానికి కూడా మేము సిద్ధంగా వున్నాం. సభను కావాలంటే సాయంకాలందాక నడపండి. ఎందుకంటే మీరేమో టైమ్‌కు సభను ముగిస్తారు. మీరే చెప్పండి, కరువుపై మేము మాట్లాడిన దాంట్లో ఎక్కడైనా ఏమైనా డీవియేషన్స్ వున్నాయా? అందరం కూడా స్పెసిఫిక్‌గా డిమాండ్స్ అడిగితే, ఒక డిమాండ్‌కు, కనీసం ఒక సమధానమైనా చెప్పకుండా, ఇద్దరు మంత్రులను మార్చి, మరల మూడవ కృష్ణుడు, నాల్గవ కృష్ణుడిలాగ పెట్టి, ముఖ్యమంత్రిగారు వచ్చినదాక ఆగితే ఎట్లైతుంది.?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: కాదండి, మీ గౌరవ సభ్యుడు మాట్లాడిన అంశాన్నే వారు ప్రస్తావిస్తున్నారు గదా! కేశవ్ గారు మాట్లాడిందే మంత్రిగారు ప్రస్తావిస్తున్నారు.

శ్రీ మండవ వెంకటేశ్వరరావు: ఒక అర్థగంటకు నలుగురు మంత్రులు ఆన్సర్ చెప్పినటువంటిది, ఇప్పుడు క్రొత్త చరిత్ర సార్.

MR.DEPUTY SPEAKER: That's why, Do not waste any more time. Yes, Minister garu please continue.

(అంతరాయం)

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, ఈ డిస్టర్‌బెన్స్ లేకుంటే నేను ఒక పది నిమిషాల్లో ముగించేస్తాను. లేట్ చేస్తామంటే వాళ్లిష్టం. ఈరోజు అనంతపురం జిల్లాకు సంబంధించి అనేకమైన చర్యలను ప్రభుత్వం చేపట్టింది.

అనంత వెంకటరెడ్డి హంద్రీ నీవా స్కీమ్ గానీ, అదేవిధంగా పి.ఏ.పి.ఆర్.కు పది టి.ఎం.సి.ల నీళ్లు గానీ, లేకపోతే హెచ్.ఎల్.సి. మాడ్రనైజేషన్ స్కీమ్‌కు రూ.450.00 కోట్లతో చేసే పనులుగానీ, వీటితో పాటు డ్రింకింగ్ వాటర్ విషయంలో, త్రాగునీటి విషయంలో శాశ్వితమైనటువంటి పరిష్కారం ఏమిటంటే, శ్రీరామరెడ్డి డ్రింకింగ్ వాటర్, లేకపోతే జె.సి.నాగిరెడ్డి డ్రింకింగ్ వాటర్ ఇవన్నీకూడా జిల్లాలో జరుగుతున్నాయి. నేను గౌరవ సభ్యులకు ఒకటే మనవి చేస్తున్నాను. ప్రజలకు త్రాగునీటి అవసరాలను తీర్చే విషయంలో, It is not a challenge. It is our commitment. ఈ సాగు నీటికి సంబంధించి, ఈ త్రాగునీటికి సంబంధించి మేము ఆ స్కీములను పూర్తిచేయనట్లైతే, అనంత వెంకటరెడ్డి హంద్రీ నీవా నుంచి ఉరవకొండ, కళ్యాణదుర్గం ప్రాంతాల ప్రజలకు నీరు ఇవ్వకుండినట్లైతే , జిల్లాలోని 1800 గ్రామాల ప్రజలకు మేము త్రాగునీరు శాశ్వితంగా ఇవ్వకుండినట్లైతే, ఏడు మునిసిపాలిటీల్లో త్రాగునీటి శాశ్విత పరిష్కారం చేయకుండినట్లైతే, వచ్చే ఎలక్షన్స్‌లో, జిల్లాలో నేనే కాదు, మా జిల్లాలో కాంగ్రెస్‌పార్టీ నుంచి ఏ ఒక్కరూ నామినేషన్‌లు కూడా వేయం. This is our commitment Sir. నేను మాట్లాడింది అనంతపురం జిల్లా గురించి.

Like so, రాష్ట్రంలో ఈ రోజున మా ప్రభుత్వం చేపట్టిన అన్ని కార్యక్రమాలు కూడా పూర్తిచేస్తేనే, ఈరోజున జలయజ్ఞంగానీ, త్రాగునీటి శాశ్విత పరిష్కారం చేస్తేనే గానీ, శాశ్విత పరిష్కారం చేయడం ద్వారానే దీనికి విరుగుడు అని మేము భావిస్తున్నాం. We strongly believe.

తరువాత రాష్ట్రంలో ఇలాంటి కరువు వచ్చినప్పుడు, రైతులు పంట నష్టపోయినప్పుడు, ఇన్‌పుట్ సబ్సిడి ఇవ్వడమనేది ప్రభుత్వానికి అనవాయితీగా వస్తున్నది. గతంలో, ఒకసారి మీరు చూసినట్లైతే, కేవలం సన్నకారు,చిన్నకారు రైతులకు మాత్రమే ఈ ఇన్‌పుట్ సబ్సిడి అనేది రైతులకు ప్రభుత్వం ఇచ్చే విధానం వుండేది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎంత పెద్ద రైతైనా, ఐదు ఎకరాల వరకు ఈరోజు ఇన్‌పుట్ సబ్సిడి ఇస్తున్నటువంటి ప్రభుత్వం మాది. ఇటువంటి కరువులోనో లేకపోతే ఫ్లడ్స్‌లోనో పంట నష్టపోయినప్పుడు రైతులకు. ఆ ఇన్‌పుట్ సబ్సిడి కూడా, We have increased. For example, వరికిగానీ, వేరుశెనగ పంటకు గానీ గతంలో ఎకరానికి రూ.600/-లు ఇచ్చేవాళ్లు. దాన్ని మూడింతలు పెంచి, ఒక ఎకరంలో పంట నష్టపోయి, ఈరోజు ఇన్‌పుట్ సబ్సిడి అనేది రూ.1800/-లు ఎకరానికి ఇస్తున్నాం. గత రెండు, మూడు సంవత్సరాల నుండి దీన్ని రైతులకు ఇంప్లిమెంట్ చేస్తున్నాం. ఒకసారి 1999 సంవత్సరం నుండి 2004 సంవత్సరం వరకు చూసినట్లైతే, ఆ ఐదు సంవత్సరాల్లో నాలుగు సంవత్సరాలు కరువు. ఆరోజు ఇన్‌పుట్ సబ్సిడికి ఇచ్చినటువంటి డబ్బు రూ.275.00 కోట్లు. ఐదేండ్లలో నాలుగేండ్ల కరువు ఇచ్చింది రూ.275.00 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడి. ఈ ఐదు సంవత్సరాల్లో 2004 సంవత్సరం నుండి 2009 సంవత్సరం వరకు, ఈ ఐదు సంవత్సరాల్లో రాష్ట్రంలోని రెండు,మూడు జిల్లాల్లో మినహాయిస్తే, ఎక్కడా కరువు లేదు. అప్పుడప్పుడు భారీ వర్షాల వల్ల వచ్చే కరువు తప్పితే.

అధ్యక్షా, మా ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడిపై ఇచ్చిన మొత్తం రూ. 600.00 కోట్లు.

(సభలో అధికారపార్టీ సభ్యులచే చప్పట్లు)

(అంతరాయం)

అధ్యక్షా, ఈరోజు పంటల బీమా అనేది ఇటువంటి విపత్తు వచ్చినప్పుడు రైతులకు ఉపయోగపడు తుంది. మేమేమి పెద్ద జాదు చేయలేదు. మేము చేసిందల్లా గ్రామాన్ని యూనిట్‌గా చేసి, మేము ఈరోజున రైతులకు ఇన్సూరెన్స్‌ను అమలుపరుస్తున్నాం. అలా చేయమని మేము అక్కడ కూర్చున్నప్పుడు, వాళ్లు ఇక్కడ కూర్చున్నప్పుడు అడిగినాం. రైట్, ఎందుకో అప్పుడు చేయలేకపోయారు. It is all right. మా ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన తరువాత మొదట ఐదు జిల్లాల్లో, తరువాత పది జిల్లాల్లో, ఇప్పుడు మొత్తం 22 జిల్లాల్లో కూడా గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఇన్సూరెన్స్ తీసుకోవడం ద్వారా, పోయిన ఖరీఫ్ సీజన్‌లో మాత్రమే, రబీ సీజన్ గురించి నేను చెప్పడం లేదు. పోయిన ఒక్క ఖరీఫ్ సీజన్‌లో రైతులు పంట నష్టపోయినప్పుడు, ప్రభుత్వం రూ.800.00 కోట్లు ఈరోజున రైతాంగానికి ఇన్సూరెన్స్ ద్వారా వస్తూ వుంది. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఇన్సూరెన్స్ ఇంప్లిమెంట్ చేస్తున్నటువంటి ఏకైక రాష్ట్రం ఈ భారత దేశంలో ఒక్క ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమే. దీన్ని మరింతగా బలోపేతం చేయాడానికి, ఈరోజున ఒక ప్రధానమైనటువంటి పంటను మాత్రమే తీసుకున్నాం. అవ సరమైతే, మరిన్ని పంటలను కూడా ఈ యాంబిట్‌లోకి తీసుకురావాలనేటటువంటిది మా ప్రయత్నం. It is only a small comparision.

డా.నాగం జనార్ధన్‌రెడ్డి: సార్, పాయింట్ ఆఫ్ ఆర్డర్. మినిస్టర్ రిప్లై అదేనా సార్.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, వాళ్ల ఐదు సంవత్సరాల పాలనలో నాలుగు సంవత్సరాలు కరువు. ఆరో జున ఇన్సూరెన్స్ డబ్బు ఇచ్చింది రూ.700.00 కోట్లు. ఈ ఐదు సంవత్సరాల్లో కరువు లేదు, ఒకటి, రెండు జిల్లాల్లో కరువు, లేక భారీ వర్షాల వల్ల కొంత పంట నష్టం. మేము రైతులకు ఇన్సూరెన్స్ ద్వారా ఇచ్చింది, ఇంకా మొన్నటి రబీ సీజన్‌ను కలపలేదు, మేము ఇచ్చిన మొత్తం రూ. 1961.00 కోట్లు ఇన్సూరెన్స్‌ద్వారా రాష్ట్రంలోని రైతాంగానికి ఇవ్వడం జరిగింది. దీన్ని మరింత బలోపేతం చేయాలి మనం. మరిన్ని పంటలను ఇన్సూరెన్స్‌లో కల పాలి.

MR.DEPUTY SPEAKER: Already you have raised your Point of Order. What is your Point of Order you are raising every time Janardhan Reddy garu? Please sit down.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, ఈరోజున మేము మరో అడుగు ముందుకు వేసి మేము చేస్తున్నటు వంటి ప్రయత్నమేమిటంటే, ఈరోజు వాతావరణ బీమా అనేది కూడా.......

MR. DEPUTY SPEAKER: You don't know, what is the Point of Order. Again you are saying Point of Order. జనార్ధన్‌రెడ్డి గారు మీరు కూర్చోండి. నేను చెబుతాను. I let you clarify it later. Please sit down.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, ఎందుకంటే వాళ్లు ఇటువంటి సలహాలు ఇవ్వలేకపోయినారు. కనీసం వాళ్లు తెలుసుకోవడానికైనా ప్రయత్నం చేస్తే బాగుంటుంది.

మ.1.10

మరో అడుగు ముందుకు వేసి మేము చేస్తున్న ప్రయత్నం ఏమంటే ఈ ఇన్సూరెన్సు అనేటటువంటిది ప్రస్తుతం వున్నది కేవలం క్రాపు కటింగ్ చేసినప్పుడే 50 శాతం కంటే కేవలం నష్టం వస్తేనే ఇచ్చేటటువంటిది. అలా కాదు ఈ సంవత్సరం నుంచే నేను గుంటూరు జిల్లా నుంచి ప్రారంభం చేస్తున్నాను. ఈ వాతావరణం భీమా అనేది ఎక్కువ గాలులైనా తక్కువ గాలులైనా ఎక్కువ మాయిశ్చర్ అయినా తక్కువ మాయిశ్చర్ అయినా

SRI N JANARDHANA REDDY: I am on a Point of Order.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, ఎక్కువ వర్షాలు వచ్చినా, తక్కువ వర్షాలు వచ్చినా, వాతావరణం భీమా అనేది ఈ సంవత్సరం నుంచే ఈ రాష్ట్రంలో అమలు చేయబోతున్నాము అనేటటువంటి విషయాన్ని మీ ద్వారా రైతాంగానికి నేను మనవిచేస్తున్నాను. రాబోయో రోజుల్లో రాష్ట్రం అంతా విస్తరింప చేయాలని అనేటటువంటిది మా అభిప్రాయం .

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

నాకు తెలుసు ఈ అసెంబ్లీలో నేను అధికారపక్షం నుంచి మాట్లాడినా ప్రతిపక్షం నుంచి మాట్లాడినా the same attitude I am seeing right now. ఇటువంటి చేష్టలు వీళ్లు చేస్తున్నారు. చేయండి మీరు, చేయండి మీరు.

MR. DEPUTY SPEAKER: What is your Point of Order?

డా.నాగం జనార్దన్‌రెడ్డి: అధ్యక్షా, ఈ ఖరీఫ్ సీజన్‌లో జరిగినటువంటి కరువు పరిస్థితుల గురించి ఈ సభ చర్చిస్తావుంది.

MR. DEPUTY SPEAKER: First, tell me your Point of Order and under what rule are you raising that Point of Order?

డా.నాగం జనార్దన్‌రెడ్డి: అధ్యక్షా, under rule 342

డెప్యూటి స్పీకర్: 342 క్రింద అంతకుముందు మీకే అవకాశం ఇచ్చాను అదే రూలు quote చేశారు.

డా.నాగం జనార్దన్‌రెడ్డి: అధ్యక్షా, సబ్జెక్టు డివియేట్ అవుతున్నారు, పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కు వేరే రూల్సు లేవు.

MR. DEPUTY SPEAKER: I do not think so. The minister is well within his limitations. He is only speaking about the subject and never deviated from that.

డా. నాగం జనార్దన్‌రెడ్డి: అధ్యక్షా, 5 సంవత్సరాలలో వచ్చిన కరువు గురించి కాదు, ఈ రోజు వున్న కరువు గురించి మాట్లాడుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, వారు అగ్రికల్చర్ మినిష్టర్‌గా చేశారు. చేయలేదా? ఓ.కె. కనీసం అగ్రికల్చర్ గురించి తెలుసు అనుకుంటాను. ఏమి డివియేషన్, ఇన్‌పుట్ సబ్సిడీ గురించి మాట్లాడితే డివియేషనా, అంటే రైతుకు మేము చెప్పవద్దా, అరే రైతన్నా నీకు పంట నష్టపోయినా నిన్ను ఆదుకోవడానికి మీ ప్రతినిధి రాజశేఖరరెడ్డిగారు ఇక్కడ వున్నారని నేను ఇక్కడ నుంచి చెప్పడం తప్పా సర్?ఓ రైతన్నా పంట పోయినా ఇన్సూరెన్సు ద్వారా నీకు ఎంత నష్టపోతే అంత నష్టపరిహారాన్ని రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం ద్వారా ఇస్తుంది, ధైర్యంగా వుండమని చేప్పేటటువంటి మాట తప్పా, వీటిని వినలేకపోతే మీరు చెవుల్లో దూది పెట్టుకోండి లేకపోతే సీసం పెట్టుకుంటారో అది ఏదో చేసుకోండి. రైతులకు రుణాలు ఒకప్పుడు 2,3,4 రూపాయలు వడ్డీ, బ్యాంకులు కూడా 15 శాతం వడ్డీ. ఈ రోజు బారతదేశంలోనే 3 శాతం వడ్డీకి ఇస్తున్నాము. అటువంటి రాష్ట్రం ఈ ప్రపంచంలోనే ఏదైనా వుంది అంటే అది ఆంధ్రప్రదేశ్. Can you say no to that? దీనిని ఏవిధంగా స్ట్రెంగ్తెన్ చేసుకోవాలనేది అర్ధం అయినదా? ఈరోజు కౌలు రైతులకు కూడా అప్పులు ఇప్పిస్తున్నాము. ఈవెన్ కమ్యునిష్టు రాష్ట్రాలలో జరగనటువంటింది. రైతులకు అప్పులు ఇప్పించే ఒక కంపారిజిన్ 2003-04 సంవత్సరంలో కేవలం 59 లక్షల మంది రైతులకు మాత్రమే అప్పులు ఇప్పిస్తే 2008-09లో 92 లక్షల మంది రైతులకు బ్యాంకుల ద్వారా అప్పులు ఇప్పించాము. 2003-04లో కేవలం పంట రుణాలు 7,900 కోట్ల రూపాయలు మాత్రమే అప్పులు ఇప్పిస్తే లాస్టు ఇయర్ నేను చెప్పేది డెట్‌వేలో అనుభవం వున్నందువల్ల సరిగా చేయలేకపోయినా 16,469 కోట్ల రూపాయలు పావలా వడ్డీకి రుణాలు ఇప్పించాము, దానిని ఇంకా ఎక్కువ చేసుకోవాలి. ఈరోజు 1.20 కోట్ల మంది రైతులు వున్నారు. ప్రతి ఒక్కరికి రుణాలు ఇప్పించాలి, కౌలు రైతులకు ప్రతి ఒక్కరికి రుణాలు ఇప్పించాలి అలాంటి సూచన చేయరు, మీరు ఆలా ఆలోచిన చేయలేదు. అది చేద్దామని ఓ రైతన్నా కేవలం ప్రత్యామ్నాయ పంటలకు కూడా ప్రతి ఒక్కరికి రుణాలు ఇప్పించే బాధ్యత, పూచి ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ధైర్యంగా వుండండన్నా అని చెప్పాలి మనం ఇక్కడ నుంచి. ఈ రోజు కష్టాలు వచ్చినప్పుడు, రైతులకు ఇబ్బంది వచ్చినప్పుడు, పంట నష్టపోయినప్పుడు రైతులకు రుణ మాఫీ చేయడమో, వడ్డీ మాఫీ చేయడమో జరగాలి, నేను అడుగుతున్నాను.

(తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మంత్రిగారు కొద్దిగా బాధ్యతతో అన్సర్ చేస్తే బాగుంటుంది. లోన్సు విషయం మాట్లాడారు, ఇది నా రికార్డు కాదు మీ రికార్డు నుంచి ''బ్యూరో ఆఫ్ ఎకనమిక్ స్టాటిస్టిక్సు''లో ఇచ్చారు. 2007-08 మొత్తం అగ్రికల్చర్ లోన్సు అన్నీ కలిపి క్రాపు లోన్సు కాని టర్మ్ లోన్సు కాని 22,650 కోట్ల రూపాయలు, అదే 2008-09కి అన్ని కలిపి 19,338కోట్ల రూపాయలు అంటే 3,300 కోట్ల రూపాయలు తగ్గి పోయింది. 2009-10కి ఇంకా తగ్గిపోయింది . ఈ రోజు 2009-10 చూస్తే మీరు వ్యవసాయానికి ఇచ్చింది 24శాతం క్రాపు లోన్సు ఇచ్చారు. 16 శాతం టర్మ్ లోన్సు ఇచ్చారు. మీరు గొప్పగా ఉపన్యాసం ఇవ్వడం కంటే ఫిగర్సు దగ్గర పెట్టుకొని మాట్లాడుతే బాగుంటుంది రఘువీరారెడ్డిగారు అది గుర్తు పెట్టుకోండి, ఉపన్యాసాలు వద్దు దయచేసి, మీరు అగ్రికల్చర్ మినిష్టర్‌గా వుండి ఒక్క ఊరికి మీరు పోలేదు. పంటలు అన్నీ ఎండిపోయాయి. పంటలు ఎండిపోతే కరువు వుంటే ఒక్క దగ్గరకు పోకుండా ఉపన్యాసాలు మాత్రం అవర్సు టుగదర్ ఇస్తున్నారు. ఇది కరెక్టు కాదు.

మ. 1:20

అధ్యక్షా, బాధ్యతతో ప్రవర్తించండి. గడిచిన 5 సంవత్సరాలకు మునుపు గురించి మాట్లాడుతున్నారు. గడచిన అయిదు సంవత్సరాలు మీరు ఆ విషయాలే మాట్లాడారు. ఇప్పుడు ప్రజలు అడుగుతున్నారు, మీరు ఏమి చేశారని చెప్పమని అంటున్నారు. అది చెప్పలేకుండా ఆరు సంవత్సరాల వెనుకకు వెళ్లి మాట్లాడడం మంచిది కాదు. మీ పనితీరు ఎక్కడ వుంది? నేను మొన్ననే మహబూబ్ నగర్ జిల్లాకు పోయి వచ్చాను. 31 మండలాలలోభయకరమైన పరిస్థితి వుంటే, లాస్ట్ ఇయర్.......

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ఫిగర్స్ గురించి, బ్యాంకు లోన్ గురించి కదా మీరు స్పెసిఫిక్‌గా అన్నారు. The Minister is explaining about the same in his reply.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులకు ధన్యవాదాలు. He tried to correct me. I am ready to get corrected. నేను ఏమి పెద్దవాణ్ని అందరి కంటే అతీతుడిని అని చెప్పడానికి అంత తయారుగా లేను. అంత సహాసం చేసే పర్సానాలిటీ కూడా కాదు. నేను చెప్పింది కూడా 2003 -04 గురించే. ఎందుకంటే సార్, మీ ప్రక్కన వారు అల్లరి చేయకుంటే మీకు వినిపిస్తుంది. నేను చెప్పింది మీరు విని వుంటే మీరు ఇది అడిగే వారు కాదు. ఎక్కువ అల్లరి చేస్తున్నారు, అల్లరి చేయకుండా అది మీరు చూసుకోండి. 2003 -04 సంవత్సరానికి నేను చెప్పింది 59 లక్షల మంది రైతులకు అప్పులు ఇస్తే, 2008 -09 సంవత్సరము నాటికి 92 లక్షల మంది రైతులకు అప్పులు బ్యాంకుల ద్వారా ఇప్పించామనే మాట చెప్పాను. ఒక చిన్న ప్రయత్నం చేశాం. అదేవిధంగా 2003 -04 సంవత్సరంలో రు.7,900 కోట్లు పంట రుణాలు ఇస్తే, నేను నా కాన్‌స్టిట్యుయెన్సీ కోసం 2007 -08 సంవత్సరము చెప్పుకోలేదు. మా నమ్మకాన్ని మీరు గుర్తించాలి. 2008 -09 సంవత్సరానికి నేను చెప్పింది రు.16,469 కోట్లు ఇప్పించామని కారణం కూడా చెప్పానులో. లోన్ వెయివర్ వున్నందు వలన మేము అనుకున్న లక్ష్యాన్ని సాధించలేకుండా పోయినాం అనే విషయం చెప్పాను. బహుశా మీకు వినబడ లేదు. You are also right. 2007 -08 సంవత్సరములో రు.17,000 కోట్లు కేవలం పంట రుణాలను ఇప్పించాం. You are very right. దాని గురించి కామెంట్ చెప్పను. కాని, even to compare... మీకు ఈ అయిదు సంవత్సరాలలో చూసినా రు.7,000 కోట్లు ఎక్కడ, రు.17,000 కోట్లు ఎక్కడ దయచేసి ఆలోచన చేయండి.

**(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)**

నేను ఒకటే మనవి చేస్తున్నాను. నేను మా గొప్పలు చెప్పుకునే ప్రయత్నం కాదు. ఇక్కడ నుంచి అసెంబ్లీ నుంచి నా రైతన్నకు ధైర్యం చెప్పాలి మనందరం కూడా కలిపి. ఓ రైతన్నా ఈ సంవత్సరం రు.32,000 కోట్లు రైతులకు ఇప్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ ఖరీఫ్‌లో పంట రుణాలు రు.14,000 కోట్లు మేము లక్ష్యంగా పెట్టుకుంటే నేను నిన్ననే రివ్యూ చేశాను రు.7000 కోట్లు మాత్రమే ఇంకా చేరింది. వారికి ధైర్యం చెప్పుదాం. నీవు ఒరిజినల్‌గా పంట వేసిన, ప్రత్యామ్నాయ పంటలు వేసిన నీకు ఇప్పించే దానికి మేము తయారుగా వున్నాం. కోటి ఇరవయి లక్షల మంది రైతులకు కూడా పంట రుణాలు ఇప్పించాలి. ఆ రైతులకు పావలా వడ్డీతో రుణాలు ఇప్పించాలి. ఈ రోజు కౌలు రైతులు వున్నారు. కౌలు రైతులకు మిమ్మల్ని తప్పు పట్టడం కాదు. బహుశా మీకు ఆ రోజు ఆ ఆలోచన రాకుండా పోయి వుండ వచ్చును. మేము చెప్పినా కూడా ప్రాధాన్యత కాకుండా పోయి వుండ వచ్చును. ఒక వేళ ప్రయారిటీ కాకుండా పోయి వుండ వచ్చును. ఒక కౌలు రైతుల విషయంలో కూడా ఆ రోజు ఇప్పించ లేదు. ఈ రోజు ఒక చిన్న ప్రయత్నం చేస్తున్నాము. ఈ సంవత్సరం రెండున్నర లక్షల

మంది కౌలు రైతులకు అప్పులు ఇప్పించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. ఆ ప్రయత్నం మేము చేస్తున్నాము. ఒకటి నేను మనవి చేస్తున్నాను. ఇది కేవలం ఏ విధంగా పనులు జరుగుతున్నాయనేది చెప్పే ప్రయత్నం. పోయిన 9 సంవత్సరాల తెలుగు దేశం ప్రభుత్వంలో 7 సంవత్సరాలు కరువు కదా, ఎప్పుడైనా ఒక రూపాయి అప్పు మాఫీ చేశారా? ఒక రూపాయి వడ్డీ మాఫీ చేశారా? పోయిన అయిదు సంవత్సరాలు ఈ ఆంధ్రప్రదేశ్ సుభిక్షంగా వుంది. అయిదు సంవత్సరాలు సుభిక్షంగా వున్నా కూడా, 63 లక్షల మంది రైతులకు రు.11,353 కోట్లను మన్మోహన్ సింగ్ గారి ప్రభుత్వం ఆ అప్పులను రద్దు చేసిన పరిస్థితి, మరో 38 లక్షల మంది రైతులకు, ఎవరికైతే అప్పులు మాఫీ కాలేదో ఆ రైతులకు ఒక్కొక్కరికి రు.5 వేలు, దాదాపు రు.1800 కోట్లు రైతాంగానికి రు.5 వేలు రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి ఇచ్చినటువంటి రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం, సుభిక్షంగా వున్నప్పుడే ఇన్ని చేస్తున్నాం.

**(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)**

రైతాంగానికి చెప్పుతున్నాము, రు.2,000 కోట్లు not only this ఈ రు.13,000 కోట్లతో పాటు రు.2,000 కోట్ల వడ్డీని కూడా మాఫీ చేసిన ప్రభుత్వం మా ప్రభుత్వం. అంత సుభిక్షంలోనే రైతన్నకు అండగా వుంటే, ఈ రోజు ఇటువంటి ఇబ్బందులు వచ్చినప్పుడు మరింత ధైర్యంగా వుండు, మీకు చేయడానికి ఆస్కారం వున్నటువంటివి అన్నియూ కూడా మేము చేయడానికి తయారుగా వున్నామని ఈ రోజు రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం వారికి ధైర్యం చేప్పే ప్రయత్నంలోనే ఈ విషయాన్ని ప్రస్తావిస్తున్నాను.

**(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)**

డ్రిప్ ఇవ్వలేదని అన్నారు. స్ప్రింక్లర్ ఇరిగేషన్ ఇవ్వలేదని అన్నారు.....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ఎన్ని సందర్భాలలో రన్నింగ్ కామెంటరీ గురించి మీరే మాట్లాడుతారు. Who is contributing to it now. దయచేసి కూర్చోండి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, 2004 సంవత్సరం వరకు ఈ రాష్ట్ర అవతరణ నుంచి వచ్చినప్పుడు కూడా ఈ రాష్ట్రంలో డ్రిప్ అండ్ స్ప్రింక్లర్ ఇరిగేషన్ క్రింద కవర్ అయింది, కేవలం రెండు లక్షల ఎకరాలు మాత్రమే. లాస్ట్ అయిదు సంవత్సరాలలో 70 శాతం సబ్సిడీతో, ఇప్పుడు 90 శాతం సబ్సిడీతో ఇప్పటికి 12 లక్షల ఎకరాల్లో డ్రిప్ అండ్ స్ప్రింక్లర్ ఇరిగేషన్ కవర్ చేసి భారత దేశంలోనే హైయెస్ట్ ఏరియా కవర్ చేసినటువంటి మొదటి రాష్ట్రంగా ఆంధప్రదేశ్ రాష్ట్రం వుంది. ఈ సంవత్సరం 90 శాతం సబ్సిడీతో 3 లక్షల ఎకరాల్లో మేము మరింత అదనంగా కవర్ చేయబోతున్నామనే విషయాన్ని కూడా నేను మీకు మనవి చేస్తున్నాను. రైతుల ఆత్మహత్యల గురించి వీరు మాట్లాడుతున్నారు. మాకు చాలా బాధ. ఏ ఒక రైతు ఆత్మహత్య చేసుకున్నా అది ప్రభుత్వానికి అవమానం, రాజకీయ పార్టీలకు అవమానం, ఈ సభ్య సమాజానికి అవమానం. ఏ ఒక రైతు కూడా ఆత్మహత్య చేసుకోకూడదు.

మ.1.30

ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి లక్ష రూపాయలను చెల్లించడం తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 1996 సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది. 1998 సంవత్సరం వరకూ ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి లక్ష రూపాయలు చెల్లించారు. తర్వాత ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి లక్ష రూపాయలు ఇవ్వడం ఆపివేశారు. అందుకు కారణం వారు ఏమి చెప్పారంటే, రైతులకు లక్ష రూపాయలు ఇస్తున్నాం కాబట్టే, రైతుల ఆత్మహత్యల సంఖ్య పెరుగుతోందని అన్నారు. ఆ విధంగా వారు అనుకోవడం తప్పని, అవగాహనా రాహిత్యం అని కూడా మేము వారికి చెప్పాం. డబ్బు కోసం ఆత్మహత్య చేసుకొనే రైతు ఈ ఆంధ్ర రాష్ట్రంలో ఏ ఒక్కడూ లేడు. రైతుకు అభిమానం అడ్డువచ్చినప్పుడు ఆత్మహత్య చేసుకుంటాడు కాని, వారిచ్చిన లక్షకో, మేము ఇస్తున్న లక్షన్నరకో ఆత్మహత్య చేసుకొనే రైతు ఆంధ్ర రాష్ట్రంలో లేడు. దయచేసి నా రైతన్నని అవమానపరచవద్దు.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, రైతుల ఆత్మహత్యల వివరాలకు సంబంధించి కమిటీ వేసి, ఆ కమిటీ సభ్యులు నిర్ధారించిన అంకెలను నేను తెలుపుతున్నాను. 2004 సంవత్సరంలో 1,188 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రైతుల ఆత్మహత్యల సంఖ్య 2005 సంవత్సరంలో 631 కి , 2006 సంవత్సరంలో 540 కి, 2007 సంవత్సరంలో 432 కి, 2008 సంవత్సరంలో 277 కి తగ్గింది. అధ్యక్షా, అందుకు సంబంధించిన గ్రాఫ్ కూడా నా దగ్గర ఉంది. గ్రాఫ్‌ను తమరికి పంపిస్తాను చూడండి. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొత్తలో ఒక్క నెలలో 150 నుండి 180 వరకు రైతుల ఆత్మహత్యలు జరిగేవి. మా ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల రైతుల ఆత్మహత్యలు బాగా తగ్గుముఖం పట్టాయి. రైతుల ఆత్మహత్యలు పూర్తిగా ఆగిపోవాలి. అందుకు గట్టి ప్రయత్నం జరగాలి. మనమందరం రైతుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపే ప్రయత్నం చేయాలి. ఏడు రోజులకు 100 మంది రైతుల ఆత్మహత్యలు జరిగాయని వారు ఇప్పుడు చెపుతున్నారు. ఈ రోజు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా వచ్చినా, ప్రింట్ మీడియా ద్వారా వచ్చినా ...

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

వారు సభలో ఈ విధంగా ప్రవర్తించడం ఏ మాత్రం మర్యాద కాదు. నేను నిలబడి ప్రసంగిస్తున్నప్పటి నుండి వారు ఈ విధంగానే ప్రవర్తిస్తున్నారు. ప్రతిపక్ష నాయకులు వారిని (తెలుకగుదేశపార్టీ సభ్యుల్ని) ఇంకా రెచ్చగొడుతున్నారు. అధ్యక్షా, నేను మాట్లాడటం మొదలుపెట్టిన తర్వాత కనీసం అర నిముషమైనా వారు నన్ను ప్రశాంతంగా మాట్లాడనిస్తున్నారా? తమరే చెప్పండి.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, మేము రైతుల ఆత్మహత్యలను కప్పిపుచ్చే ప్రయత్నం ఎప్పుడూ చేయలేదు. రైతు ఆత్మహత్య జరిగిందని ఓ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారానో, ఓ ప్రింట్ మిడియా ద్వారానో, మరో రకంగానో మా దృష్టికి వచ్చిన వెంటనే మా ఆర్‌డిఓ, రైతు ఆత్మహత్య జరిగిన ప్రాంతానికి చెందిన డిఎస్‌పి, అసిస్టెంట్ డైరక్టర్, అగ్రికల్చర్ కలసి, రైతు ఆత్మహత్య జరిగిన ప్రాంతానికి వెళ్లి, రైతు ఆత్మహత్య చేసుకొని చనిపోయారా లేదా అని నిర్ధారిస్తారు. రైతు ఆత్మహత్య కారణంగానే చనిపోయాడని నిర్ధారణ అయిన తర్వాతే, రైతు కుటుంబానికి 1.50 లక్షల రూపాయలను చెల్లింపు చేస్తున్నాం. తద్వారా ఆత్మహత్యలు పెరగలేదు. ఆత్మహత్యలు తగ్గాయి. మేము తీసుకున్న నిర్ణయం మా హయాంలోనే కాదు, వాళ్ల హయాంలో ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు

కూడా మేము 1.50 లక్షల రూపాయలను ఇచ్చే ప్రయత్నం చేస్తే , దురదృష్టవశాత్తు చనిపోయిన రైతుకు సంబంధించి ఎఫ్ఐఆర్‌లు కాని, పోస్టుమార్టం రిపోర్టులు కాని లేవు. వారు కనీసం ఎవిడెన్సులు కూడా లేకుండా చేశారు. అందుకు ఉదాహరణగా నేను ఒక అంశాన్ని చెపుతున్నాను. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతుల ఆత్మహత్యలు ఎక్కువగా జరుగుతుంటే, అనంతపురం జిల్లాలో...

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః తెలుగుదేశం పార్టీ తరపు నుండి రెండు గంటల నలభై ఐదు నిముషాల సేపు సమయాన్ని ఉపయోగించుకున్నారు. మినిస్టర్ గారు కరవు గురించి స్టేట్‌మెంట్ ఇస్తుంటే, మీరు ఈ విధంగా అంతరాయం ఎందుకు కల్గిస్తున్నారు? మీరు ఈ విధంగా ప్రవర్తించడం కరెక్ట్ కాదు. నేను మీకు మాట్లాడే అవకాశం ఇవ్వను. దయచేసి మీరు కూర్చోండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ః అధ్యక్షా, మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనంతపురం జిల్లాలో రైతు ఆత్మహత్యల పరంపర ఎక్కువగా ఉంటే, ఆత్మహత్యలు చేసుకున్న 90 మంది రైతు కుటుంబాలకు సహాయం చేసేందుకు, అప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం ముందుకు రాకపోతే, మేము కాంట్రిబ్యూషన్ చేసి, భిక్షాటన చేసి, అసెంబ్లీలో కూడా భిక్షాటన చేసి, సోనియాగాంధీ గారిని కూడా పిలిపించి, ఆత్మహత్యలు చేసుకున్న ఒక్కొక్క కుటుంబానికి రు. 22,222 కాంగ్రెస్ పార్టీ తరపున చెక్కులు ఇప్పించాం. మళ్లీ మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు 1.50 లక్షల రూపాయాలు ఇప్పించే ప్రయత్నంలో, 90 మంది కుటుంబాలలో కేవలం 60 మంది రైతు కుటుంబాలకు మాత్రమే ఇప్పించగలిగాం. మిగిలిన రైతు కుటుంబాలకు ఇప్పించలేక పోయాం. అందుకు కారణం, చనిపోయిన రైతులకు సంబంధించి ఒక్క ఎవిడెన్సు కూడా లేకుండా వారు చేశారు. ఆ పరిస్థితిని దయచేసి వారు గుర్తు చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

మేఘమథనం గురించి మాట్లాడుతూ, అది మనీ మథనమని, అది దండగ మథనమని, దానికి తాళ్లు వేసి మేఘాలను లాక్కుని రావాలని వారు అన్నారు. మాలో ఎవ్వరూ శాస్త్రవేత్తలు లేరు. రైతుల గురించి మేమందరం మేఘమథనం అనే కార్యక్రమం ద్వారా ఒక ప్రయత్నం చేస్తున్నాం. 2003 సంవత్సరంలో విపరీతమైన కరవు వస్తే, అప్పుడు ఎం.పీ గా ఉన్న అనంత వెంకట రామి రెడ్డి గారు నిరాహార దీక్ష చేపట్టారు. అప్పుడు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉండి మేఘమథనం కార్యక్రమం మొదలు పెట్టారు. ఆ కార్యక్రమాన్ని మళ్లీ 2004 సంవత్సరంలో, గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు, మా జిల్లాకు వచ్చినప్పుడు, మా ప్రభుత్వం వస్తే, అనంతపురం జిల్లాలో మేఘమథనం కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తాం అని ఇచ్చిన హామీలో భాగంగా, ఈ రోజు మేఘమథనం కార్యక్రమం కొనసాగుతోంది. ఇప్పుడు మేఘమథనం కార్యక్రమం ఆరవ సంవత్సరంలో కొనసాగుతోంది. వై.యస్.రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నన్ని రోజులూ మేఘమథనం కార్యక్రమం ఖచ్చితంగా కొనసాగుతుంది. రైతులను ఆదుకోవాలనేదే మా ప్రయత్నం. అమెరికా, చైనా, ఆస్ట్రేలియా, ఇజ్రాయిల్ లాంటి 40 దేశాల్లో మేఘమథనం కార్యక్రమం జరుగుతోంది.

మ.1.40

అది 30-40 సంవత్సరాలుగా నిరంతరాయంగా కొనసాగుతోంది. వస్తున్న వర్షం అంతా దాని ద్వారానే అని, రాని వర్షం అంతా దాని ద్వారా కాదు అని మేము చెప్పే ప్రయత్నం చేయడం లేదు. మా ప్రయత్నం అంతా It is a research, development and operation. దీనికి పారదర్శకంగా ఏం చేస్తారు అధ్యక్షా. గ్లోబల్ టెండర్సు పిలుస్తారు. గ్లోబల్ టెండర్సు పిలిచాము. 2003వ సంవత్సరంలో మీరు టెండర్లు కూడా పిలవకుండా నామినేషన్సు మీద ఇచ్చారే! అదేమీ నేననలేదే. It is a continuous process. దీనిని మీరెందుకు వ్యతిరేకిస్తున్నారు? ఎందుకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. మీరు వ్యతిరేకించాలంటే 2003లో ఎందుకు మీరు స్టార్టు చేశారు? దేనికైనా భయపడి స్టార్టు చేశారా? It is a continuous process. మీకు నమ్మకం లేదా? It is a continuous process. We will continue with that.

MR. DEPUTY SPEAKER: Minister garu, Please conclude.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, ఒకటే మీ దృష్టికి తెచ్చేది. గత ఐదు సంవత్సరాలలో అంతా సంతుష్టిగా వుంది అనుకున్నాం, ఈ పరిస్థితి వస్తుందని మేము కూడా అనుకోలేదు. But still the Government is with farmers. రైతుల కోసం అంకితమైనది. కంటిన్యూ చేస్తుంది. మీకు ఎక్కడో వేధిస్తోంది, మీరు చేసినటువంటి పాపాలు మిమ్మల్ని వేధిస్తున్నాయి. 9 సంవత్సరాలు వ్యవసాయానికి సెలవు ప్రకటించిన ప్రభుత్వం మీదైతే నిరంతరం ఈ వ్యవసాయం ఒక పండుగ కావాలని ప్రయత్నం చేస్తున్న మా ప్రభుత్వంపై స్వీపింగ్ రిమార్క్సు చేస్తారా మీరు? కరెంట్ ఇవ్వడం లేదంటారు మీరు. సాగునీరు ఏరియా తగ్గిపోయిందంటారు మీరు. ఎరువులు, విత్తనాలు ఇవ్వలేదంటారు. అప్పులు, బడ్జెట్ ఇవ్వలేదంటారు. అధ్యక్షా, వాళ్లు చెప్పినట్టు మేము ఏమీ ఇవ్వలేదనుకోండి. అయినా 137 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు, 200 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు, దాదాపు 63 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు అధికంగా పండించిన రాష్ట్రం ఏ విధంగా అయ్యిందో దయచేసి చెప్పండి.

అధ్యక్షా, స్వీపింగ్ రిమార్క్సు చేయడం సరికాదు. మీరు ముఖ్యమంత్రిగా వున్నపుడు నేను అక్కడ నుంచి అడిగేను. ఈ రోజు కూడా అడుగుతున్నాను. నాకు, నా కుటుంబ సభ్యులకు 200 ఎకరాల భూమి ఉంది. మేము చేసేది వ్యవసాయం. వ్యవసాయం మీద ఎంత వస్తుందో మాకు తెలుసు. వ్యవసాయం కంటే వ్యాపారాల్లోనే మాకు ఎక్కువ వస్తోంది. 60-70 సంవత్సరాలుగా జరుగుతున్న వ్యాపారాలు. వ్యవసాయం మీద ఎక్కువ మాట్లాడుతున్నారు మీరు. నేను ఒక్కటే మిమ్మల్ని అడిగేది. మీరు నిజాయితీ పరులు. మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. © దాదాపు రెండు వేల కోట్ల రూపాయల ఆస్తులు మీకున్నాయన్న ఇన్ఫర్మేషను మాకుంది. మీరు నిజాయితీపరులు.

( తెలుగుదేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యులు తీవ్ర అభ్యంతరాలు తెలుపుతూ స్పీకరు పోడియం వద్దకు వెళ్లేరు.)

( అంతరాయం)

MR. DEPUTY SPEAKER: It is not going on record. Minister garu, leave it there. You are not taking any provocations from anybody. ఎవరి మీద కూడా వద్దు. .

© Expunged as ordered by the Chair

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : ఎందుకంత ఉలిక్కిపడుతున్నారు సార్ వాళ్లు? I am not deviating.

MR.DEPUTY SPEAKER: I have already made it clear. It is not going on record. I also advise the Minister.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు : ★★ డబ్బులు తిన్నారు. ★★ డబ్బులు తిన్నారు. మీ ★★ లక్ష కోట్లు తిన్నాడు. ★★ సంపాదించావు?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : నేనేమీ విమర్శించలేదు. నేను చెప్పింది ★★ఉండి ఇంత గొప్పవాళ్లు అయ్యారా? మేము 200 ఎకరాలతో కాలేకపోయాము. ఆ రహస్యమేదో మాకు చెప్పండి. అంత బాగా వ్యవసాయం చేస్తే, మాకు తెలిసినంత వరకూ ..

(INTERRUPTIONS FROM MEMBERS, TDP CONTINUED)

MR.DEPUTY SPEAKER: Please do not agitate. I request you to please sit down.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : వ్యవసాయంలో రెండు పంటలుంటాయి. ఒకవేళ బహుశా రోజుకు మూడు పంటలు పండే పరిజ్ఞానం ఏదైనా మీకు నేర్పితే అది మాకు చెప్పండి.

(INTERRUPTIONS FURTHER CONTINUED)

MR. DEPUTY SPEAKER: I have never seen the House like this. I have given him opportunity to express himself. Please listen as to what he is saying. What is this? I have already made it clear that it will not go on record.

(స్పీకరు పోడియం వద్దకు వెళ్లిన సభ్యులు తిరిగి తమ తమ స్థానాలకు వెళ్లారు.)

The Hon'ble Speaker has already given a ruling that we should not make any remarks, especially personal remarks on any Member of this House. So, please stand by that. Let us not deviate from the subject. Minister Garu, please conclude.

(INTERRUPTIONS)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : సార్, వాళ్లు సావధానంగా వింటే అర్థమవుతుంది. వాళ్లు వినాలి కదా. నేనేమీ అనలేదు అతనిని. మీరు నిజాయితీపరులు అన్నాను. విత్‌డ్రా చేసుకోనా ఆ మాటను? మీ లీడరు నిజాయితీపరుడు అని నేను చెప్పిన మాటను విత్‌డ్రా చేసుకోమంటారా?

MR.DEPUTY SPEAKER: He has already withdrawn his remarks.

మ. 1.50

మీ ఆదేశాలను నేను శిరసావహిస్తాను. నేను ఎలిగేషన్సు చేయలేదు. నేను ఎలిగేషన్సు చేస్తే ఈ ఆరు అడుగులాయన ముందున్నాయన చెప్పిన మాటలను నేను చెబితే అంతా పరిగెట్టి పోతారు. అందుకని నేను అవన్నీ చెప్పదలచుకోలేదు. నేను ఎలిగేషన్సే చేయడమే లేదు. నేను ఎలిగేషన్సు చేయను. ఇది నాకు అవసరం లేదు. నేను రైతుకు ధైర్యం యిచ్చే మాట చెబుతాను.

ఈ ప్రభుత్వం రైతుకు ధైర్యం యిచ్చే విధంగా, ఈ ఇబ్బందులలో ఏ విధంగా నిలుస్తోంది అనేది చెప్పేటువంటి ప్రయత్నం చేస్తున్నాను. వీళ్లు నన్ను అర నిమిషం మాట్లాడనిచ్చారా? అర నిమిషం మాట్లాడనిచ్చారా? ఏమన్నాను నేను.

అధ్యక్షా, ఈ రోజు కరువు ప్రకటించాలి , కరువు ప్రకటించాలి అనేటువంటిది నెలరోజులుగా వీళ్లు అంటున్నారు అధ్యక్షా. ఇందాక వారు మాట్లాడుతూ ' కరువును సమర్థవం తంగా ఎదుర్కునే శక్తి చంద్రబాబు నాయుడు గారికే వుంది ' అనే మాటన్నారు.

(తెలుగు దేశం సభ్యులు స్పీకర్ గారి పోడియంలోకి వచ్చి నిల్చున్నారు.)

( అంతరాయం )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఒక్క నిమిషం వింటారా? నేను ఆయనతో మాట్లాడతాను మీరు ఒక్క నిమిషం వుండండి. మీరందరూ వినలేదు. He has expressed that he has withdrawn his remarks. మీరు వినలేదు. He said so. మీరు కూర్చోండి .

డా. ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, రెండు నిమిషాలు అధ్యక్షా. వారు ఎందుకు అపార్థం చేసుకుంటున్నారో నాకు తెలియదు. నేను ఏ మాటా అనలేదు. నేను చెప్పిందల్లా కూడా నేను ఒక రైతును 200 ఎకరాలభూమి వుంది. ఆ టెక్నిక్ ఏదో చెప్పండని అడిగాను గాని, మీరు నిజా యతీ పరులని కూడా అన్నాను. కరువుగా ప్రకటించాలి, కరువుగా ప్రకటించాలని నెల రోజులుగా వీళ్లు నన్ను అడుగుతున్నారు. కరువును సమర్థవంతంగా ఎదుర్కునేటువంటి శక్తి చంద్రబాబు నాయుడు గారికే వుంది మీకు లేదు అంటున్నారు అధ్యక్షా. ప్రజలు కూడా అదే అంటున్నారు. రాజశేఖర రెడ్డి గారుంటే సుభిక్షంగా వుంటుంది. మరొకరు వస్తే యిది దుర్భిక్షం అవుతుంది అని అంటున్నారు. అది వాళ్లు కూడా ఒప్పుకున్నారు. కనీసం ఆలస్యంగా అయినా వారు దానికి ఒప్పు కున్నారు. కరువు వద్దు, మీ బెస్ట్ మేనేజ్‌మెంటూ వద్దు. మీ సమర్థతా వద్దు. ఈ రాష్ట్రానికి దుర్భిక్షం వద్దు.

MR. DEPUTY SPEAKER: Any un-parliamentary – any allegations made against the Member will be expunged. I am giving this ruling. కూర్చోండి. నేను చెబుతున్నాను. It is the standard practice in this House. దయచేసి మీరు కూర్చోండి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, చూస్తూ వుంటే వీళ్లకు ★★ కనిపిస్తోంది వీళ్ల మొఖాల్లో. కరువు రావాలి, కరువు రావాలి, కరువు ప్రకటించాలి. దుర్భిక్షం వుండాలి, ప్రజలు నలి గిపోవాలి. ఆ ఆనందాన్ని వాళ్లు చూడాలి. వాళ్ల మొహాల్లో చూస్తూ వుంటే ఎప్పుడూ ★★

ఆనందం వుంది.  అది  ఈ కరువు ద్వారా చూడలని వారు అనుకుంటున్నట్లుంది వీళ్ల పరిస్థితి చూస్తే.

అధ్యక్షా, యిప్పటికి ఆలస్యంగా అయినా  వర్షాలు వస్తాయనే  మా విశ్వాసం .   కరువు యొక్క  ఎఫెక్టు ఎవరి  మీదా, ఏ రైతు మీదా, ఏ సోదరుడి మీదా పడకుండా చూడటానికి ఈ ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుంది. ప్రభుత్వం  తీసుకునేటువంటి చర్యలలో  మీరందరూ కూడా భాగస్వాములు కండి.  మీరు కూడా  రైతుల దగ్గరకు పొండి.  నేను రైతుల దగ్గరకు పోలేదు అనే మాట అంటున్నారు ఏమిటి అధ్యక్షా?  నా మీద పర్సనల్‌గా  అంటున్నారు.  నేను గ్రామాలకు పోలేదు అన్నారు.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి :   అధ్యక్షా, నేను పొలాలకు పోలేదు అన్నారు.  నా సొంత నియోజక వర్గంలో, సొంత  ఊరు  నీలకంఠాపురంలో పొలాలకు పోయి వచ్చాను.  కడపలో, నల్గొండలో పొలా లకు పోయి వచ్చాను.  మీరు కూడా నిజంగా వ్యవసాయం మీద వుంటే, మీ ఊరికిపోయి ,మీ ఊరిలో పొలాలకు పోయి చూసి వచ్చిన తర్వాత  చెప్పండి.  మీరు  ఈ కరువు ద్వారా లబ్ధి పొందే ప్రయత్నమే గాని, మీకు అసలు ఆసక్తి లేదు.  చర్చ జరిగితే.  చర్చ పెట్టడానికే వచ్చారు.  వారికి చిత్తశుద్ధి లేదు.  మరో నాలుగు జన్మలైనా రైతులు మిమ్మల్ని దగ్గరకు రానీయరు.

MR. DEPUTY SPEAKER: The House is adjourned to meet again tomorrow at 08.30 AM.

(The House then adjourned at 01.56 PM to meet again at 08.30 AM on Thursday, the 20th August, 2009.)